# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 88 | హైదరాబాద్ | శుక్రవారం 19-09-2025 | పేజీలు : 12 | వెల : 1.00




11లో

విలాస విహారానికి రూ.7కోట్లు

## నేటి భారతం

- ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడుకోవడం..
- భూమి అనేది మన పిత్రుసంపద కాదు, భవిష్యత్ తరాలకు ఆస్థి..
- ప్రకృతిని ధ్వంసం చేస్తే మన జీవనాధారాన్ని కోల్పోతాం...
- ఒక చెట్టు నాటితే, వందల ప్రాణాలకు ఊపిరి పోసినవాళ్ళం అవుతాం..
- నీటిని ఆదా చేయడం అంటే ఎన్నో జీవాలను రక్షించడం..
- ప్రకృతి లేకపోతే మనిషి ఉండడు.. మనిషి లేకపోయినా ప్రకృతి ఉంటుంది...
- ప్రకృతి మనకు కావలసినన్ని ఇస్తుంది, కానీ మన దురాశను మాత్రం ఎప్పటికీ తీర్చలేదు.. అలాగే జంతువులను కాపాడటం అంటే పర్యావరణాన్ని సమతుల్యం చేయడం.
- పచ్చదనం పెరిగితే జీవనోత్సాహం పెరుగుతుంది...
- ప్రకృతిని కాపాడితే, ప్రకృతి మనల్ని కాపాడుతుంది...
- ఇవి కేవలం అక్షరాలతో కూడిన పదాలు మాత్రమే కాదు.. ఇవి జీవిత సత్యాలు.. ఆచరణీయమైన వాస్తవాలు..

– వీ.జీ



11లో

## రేవంత్ రెడ్డితో బ్రిటన్ హైకమిషనర్ భేటీ

తెలంగాణ విద్యార్థులకు యూకే స్కాలర్‌షిప్స్‌కు అంగీకారం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ భేటీ
- తెలంగాణ విద్యార్థులకు చెవెనింగ్ స్కాలర్‌షిప్స్‌కు బ్రిటన్ అంగీకారం
- రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లకు శిక్షణ ఇచ్చేందుకు సుముఖత

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు

- బతుకమ్మ, దసరా పండగల కోసం 7754 ప్రత్యేక బస్సుల ఏర్పాటు
- సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు స్పెషల్ సర్వీసులు
- 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం
- రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికుల కోసం ప్రత్యేక సౌకర్యాలు, క్యాంపులు
- నిర్ణీత తేదీల్లో స్పెషల్ బస్సుల్లో మాత్రమే ఛార్జీల సవరణ

11లో



## హరితహారం కాదది.. అవినీతి ప్రసహానం..

ప్రకృతి బాగుంటే.. ప్రజలు శుభిక్షంగా ఉంటారు.. అవసరమైన ప్రకృతి వనరులు సంప్రాప్తిస్తాయి.. నీరు, గాలి స్వచ్ఛంగా అంది ప్రజల ఆరోగ్యాలు కూడా అద్భుతంగా ఉంటాయి.. ఇది యుగ యుగాలుగా వస్తున్న సంప్రదాయం.. ఎంతోమంది మహానుభావులు ప్రకృతిని ప్రేమించారు.. ఆరాధించారు.. అడవుల పెంపకంకోసం తమ జీవితాలను త్యాగం చేశారు.. వనజీవి రామయ్య లాంటి వారు ఎందరినో చూశాం.. చెట్లు పెంచడంపై ఆయన లాంటి వారు ఈ ప్రపంచానికి దిశా నిర్దేశం చేశారు.. ఆ కోవలో ఎంతోమంది పయనించారు.. ప్రకృతిని పరిరక్షించారు.. బాగానే ఉంది.. కానీ కొంతమంది దూర్తులైన రాజకీయ నాయకులు ప్రకృతి సంరక్షణ పేరుతో ప్రజాధనాన్ని దోచుకున్న సంఘటనలు ఉన్నాయి.. ఈ కోవలోకే వస్తుంది గత ప్రభుత్వంలో అట్టహాసంగా ఆరంభించిన "హరితహారం" అనే ప్రక్రియ.. ఈ పథకం గురించి విన్నప్పుడు ఎంతో ఆనందం వేసింది.. ఒక అద్భుతమైన కార్యక్రమం రూపుదిద్దుకుంటోంది అనిపించింది.. ఈ కార్యక్రమాన్ని ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు.. సెలెబ్రిటీలను, వెండితెర వేల్పులను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ఆహా అనిపించారు.. అంతా సవ్యంగా జరుగుతుంది అనుకునే లోపే అసలు మర్మం కొంచెం కొంచెంగా అర్ధం అవ్వసాగింది.. ఇది ప్రకృతిని రక్షించే ప్రయత్నం కాదని.. దోచుకోవడానికి సరికొత్త ఎత్తుగడ అని తేటతెల్లమైంది.. ఒక్కటి కాదు రెండు కాదు.. వందలు.. వేలు కాదు లక్షలు, కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం అంటే ప్రజా ధనాన్ని కొల్లగొట్టారు అని తెలిసిపోయింది.. మరి ఇంతటి అవినీతికి పాల్పడిన వారిపై విచారణ ఎందుకు జరుగలేదు..? వారిని ఎందుకు శిక్షించలేదు..? అనేది అర్ధంకాని ప్రశ్నగా మిగిలిపోయింది.. లోగుట్టు పెరుమాళ్ళ కెరుక అన్న చందాన ఈ అవినీతిలో గత ప్రభుత్వమే కాదు.. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు కూడా భాగస్వాములు అయ్యారనే అనుమానం వ్యక్తం చేస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

- ఎన్నెన్నో అవకతవకలు.. అంతులేని అవినీతి..
- రాష్ట్రాన్ని పచ్చదనం వైపు తీసుకెళ్లాలన్నది లక్ష్యం..
- కొంతమంది జేబులు నింపడానికి మాత్రమే అన్నది నిజం..
- సెలెబ్రెటీలను, వెండితెర నటీనటులను ముందుంచి ఆడిన నాటకం..
- నాటిన మొక్కలను చూపించి బిల్లులు స్వాహా చేసిన వైనం..
- ప్రకృతితో వికృత క్రీడలు ఆడిన సోకాల్డ్ నాయకులు..
- గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల దోపిడీ..
- ఇప్పటి ప్రభుత్వం విచారణ జరపడానికి ఎందుకు శంకిస్తోంది..?
- ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన అవినీతిపరులను ఎందుకు ఉపేక్షిస్తున్నారు..?
- జరిగిన దోపిడీని వెలికితీసే పనిలో నిమగ్నమైన " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



12లో

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ భద్రతా ఏర్పాట్లు

- సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 2 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- భద్రతా విధుల్లో మొత్తం 4,000 మంది పోలీసుల మోహరింపు
- గరుడ సేవ రోజు ఘాట్ రోడ్లపై ద్విచక్ర వాహనాల రాకపోకలు బంద్



11లో

## విధుల్లో కంట్రోలర్ గాఢ నిద్ర..

గాల్లోనే 18 నిమిషాలు చక్కర్లు కొట్టిన విమానం!

- ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ నిద్రపోవడంతో గాల్లోనే చక్కర్లు కొట్టిన విమానం
- పారిస్ నుంచి కార్సికా వస్తున్న ఎయిర్ కార్సికా ఫ్లైట్



## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్.. అండగా ఉంటామని హామీ

- నేపాల్ తాత్కాలిక ప్రధాని సుశీల కర్కితో ప్రధాని మోదీ ఫోన్ సంభాషణ
- ఇటీవల ప్రాణనష్టంపై తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన మోదీ
- శాంతి స్థాపన ప్రయత్నాలకు భారత్ మద్దతు ఉంటుందని స్పష్టం
- నేపాల్ జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగానే శుభాకాంక్షలు
- సంభాషణ ఆత్మీయంగా జరిగిందని 'ఎక్స్' వేదికగా వెల్లడి



ఢిల్లీ, సెప్టెంబర్ 18 (భారత శక్తి) : కష్టకాలంలో ఉన్న పొరుగు దేశం నేపాల్‌కు భారత్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ నూతన ప్రధానిగా నియమితులైన సుశీల కర్కితో ఆయన ఫోన్‌లో తరువాయి 11లో

## జీఎస్టీ 2.0... ప్రజలకు ఇది పండుగ బోనస్: సీఎం చంద్రబాబు

- జీఎస్టీ 2.0 సంస్కరణలపై దేశంలోనే తొలి తీర్మానం చేసిన ఏపీ శాసనసభ
- సంస్కరణలు దేశానికి గేమ్ ఛేంజర్ అని అభివర్ణించిన సీఎం చంద్రబాబు
- ప్రజలకు ముందుగానే వచ్చిన దసరా, దీపావళి బోనస్ అని వ్యాఖ్య
- 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను శ్లాబులోకి వస్తాయని వెల్లడి
- నిర్మాణ రంగం, వ్యవసాయం, ఆరోగ్య బీమా రంగాలకు భారీ ఊరట
- సంస్కరణల ప్రయోజనాలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రచారానికి ప్రభుత్వం యోచన



11లో

# సంపాదకీయం

## దివాళా దిశగా పాకిస్తాన్

ప్రస్తుతం పాకిస్తాన్లో ఆర్థిక, రాజకీయ గందరగోళం ఏర్పడింది. దాని కారణంగా ఈ దేశం దివాళా అంచున ఉంది. పాకిస్థాన్ పరిస్థితి గురించి ప్రపంచం మొత్తానికి బాగా తెలుసు. అదే సమయంలో ఐఎంఎఫ్ షరతులకు తలొగ్గేందుకు పాకిస్థాన్ కూడా సిద్ధంగా లేదు. ఇలాంటి పరిస్థితుల్లో రానున్న కాలంలో ఈ దేశ పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం కనిపిస్తోంది. పాక్ పరిస్థితి కారణంగా ప్రపంచంలోని రెండు దేశాలు చాలా ఆందోళన చెందుతున్నాయి. ఈ రెండు దేశాలు సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ రెండు దేశాలు పాకిస్తాన్‌లో చాలా పెట్టుబడులు పెట్టాయి కాబట్టి ఈ రెండు దేశాల ఆందోళన చెందుతున్నాయి. చైనా, జపాన్‌లు అమెరికా ప్రభుత్వ బాండ్లలో పెట్టుబడులు పెట్టే స్థితిలో ఉన్నట్లే, పాకిస్థాన్ పరిస్థితి కారణంగా ఈ రెండు దేశాలు కూడా భారీ నష్టాలను చవిచూడవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో అనేక రకాల పరిస్థితులు సృష్టించబడుతున్నాయి. ఇందులో పాకిస్తాన్ పుంజుకునే పరిస్థితి ఎక్కడా కనిపించదు. విదేశీ రుణాలను తిరిగి చెల్లించడానికి పాకిస్తాన్ వద్ద ఎటువంటి నిధులు లేవు. పొరుగు దేశం వద్ద కేవలం 4 బిలియన్ డాలర్ల విదేశీ మారకద్రవ్య నిల్వలు మాత్రమే మిగిలి ఉన్నాయి. మరోవైపు చైనా, యూఏఈ, సౌదీ అరేబియా పాకిస్థాన్‌కు సాయం చేస్తాయని ఊహాగానాలు కూడా వచ్చాయి. ఈ దేశాలన్నీ కలిసి వచ్చిన తర్వాత కూడా పెద్దగా నిధులు సేకరించలేకపోయాయికొద్ది వారాలు పాకిస్తాన్‌లో వరదలు తీవ్ర విధ్వంసం సృష్టించాయి. లక్షలాది మంది వరదల బారినపడ్డారు. జనజీవనం అస్తవ్యస్తమైంది.ఆహార పదార్థాల ధరలు కూడా బాగా పెరిగాయి. రెండు వారాల్లోనే పాకిస్తాన్‌లోని అనేక ప్రాంతాల్లో 20 కిలోల గోధుమ పిండి బస్తా ధర 2,500 రూపాయలకి చేరింది.బియ్యం ధరల్లో కూడా భారీగా పెరుగుదల కనిపించింది.25 కిలోల బియ్యం సంచి ఇప్పుడు 9 వేల నుంచి 9,500 రూపాయలకు అమ్ముడవుతోంది, ఇంతకుముందు రూ.8 వేలు ఉండేదని కమిషన్ ఏజెంట్లు చెబుతున్నారు.25 కిలోల బియ్యం బస్తా ధర గతంలో కంటే 1,000 రూపాయలకు పైగా పెరిగింది. ఒక్కో కేజీకి 40 రూపాయల వరకూ పెరిగింది.వరదల తర్వాత, మార్కెట్‌కు గోధుమల సరఫరా తగ్గిందని, గోడౌన్లలో నిల్వ చేసిన ధాన్యం కూడా పాడైపోయిందని పిండి మిల్లుల యజమానులు చెబుతున్నారు. ధరలు పెరగడానికి ఇదే కారణమని వారంటున్నారు.అయితే, ఆహార పదార్థాల కొరత కంటే నిల్వలు దాచిపెట్టుకోవడం, లాభార్జన కోసం చూడడం వల్లే ధరలు పెరుగుతున్నాయని నిపుణులంటున్నారు.వరదల వల్ల కొరత ఏర్పడిందా? లేదంటే నిల్వలు దాచుకుంటున్నారా? ఈ సమస్యను అర్థం చేసుకోవడానికి, పిండి మిల్లుల యజమానులు, ధాన్యం మార్కెట్‌కు చెందిన వ్యాపారులు, నిపుణులతో బీబీసీ మాట్లాడింది.పాకిస్తాన్‌లో గోధుమలు, పిండి ధరలు సాధారణంగా ఏటా సెప్టెంబర్ తర్వాత పెరుగుతాయి.ఈ సమయంలో, కొత్త పంట వచ్చినప్పుడు, ప్రజలు తమ అవసరాల కోసం గోధుమలు కొంటారు. అవి అయిపోతే మార్కెట్‌లో పిండి కొనడం ప్రారంభిస్తారు. పిండి మిల్లులు కూడా మార్కెట్ నుంచి గోధుమలను కొని పిండిగా మార్చి అమ్ముతాయి.దీనివల్ల డిమాండ్ పెరిగినప్పుడు.. పిండి, గోధుమల ధరలు కూడా పెరుగుతాయి. దీనిని 'సీజనల్ సైకిల్' అంటారు. దీనిని నియంత్రించడానికి ప్రభుత్వం తన గిడ్డంగులలోని గోధుమలను మార్కెట్లో విక్రయిస్తుంది. స్టాక్ తక్కువగా ఉంటే దిగుమతులు చేసుకుంటారు. దీంతో ధరలు మామూలుగా ఉంటాయి.ప్రభుత్వ గణాంకాల ప్రకారం, ఈ సంవత్సరం పాకిస్తాన్‌లో మొత్తం గోధుమ ఉత్పత్తి 29.6 మిలియన్ టన్నులు. 32 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరగాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే, ప్రభుత్వం వద్ద అదనపు గోధుమ నిల్వలున్నాయి.ఐఎంఎఫ్ ఒత్తిడి, ప్రభుత్వ గిడ్డంగులలో అదనపు గోధుమలు ఉండటం వల్ల, ప్రభుత్వం రైతుల నుంచి గోధుమలు కొనలేదు. దీంతో, మార్కెట్లో ధరలు తగ్గడం మొదలైంది.గత ఏడాది మాండ్(సుమారుగా 40 కిలోలు) గోధుమల ధర 3,900 రూపాయలుంటే.. ఇప్పుడు 1,800 నుంచి 2,000 రూపాయలకు తగ్గింది. అందుకే రైతులు నిరసనలు ప్రారంభించారు."గోధుమ ధరలు తక్కువగా ఉన్నప్పుడు, సాధారణంగా గోధుమలను కొనని అనేక రంగాలవారు కూడా వాటిని కొనడం మొదలుపెట్టారు. ఉదాహరణకు పౌల్ట్రీ ఫీడ్, పశు గ్రాస ఫ్యాక్టరీల వంటివారు. ఎందుకంటే, దాణాలో ఉపయోగించే మొక్కజొన్న వంటి ఇతర పదార్థాల కంటే గోధుమలు చౌకగా ఉంటాయి" అని కమోడిటీ నిపుణులు షంసుల్ ఇస్లాం చెప్పారు.

ఈ సంవత్సరం పంట కోతల తర్వాత గోధుమ ధర తగ్గడం వల్ల, పిండి కూడా చౌకగా మారిందని ఆయన తెలిపారు."పాకిస్తాన్, భారత్ యుద్ధ సమయంలో బియ్యం, గోధుమల నిల్వల్లో అకస్మాత్తుగా పెరుగుదల కనిపించింది. అప్పుడు పిండి మిల్లులు కూడా గోధుమలను నిల్వ చేశాయి. ఇతరులు కూడా రంగంలోకి దిగారు" అని షంసుల్ ఇస్లాం తెలిపారు.ఆగస్ట్ మధ్య నుంచి భారీ వర్షాల కారణంగా పంజాబ్‌లోని చాలా ప్రాంతాల్లో వరద పరిస్థితి కొనసాగుతోంది.ఆగస్ట్ చివరిలో కేంద్ర ఆహార భద్రతా మంత్రి రాణా తన్వీర్ అహ్మద్ అధ్యక్షతన గోధుమ బోర్డు సమావేశం జరిగింది. దేశంలో తగినంత గోధుమ నిల్వలు ఉన్నందున, ప్రభుత్వం గోధుమలను దిగుమతి చేసుకోవాల్సిన అవసరం లేదని నిర్ణయించారు.గోధుమలను దిగుమతి చేసుకోబోమని ప్రభుత్వం చేసిన ప్రకటన తర్వాత తమ ఇష్టానుసారం మార్కెట్లో ధరలను పెంచొచ్చు, తగ్గించొచ్చు అని నిల్వదారులు గ్రహించారు" అని షంసుల్ ఇస్లాం అన్నారు.ఒక మాండ్ గోధుమలను 2,200 రూపాయలకు కొనుగోలు చేసిన వారు ఇప్పుడు 4,000 రూపాయల చొప్పున అమ్ముతున్నారని, అందుకే వినియోగదారులకు పిండి రేటు పెరిగిందని ఆయన తెలిపారు.మార్కెట్లో గోధుమల ధరలు పెరగడం వల్లే పిండి ధర పెరుగుతోందని ఫ్లోర్ మిల్ అసోసియేషన్ వాదిస్తోందని షంసుల్ ఇస్లాం అంటున్నారు.20 కిలోల బ్యాగ్ ధర 1,500 రూపాయలు నుంచి 2,500 రూపాయలకు పెరిగిందని ఆయన అన్నారు.ఇటీవల, పంజాబ్ ప్రభుత్వం గోధుమ నిల్వలపై చర్య తీసుకుని, పశుగ్రాస మిల్లుల గోడౌన్ల నుంచి లక్ష టన్నులకు పైగా గోధుమలను స్వాధీనం చేసుకుంది.ఈ గోధుమలను ఒక్కో మాండ్‌కు 3,000 రూపాయల చొప్పున, 20 కిలోల పిండి బస్తాను 1,810 రూపాయల చొప్పున విక్రయించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.పంజాబ్‌లో ధరలను స్థిరీకరించడానికి, ప్రభుత్వం ప్రతి నెలా కనీసం 5 లక్షల టన్నుల గోధుమలను మార్కెట్లోకి విడుదల చేయాల్సి ఉంటుందని పిండి మిల్లుల సంఘం అంటోంది.పాకిస్తాన్‌లో పిండి ధరలు అకస్మాత్తుగా పెరిగిన తర్వాత, ఖైబర్ పఖ్తుంఖ్వాలో 20 కిలోల పిండి బ్యాగ్ 900 నుంచి 1,000 రూపాయలకు అమ్ముడవుతోంది. ఇప్పుడు అదే 20 కిలోల బ్యాగ్ 2,400 రూపాయల నుంచి 2,500 రూపాయలకు అమ్ముడవుతోంది. పిండి ధర పెరగడంతో, బ్రెడ్ ధర కూడా పెరిగింది.ఖైబర్ పఖ్తుంఖ్వా గోధుమల కోసం పంజాబ్‌పై ఆధారపడి ఉందని ఖైబర్ పఖ్తుంఖ్వా ఆహార మంత్రి జహీర్ షాహ్ టోరో బీబీసీ ప్రతినిధి అజీజుల్లాహ్ ఖాన్‌తో చెప్పారు. బలూచిస్తాన్ రాజధాని క్వెట్టాతో సహా ఇతర ప్రాంతాలలో కూడా పిండి ధర గణనీయంగా పెరిగింది. గతంలో 1600 రూపాయలకి లభించే 20 కిలోల పిండి సంచి ఇప్పుడు 2,000 నుంచి 2,100 రూపాయలకు పెరిగింది.మార్కెట్లో సరఫరా కొరత కారణంగా పిండి ధర పెరిగిందని స్థానిక వ్యాపారులు అంటుంటే.. వరదలు, పంజాబ్ నుంచి పిండి రవాణాపై నిషేధం దీనికి ప్రధాన కారణమని ఆహార శాఖ అధికారులు చెబుతున్నారు.

# వైసీపీ ఓటర్లపై కమలం గురి

కాకినాడ, సెప్టెంబర్ 18, **(భారతశక్తి ప్రతినిధి)**

ఇదే సరైన సమయం. వైసీపీతో మనకు ఎలాంటి చీకటి ఒప్పందం లేదు. అంతర్గత దోస్తీ అంతకంటే లేదు. ఈ విషయం ఏపీ ప్రజలకు క్లారిటీ ఇవ్వాలి. ఏపీలో కాషాయం బలపడాలంటే ఫ్యాన్ పార్టీ ఓటు బ్యాంకు మనకు టర్న్ కావాల్సిందే. వైసీపీ ఓటర్లు బీజేపీ వైపు మళ్లాలంటే ఆ పార్టీపై సాఫ్ట్ కార్నర్ ఉంటే కుదరదు. వైసీపీకి ఇచ్చి పడేస్తేనే ఏపీ పొలిటికల్ పిచ్‌లో సెట్ అయిపోవచ్చు.ఇప్పుడిదే ప్లాన్‌తో ఉందట బీజేపీ. మొన్నటి దాక పొత్తులు..మద్దతు అంటూ ఊగిసలాడిన కమలనాథులు నవ్యాంధ్రలో బలపడడానికి ఇదే సరైన టైమ్ అని భావిస్తున్నారట. వైసీపీ అపోజిషన్‌లో ఉన్నప్పుడే ఆ పార్టీని మరింత వీక్ చేస్తే..టీడీపీకి షిఫ్ట్ కాని వైసీపీ ఓటర్లంతా తమకు వైపు మళ్లుతారని లెక్కలు వేసుకుంటున్నారట. ఈ పొలిటికల్ గేమ్‌తోనే ఏపీ సెంట్రిక్‌గా పెద్ద గేమ్ స్టార్ట్ చేసిందట బీజేపీ.వైసీపీని బీజేపీ రాజకీయంగా దూరంగానే పెడుతోంది. 2024 ఎన్నికల వేళ కూడా గుంటూరులో జరిగిన సభలో మోదీ వైసీపీపై తీవ్ర విమర్శలు చేశారు. అవినీతి ప్రభుత్వం అని నాడు బీజేపీ పెద్దలు అన్నారు. అదే నిజమని ఇప్పుడు మరోసారి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా విశాఖ వేదికగా వైసీపీ మీద తీవ్ర వ్యాఖ్యలే చేశారు. ఈ సారి ఇంకాస్త డోస్ పెంచారనే చెప్పొచ్చు. 2024 ఎన్నికల్లో ఏపీలో అవినీతి ప్రభుత్వాన్ని సాగనంపారని..వైసీపీది అసమర్థ అస్తవ్యస్తమైన పాలన అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మోదీ, అమిత్‌షాతో సహా బీజేపీ అగ్రనేతలెవరూ ఇప్పటివరకు ఈ స్థాయిలో వైసీపీని టార్గెట్ చేయలేదు. బీజేపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో నడ్డా చేసిన కామెంట్స్ ఇప్పుడు కమలం క్యాడర్‌లో జోష్‌ను నింపుతున్నాయి. వైసీపీని ఒక డెత్ ట్రాప్‌గా అభివర్ణించారు నడ్డా.కూటమిగానే ఉంది. కేంద్రంలో టీడీపీ, జనసేన ఎంపీల మద్దతుతోనే అధికారంలో కొనసాగుతోంది బీజేపీ. అయితే ఏపీలో ఒంటరిగా బలపడి డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా ఉండాలని..అవసరమైతే సొంతంగా అధికారంలోకి వచ్చేంత స్ట్రాంగ్ కావాలని కలలు కంటోంది కమలం పార్టీ. ఇప్పుడు తమ బలం పెంచుకోవడానికి..కూటమిగానే ఉంటామంటోంది.అలా అని రాజకీయ వ్యూహాల విషయంలో ఏ మాత్రం తగ్గడం లేదు. కూటమిని డిస్టర్బ్ చేయకుండా..సొంతంగా బలపడాలంటే వైసీపీని టార్గెట్ చేయడం తప్ప మరో మార్గం లేదని డిసైడ్ అయిపోయింది కమలం పార్టీ. వైసీపీకి 40 శాతం ఓటింగ్ ఉంది. ఆ పార్టీ ఓటు బ్యాంకును తమవైపునకు తిప్పుకునే స్కెచ్ వేస్తోంది బీజేపీ. అందుకు



అనుగుణంగా గతంలో ఏ బీజేపీ జాతీయ నాయకుడు చేయని విధంగా జేపీ నడ్డా వైసీపీని టార్గెట్ చేశారు. ఏకంగా వైసీపీని ఎమ్మెల్సీనే చేర్చుకుని..గత వైసీపీ పాలనపై నడ్డా సహా నేతలంతా తీవ్ర విమర్శలు చేయటం హాట్ టాపిక్‌గా మారింది.ఆ 40 శాతం పొలిటికల్ వాక్యూమ్ మీదే కమలనాథులు ఫోకస్ పెట్టినట్లు క్లియర్ కట్‌గా అర్థమవుతోంది. వైసీపీ విషయంలో సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నా.. విమర్శలు చేయకుండా ఉన్నా తమకే నష్టమని భావిస్తున్నారట బీజేపీ నేతలు. భవిష్యత్‌లో వైసీపీ బలపడటం, తిరిగి అధికారంలోకి రావడమన్న సంగతి తర్వాత..ఇప్పుడు ఏపీలో మనం బలపడాలి. అంతకంటే ముందు ఏపీ ప్రజలు మనల్ని నమ్మాలని పెద్ద వ్యూహమే రచిస్తున్నారట. ఇక నుంచి మీటింగ్ ఏదైనా..విషయం మరేదైనా వైసీపీ టార్గెట్‌గా అటాక్ మొదలు పెట్టకపోతే పొలిటికల్‌గా పికప్ అవడం కష్టమని లెక్కలు వేసుకుంటున్నారట.కూటమిలోనే ఉన్నా.. జగన్‌తో బీజేపీ అగ్రనేతలకు సన్నిహిత సంబంధాలున్నాయని ఇన్‌సైడ్ టాక్ నడుస్తుంటుంది. జగన్ మీద బీజేపీ ఏ యాక్షన్ తీసుకోవడం లేదు.. తీసుకోలేదన్న గుసగుసలు ఉన్నాయి. వీటన్నింటికి చెక్ పెడుతూ ఏపీలో తమ రాజకీయ శత్రువు వైసీపీనే అని బీజేపీ క్లియర్ కట్‌గా చెప్పేస్తోంది. ఆ పార్టీ ఓటు బ్యాంకు టార్గెట్‌గానే ఫ్యూచర్ ప్లాన్స్ ఉంటాయని కమలనాథులు చెప్పకనే చెప్తున్నారు.ఇప్పటికే ఏపీ బీజేపీ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్..రాయలసీమ నుంచే తన పర్యటనలకు శ్రీకారం చుట్టారు. జగన్ ఇలాకాగా, వైసీపీ కంచుకోటగా పేరున్న రాయలసీమలో ఆ పార్టీ ఓటు బ్యాంకులో చీలిక తెస్తే వైసీపీ వీక్ అయి తమకు కలిసి వస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు. వైసీపీ ఓటు బ్యాంకును తమవైపునకు టర్న్ చేసుకోవాలని బీజేపీ వేస్తున్న ఎత్తులు వర్కౌట్ అవుతాయో లేదో చూడాలి మరి.

# అమాత్య కోసం అయ్యన్న చూపులు

శ్రీకాకుళం, సెప్టెంబర్ 18,**(భారతశక్తి ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడిని మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న డిమాండ్ పార్టీ నేతల నుంచి ఎక్కువగా వినిపిస్తుంది. శాసనసభ స్పీకర్ గా ఆయన మంచి పదవిలోనే ఉన్నారు. అయితే స్పీకర్ పదవిలో కంటే అయ్యన్నపాత్రుడు మంత్రిపదవిలో ఉంటేనే పార్టీకి మంచిదన్న అభిప్రాయాలు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా నుంచి టీడీపీ నాయకత్వానికి ఎక్కువగా అందుతున్నాయి. తెలుగుదేశ పార్టీ ఎప్పుడు అధికారంలోకి వచ్చినప్పటికీ ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి అదీ విశాఖ ప్రాంతం కోటా కింద ఖచ్చితంగా అయ్యన్నపాత్రుడికి మంత్రి పదవి దక్కుతుంది. కానీ ఈసారి సీనియర్ నేతలకు అవకాశం దక్కకపోవడంతో అయ్యన్నను అవమానించడం ఇష్టలేని నాయకత్వం శాసనసభ స్పీకర్ గా ఎంపిక చేసింది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటయి పదిహేను నెలలు గడుస్తున్నప్పటికీ మంత్రులు పనితీరు సరిగా లేదని అధినాయకత్వం కూడా భావిస్తుంది. మంత్రి వర్గ సమావేశాల సందర్భంగా ప్రతి సారీ చంద్రబాబు నాయుడు మంత్రులను హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అయ్యన్నపాత్రుడు లాంటి వారికి మంత్రి పదవి ఇవ్వాలన్న డిమాండ్ ఊపందుకుంది. 2019 నుంచి 2024 వరకూ వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు సమయంలోనూ అయ్యన్నపాత్రుడు యాక్టివ్ గా ఉన్నారు. నాటి వైసీపీ అధినేత వైఎస్ జగన్ పైనా, ప్రభుత్వంపైన తీవ్ర విమర్శలు చేసేవారు. అందుకే అయన్న పాత్రుడు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టీడీపీ క్యాడర్ కు బాగా దగ్గరయ్యారు. ఆయన కేసులను కూడా ఎదుర్కొన్నారు. . ప్రస్తుతం టీడీపీ మంత్రులు విపక్ష వైసీపీ చేస్తున్న విమర్శలకు ధాటిగా సమాధానం ఇవ్వడం లేదన్న అభిప్రాయం ఇటు పార్టీ నాయకత్వంలోనూ, అటు క్యాడర్ లోనూ ఉంది. సీనియర్ నేతలైనా పార్టీకి ప్రయోజనకరంగా ఉండే, కటువుగా విమర్శలకు కౌంటర్ చేసే వారిని కేబినెట్ లోకి తీసుకోవాలన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

ఆయనకు ఉన్న అనుభవం కూడా ఉపయోగపడుతుందని అంటున్నారు. స్పీకర్ గా ఉండి కూడా కొన్ని విషయాల్లో కఠినంగా ఉంటూ హార్ష్ కామెంట్స్ చేస్తున్న అయ్యన్న పాత్రుడికి తెలుగుదేశం పార్టీలోని క్యాడర్ నుంచి విపరీతంగా మద్దతు పెరుగుతుంది. అయితే మంత్రి వర్గంలోకి తీసుకోవడమా? లేదా? అన్న నిర్ణయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిది కావడంతో ఆయనకే ఈ వినతిని చేస్తున్నారు. మరి చంద్రబాబు నిర్ణయం ఎలా ఉంటుదన్నది చూడాలి.

# లండన్ ను చుట్టేస్తున్న లోకేష్

విజయవాడ, సెప్టెంబర్ 18,**(భారతశక్తి ప్రతినిధి)**

ఏపీకి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు మంత్రి నారా లోకేష్ గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయన తరచూ విదేశాల్లో పర్యటిస్తూ దిగ్గజ పారిశ్రామికవేత్తలను కలుస్తున్నారు. ఇలా కలిసే క్రమంలో చాలామంది పారిశ్రామికవేత్తలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా నారా లోకేష్ లండన్ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది. ఏపీలో పెట్టుబడి పెట్టబోయే పారిశ్రామికవేత్తలతో సమావేశం అవుతున్నారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించేందుకు మాత్రమే నారా లోకేష్ లండన్ పర్యటన కొనసాగుతోంది. మరోవైపు తన పర్యటన విజయవంతంగా జరుగుతున్నట్టు



నారా లోకేష్ స్వయంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా తెలిపారు. లోకేష్ పర్యటన ఆంధ్రప్రదేశ్లో కొత్త పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖ సమ్మిట్ కు ప్రచారంగా.. విశాఖలో త్వరలో ఏపీ ప్రభుత్వం పార్టనర్షిప్ సమ్మిట్-2025 నిర్వహిస్తోంది. నవంబర్ 14, 15 తేదీల్లో జరగనున్న ఈ సమ్మిట్ కు సంబంధించి లండన్ లో లోకేష్ భారీ రోడ్ షో నిర్వహించారు. ఈ సమ్మిట్ ను భారత ప్రభుత్వ డిపార్ట్మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్, ఏపీ ప్రభుత్వం, కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. లండన్ లో పెట్టుబడుదారులను ఆకర్షించేందుకుగాను సుమారు 150 మంది పెట్టుబడిదారులతో ఈ రోడ్ షో కొనసాగనుంది. ముఖ్యంగా లోకేష్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎడ్యుకేషన్, ఫిన్ టెక్, ఫార్మా, హెల్త్ కేర్, డీప్ టెక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెడ్ టక్ వంటి రంగాలపై దృష్టి పెట్టారు. ఈ రంగాలలో ఏపీలో ఉన్న అవకాశాలను వివరించే ప్రయత్నం చేశారు.లోకేష్ లండన్ పర్యటన విజయవంతంగా జరుగుతోంది. ఏపీలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని ఆయన వివరించే ప్రయత్నం చేస్తున్నారు. ప్రధానంగా చంద్రబాబు విజన్, డిజిటల్ గవర్నెన్స్, ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి విధానాలను అక్కడి పారిశ్రామికవేత్తలకు వివరిస్తున్నారు. ఈ రోడ్డు షో ద్వారా పెట్టుబడులను ఆకర్షించి.. కొత్త ఉద్యోగాలను సృష్టించాలన్నదే లోకేష్ లక్ష్యంగా కనిపిస్తోంది. గత ఏడాది అమెరికాలో పర్యటించారు నరా లోకేష్. శాన్ ఫ్రాన్సిస్కో లో కూడా ఇలాంటి ప్రచారాలు నిర్వహించారు. అప్పట్లో మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, అడోబ్ సీఈవో శాంతను నారాయణన్ తో సమావేశం అయ్యారు. దీంతో కొన్ని సంస్థలు ఏపీలో కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధపడ్డాయి. ఆ మధ్యన లోకేష్ సీఎం చంద్రబాబు తో కలిసి సింగపూర్ పర్యటనకు వెళ్లారు. కొన్ని సంస్థలతో ఒప్పందాలు కూడా చేసుకున్నారు. ఇప్పుడు తాజాగా లండన్ పర్యటన ఏపీకి గేమ్ చేంజర్ అవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# గంటా అవకాశం కోసం ఎదురుచూపులు

విశాఖపట్టణం, సెప్టెంబర్ 18**(భారతశక్తి ప్రతినిధి)**

గంటా శ్రీనివాస్. కాపు సామాజికవర్గానికి చెందిన నేత. ఏపీ పాలిటిక్స్‌లో ఆయన రూటే సెపరేటు. గెలిచిన చోటు నుంచి తిరిగి పోటీ చేయకపోవడం ఆయన ప్రత్యేకత. అయితే అందుకు భిన్నంగా భీమిలి నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు గంటా. ఇప్పటివరకు ఓటమి ఎరుగని నేతగా పేరున్న ఆయన గతంలో మంత్రిగా కూడా పనిచేశారు. కాకపోతే ఇప్పుడు అధికార పార్టీలో ఉండి కూడా సొంత నియోజకవర్గానికే పరిమితయ్యే పరిస్థితి ఉందట. ఇప్పుడు మళ్లీ మంత్రి కావాల్సిన జాతకం అయితే..బొమ్మ తిరగబడినట్లు అయిందట పరిస్థితి. అయితే టీడీపీ అధిష్టానంతో గంటాకు టర్మ్స్ అంత బాలేవట. అందుకే మొన్నటి ఎన్నికల ముందు అయితే భీమిలీ టికెట్ కోసం ఆయన తీవ్ర ప్రయత్నాలే చేశారట.టీడీపీ అధిష్టానం ఆయనకు నో కాన్ఫిడెన్స్ బోర్డు పెట్టేసిందని, ఇప్పట్లో దాన్ని మార్చే పరిస్థితులు కూడా కనిపించడం లేదని చెప్పుకుంటున్నారు. విశాఖ ఎంపీ శ్రీభరత్, గంటా మధ్య దూరం బహిరంగ రహస్యం. ఇటీవల భీమిలి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఇద్దరు కార్పొరేటర్లు గళం విప్పితే మందలించాల్సిన జిల్లా నాయకత్వం దానికి విస్తృతమైన ప్రచారం కల్పించడంతో పాటు హైకమాండ్ వరకు మోసిందట.ఇక విశాఖ నుంచి విజయవాడకు విమాన సర్వీసులు కుదించడంపై గంటా పెట్టిన సోషల్ మీడియా పోస్ట్ చర్చకు దారి తీసింది. హైకమాండ్ ఆయన తీరుపై అసహనం వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. ఇలాంటివన్నీ పార్టీ పెద్దలతో ఆయనకు గ్యాప్ పెంచడానికి రీజన్స్‌గా మారాయట. అయితే ఇదంతా ఇప్పటికిప్పుడు వచ్చింది కాదని, బ్యాక్‌గ్రౌండ్ కూడా గట్టిగానే ఉందంటున్నారు.2014-19 మధ్య చంద్రబాబు క్యాబినెట్‌లో ఊఖీఆ మంత్రిగా పనిచేశారు గంటా. అప్పట్లో పార్టీ సీనియర్ నేత, ప్రస్తుత స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో వర్గ పోరు నడిచింది. విశాఖ భూకుంభకోణం సహా అనేక అంశాలపై అయ్యన్న, గంటాల మధ్య వార్ పీక్స్‌లో నడిచింది. అధినాయకత్వంతో విభేదించడం, అలకపూనడం వంటి చర్యలు గంటా మీద చంద్రబాబుకు ఒక అభిప్రాయం ఏర్పడటానికి కారణం అయ్యాయంటున్నారు.ఇక 2019లో టీడీపీ ఓడిపోయినా విశాఖ జిల్లాలో మాత్రం నాలుగు సీట్లు



గెలుచుకుంది. వీటిలో గంటా విజయం సాధించిన విశాఖ నార్త్ ఒకటి. అప్పట్లో గంటా శ్రీనివాస్ తమను లైట్ తీసుకున్నారన్న అభిప్రాయం టీడీపీ పెద్దల్లో బలంగా ఉందట. అందుకు తగ్గట్టే అధినేత కార్యక్రమాలకు దూరంగా ఉండేవారాయన. హైకమాండ్ ఫోన్లకు అందుబాటులో లేకపోవడం, నియోజకవర్గ బాధ్యతలు ఇంచార్జ్ చేతుల్లో పెట్టేయడం వంటివి టీడీపీ పెద్దల దృష్టిలో ఆయన పలుచన కావడానికి కారణం అయ్యాయట.అదే సమయంలో గంటా వైసీపీకి దగ్గరవుతున్నారని, ఫ్యాన్ పార్టీ గూటికి చేరేందుకు ముహూర్తం కూడా పెట్టేసుకున్నారంటూ అప్పట్లో ప్రచారం జరిగింది. ఆ వార్తలను గంటా ఖండించకపోవడంలో కూడా టీడీపీ పెద్దలకు నచ్చలేదట. అంతేకాదు రుషికొండ వివాదం, చంద్రబాబు అరెస్ట్, లోకేశ్ పర్యటనల్లో జరిగిన వివాదంపై కూడా గంటా రియాక్ట్ కాలేదు. ఈ అంశాలే ఆయనకు టీడీపీ పెద్దలతో గ్యాప్‌కు దారి తీశాయట. దీంతో పొలిటికల్ ప్లాన్స్ వేయడంలో దిట్ట అయిన గంటా ఇప్పుడు స్టైల్ మార్చారట. తొందరగానే తత్వాన్ని గ్రహించి..ఇప్పుడు చంద్రబాబు, లోకేష్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారట. వైసీపీపై ఘాటు విమర్శలు చేస్తూ చంద్రబాబు దృష్టిలో పడేందుకు తాపత్రయ పడుతున్నారట గంటా.గతంలో పార్టీ పెద్దలు జిల్లాకు వస్తే కూడా లైట్ తీసుకున్న గంటా ఇప్పుడు ఎదురెళ్ళి మరీ స్వాగతం పలికే వరకు వచ్చిందట వ్యవహారం. ఈ మధ్య లోకేశ్ తరచూ విశాఖలో పర్యటిస్తున్నారు. గతానికి భిన్నంగా గంటా శ్రీనివాస్ ఎయిర్ పోర్టుకు వెళ్లి మరీ స్వాగతం పలుకుతుండటాన్ని చూసి సొంత పార్టీ నేతలే అవాక్కవుతున్నారట. తాజాగా రెండు రోజుల పర్యటన కోసం విశాఖకు వచ్చిన లోకేశ్‌తో కలిసి ఒకే వేదికను పంచుకున్నారు గంటా. భీమిలి నియోజకవర్గంలోని ఓ స్కూల్స్‌లో ఏఐ ల్యాబ్స్‌ను ప్రారంభించడం కొంత సానుకూలతగా భావిస్తున్నారు.ఇక ఒకే పార్టీలో ఉన్నా ఇన్నాళ్లు ఉప్పునిప్పులా కనిపించిన అయ్యన్న, గంటాలు ఈ మధ్యే యాదృచ్ఛికంగా కలిశారు. ఓ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమంలో స్పీకర్‌తో మర్యాదపూర్వక కరచాలనం చేశారు గంటా. ఇవన్నీ ఒక్కొక్కటిగా పేర్చుకుని చూసుకుంటే మాజీ మంత్రికి ఆలస్యంగా తత్వం బోధపడినట్టే కనిపిస్తోందంటున్నారు రాజకీయ పరిశీలకులు.త్వరలో క్యాబినెట్ విస్తరణ జరిగితే చోటు దక్కించుకునే ప్లాన్‌తో పాటు..వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడు రవితేజ కోసం ఇప్పటి నుంచే ప్లాట్ ఫామ్ రెడీ చేయాలనుకుంటున్నట్టు చెబుతున్నారు గంటా.

ఇప్పటికే భీమిలి పార్టీ వ్యవహారాల్లో క్రియాశీలంగా వ్యవహరిస్తున్నారు సన్నాఫ్ గంటా. అలా మెల్లిగా రవితేజను లోకేశ్ టీమ్‌లో చేర్చగలిగితే..ఇక సమస్య ఉండబోదన్నది భీమిలి ఎమ్మెల్యే వ్యూహంగా ప్రచారం జరుగుతోంది. ఏదేమైనా ఆయనలో వచ్చిన ఈ మార్పుపై మాత్రం పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది.

## కన్నీరు తెప్పిస్తున్న రొయ్యలు

ఏలూరు, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
ఇన్నాళ్లు కాసుల వర్షం కురిపించిన రొయ్యల పెంపకం నేడు కన్నీరు తెప్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో రొయ్యల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో పాటు మరొక వైపు రొయ్యల పెంపకం ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు మాత్రం వారి సమస్యలు పట్టడం లేదు. ఎగుమతులు ప్రస్తుతం పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, యూరప్ దేశాలు రొయ్యలపై ఎక్కువ పన్నులు వేసేయడంతో చాలా ఆర్డర్లు రద్దయిపోయాయి. ఈ కారణంగా రాష్ట్రానికి దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.రొయ్యల పెంపకంలో వినియోగించే ఫీడో, వినియోగించే మందులు, విద్యుత్తు ఛార్జీలతో ఖర్చు తడిసి మోపెడవుతుంది. తీరా రొయ్యల పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. గత కొన్ని రోజులుగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉత్పత్తి అయ్యే రొయ్యలకు విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ అన్ని దేశాలు రొయ్యల ఎగుమతులపై పన్నులు పెంచడంతో దిగుమతులపై ప్రభావం పడింది. దీంతో దేశీయ మార్కెట్ లో రొయ్యలను విక్రయిస్తుండటంతో ధరలు కిందకు పడిపోయాయి.రొయ్యలు ధరలు భారీగా పడిపోవడంతో పెట్టుబడులు తిరిగి రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు అప్పుల్లో కూరుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో రొయ్య పిల్లలను సరఫరా చేసే హాచరీస్, ప్రాసెసింగ్ యూనిట్లు కూడా తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. రొయ్యల కు డిమాండ్ తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా, పోర్టు వంటి వాటిపై కూడా పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, రొయ్యలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఫీడ్, మందులు సబ్సిడీ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

# శనిశ్వర విగ్రహంపై రాజకీయం

**తిరుపతి, సెప్టెంబర్ 18, (భారతశక్తి ప్రతినిధి)**
తిరుపతిలో అసంపూర్తిగా ఉన్న శనీశ్వర విగ్రహంపై రెండు దశాబ్దాల తర్వాత అకస్మాత్తుగా రాజకీయ దుమారం చెలరేగింది. ఇది విష్ణుమూర్తి విగ్రహమంటూ మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూ ధర్మానికి తూట్లు పొడుస్తున్నారంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. నిన్న తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర శిల్పకళాశాల సమీపాన ఉన్న ఓ విగ్రహం పాదపీఠికకు మొక్కి భూమన కళ్లకద్దుకున్నారు. కోనేటిరాయుడా ఏమిటీ నీకీ దుస్థితి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. విష్ణుమూర్తి విగ్రహాన్ని పడేసి, అక్కడ మూత్ర విసర్జన చేస్తున్నారని, మద్యం తాగుతున్నారని ఆయన ఆరోపించారు. హిందూ సంఘాలన్నీ ఏకమై ఈ అపచారాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో వైరల్ అయింది. భూమన కరుణాకర్‌రెడ్డి ఆరోపణలపై టీడీపీ నేతలు వెంటనే స్పందించారు. ఆ విగ్రహం విష్ణుమూర్తిది కాదని, అది అభయ శనేశ్వర విగ్రహమని వారు రుజువు చేశారు. గత రెండు దశాబ్దాలుగా ఆ విగ్రహం అక్కడే ఉందని స్పష్టం చేస్తూ.. రాజకీయ ప్రయోజనాల కోసం భూమన ఇలాంటి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హిందువుల మనోభావాలను దెబ్బతీయడమే భూమన టార్గెట్ అని కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రెండుసార్లు టీటీడీ చైర్మన్‌గా పనిచేసిన భూమనకు ఈ విషయం తెలియదా అంటూ వారు ప్రశ్నించారు. ఈ వివాదంపై తిరుమలలో జరిగిన టీటీడీ పాలకమండలి సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. తప్పుడు ప్రచారాలు చేసేవారిపై క్రిమినల్ కేసులు పెడతామని, జైలుకు పంపిస్తామని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు హెచ్చరించారు. ఇకపై టీటీడీ, శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేసినా, సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని టీటీడీ చైర్మన్ తీవ్రంగా హెచ్చరించారు. టీటీడీపై దుష్ప్రచారం చేస్తూ.. హిందువుల మనోభావాలను దేభతెస్తున్నారంటూ టీటీడీ డీఈఈ గోవిందరాజులు భూమన?పై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి సమాజంలో అల్లకల్లోలం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విష్ణుమూర్తి విగ్రహంపై అసత్యాలు మాట్లాడారని, విష్ణుమూర్తి విగ్రహానికి అపచారం జరిగిందంటూ.. భూమన వ్యాఖ్యలతో శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయన్నాయన్నారు. అలిపిరి పోలీస్ స్టేషన్లో పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఈ వివాదం నడుస్తుండగా ఆ విగ్రహాన్ని చెక్కిన శిల్పి కన్నయ్యచారి కుమారుడు గురుస్వామి మీడియా ముందుకు వచ్చారు. 22 ఏళ్ల క్రితం బెంగళూరుకు చెందిన వ్యక్తి 2 లక్షలు ఇచ్చి, పది చేతులు, సింహంతో కూడిన శనీశ్వరుడి విగ్రహం చేయమని తమని కోరారని, ఆ వ్యక్తి చనిపోవడంతో ఆ విగ్రహం అక్కడే ఉండిపోయిందని గురుస్వామి వివరణ ఇచ్చారు.

**టీటీడీపై దుష్ప్రచారం చేస్తూ.. హిందువుల మనోభావాలను దేభతెస్తున్నారంటూ టీటీడీ డీఈఈ గోవిందరాజులు భూమన?పై అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించి సమాజంలో అల్లకల్లోలం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు**



# ఈవీఎంలలో అభ్యర్థుల కలర్ ఫోటోలు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, (భారతశక్తి ప్రతినిధి)**
ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్లు (ఈవీఎంలు)పై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈవీఎంలపై ఇప్పటి వరకూ పార్టీ గుర్తులు మాత్రమే ఉండేవి. ఇక, గుర్తులతో పాటు పోటీచేసే అభ్యర్థుల కలర్ ఫోటోలను కూడా ఉంచనున్నట్టు తెలిపింది. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచే ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి.




ఈవీఎం బ్యాలెట్లపై కలర్ ఫోటోలను ముద్రించడం వల్ల ఓటర్లకు మరింత స్పష్టం వస్తుందని పేర్కొంది. ఈ కొత్త నిబంధనలు త్వరలోనే జరగనున్న బిహార్ శాసనసభ ఎన్నికల నుంచే అమల్లోకి వస్తాయని తెలిపింది.ఈసీ ప్రకారం.. ఓటర్లకు స్పష్టంగా కనిపించేలా ఈవీఎంలపై అభ్యర్థుల కలర్ ఫోటోను ఉంచనున్నారు. 'ఎన్నికల ప్రక్రియలను మరింత సులభతరం, పారదర్శకం కోసం, ఓటర్ల సౌలభ్యాన్ని మరింత పెంచడానికి గత 6 నెలల్లో తీసుకున్న 28 సంస్కరణల సరసన ఇది నిలుస్తుంది' అని ఈసీ తన ప్రకటనలో వెల్లడించింది.ఈవీఎంలపై పోటీచేసే అభ్యర్థుల సీరియల్ నెంబర్లు, పేర్లు ఒకే రకమైన ఫాంట్ టైప్‌లో, పెద్ద అక్షరాలలో ముద్రించనున్నారు. తద్వారా ఓటర్లు సులభంగా చదవగలిగేలా ఉంటుంది. అలాగే, ఈవీఎం బ్యాలెట్ 70 జీఎస్ఎం పేపర్‌పై ముద్రించనున్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం పింక్ కలర్ పేపర్, ఈ అప్‌గ్రేడ్ చేసిన బ్యాలెట్ పేపర్లు బీహార్ అసెంబ్లీ ఎన్నికలతో మొదలవుతుందని ఈసీ స్పష్టం చేసిందికాగా, ఈవీఎంలపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్న తరుణంలో ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తున్నారని, బ్యాలెట్ పద్దతిలోనే ఎన్నికలు నిర్వహించాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఏకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసి.. పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అంతేకాదు, బీజేపీకి ఈసీ అనుకూలంగా వ్యవహరిస్తోందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేది విపక్షాల వాదన. దీనిపై రాహుల్ గాంధీ బిహార్‌లో 'ఓటు చోరీ యాత్ర' చేపట్టిన విషయం తెలిసిందే.మరోవైపు, బిహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై దుమారం రేగుతోంది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ చట్టవిరుద్ధమని నిర్ధారణ అయితే.. రద్దుచేస్తామని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం హెచ్చరించింది. ఇదే సమయంలో ఓటర్ నమోదుకు ఆధార్ కార్డును కూడా 12వ పత్రంగా తీసుకోవాలని కూడా కోర్టు స్పష్టం చేసింది. వచ్చే నెల 7న ఈ అంశంపై చివర విచారణ జరిపి, కేసును ముగిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించింది. ఈ అంశంపై తాము ఇచ్చే తీర్పు దేశం మొత్తానికి వర్తిస్తుందని తేల్చిచెప్పింది.

# గ్రేట్ నికోబార్ రచ్చ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 18, (భారతశక్తి ప్రతినిధి)**
భారతదేశం ఇండోపసిఫిక్ ప్రాంతంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి గ్రేట్ నికోబార్ దీవిలో రూ.72 వేల కోట్లతో భారీ ప్రాజెక్టును చేపట్టింది. ఈ ప్రణాళిక దేశ ఆర్థిక, రక్షణ అవసరాలను తీర్చడమే కాకుండా, చైనా విస్తరణకు చెక్ పెట్టే వ్యూహం అని కేంద్రం చెబుతోంది. అయితే, ప్రతిపక్షాలు, పర్యావరణవాదులు దీన్ని ఆదివాసీ సంస్కృతులకు, జీవవైవిధ్యానికి ముప్పుగా చూస్తున్నారు. కాంగ్రెస్ అగ్రనేత తాజాగా రాసిన ఆర్టికల్‌తో ఈ వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది.2021లో ప్రారంభమైన ఈ ప్రణాళిక, నిత్తి ఆయోగ్ 2022లో ఆమోదించింది. అండమాన్ ? నికోబార్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏఎన్ఐఐడీసీవో) ద్వారా అమలు చేస్తున్న దీని ప్రధాన భాగాలు ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్‌షిప్‌మెంట్ టెర్మినల్ (ఐసీటీటీ), అంతర్జాతీయ విమానాశ్రయం, 450 మెగావాట్ గ్యాస్ ? సోలార్ ఎనర్జీ ప్లాంట్, 16 వేల హెక్టార్లలో మెగా టౌన్‌షిప్. గలతీ బేలో జనాభా తక్కువగా ఉన్న ప్రదేశంలో ఐసీటీటీ నిర్మాణం, 2050 నాటికి 6.5 లక్షల మంది నివాసం ఉంటారని ప్రభుత్వం చెబుతోంది. ఇది హాంకాంగ్ మోడల్‌పై ఆధారపడి, కొలంబో, పోర్ట్ క్లాంగ్‌లతో సమాన దూరంలో ఉండటం వల్ల వాణిజ్యానికి అనుకూలం. 2027?28 నాటికి మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యం, 2025 జూలైలో ఎన్‌జీటీకి నివేదిక సమర్పించారు.గ్రేట్ నికోబార్ మలాక్కా స్ట్రెయిట్ ప్రవేశ ద్వారానికి సమీపంలో (సిక్స్ డిగ్రీ చానల్), ప్రపంచ వాణిజ్యంలో 30?40% రవాణా జరిగే ప్రాంతం. చైనా 80% చమురు దిగుమతులు ఇక్కడి ద్వారా జరుగుతాయి, బంగాళాఖాతం, హిందూ మహాసముద్రంలో ప్రభావం పెంచుకోవడానికి 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్' వ్యూహంలో భాగంగా హమ్బంటోటా (శ్రీలంక), చిట్టాగాంగ్ (బంగ్లాదేశ్), క్యాక్యుయుక్?వ్యూ (మయన్మార్), కోకో ఐలాండ్స్‌లో మిలిటరీ స్థావరాలు నిర్మిస్తోంది. ఇండోనేషియాలో సుందా, లాంబోక్ స్ట్రెయిట్‌ల సమీపంలో చైనా నౌకాస్థావరాలు ఏర్పాటు చేస్తోంది. ఈ నేపథ్యంలో, గ్రేట్ నికోబార్‌లో డీప్ సీపోర్ట్, డ్యూయల్?యూజ్ విమానాశ్రయం (సివిల్?డిఫెన్స్) నిర్మించడం భారత్‌కు మలాక్కా సందిపై పట్టు దొరుకుతుంది. విశాఖపట్నం ఏకైక తూర్పు నావల్ బేస్‌పై ఒత్తిడి తగ్గుతుంది, ఫిజీ, జపాన్‌తో కనెక్టివిటీ పెరుగుతుంది. 'నెక్లెస్ ఆఫ్ డైమండ్స్'గా అండమాన్?నికోబార్‌ను చూస్తూ, ఈ ప్రాజెక్టు భారత్ 'ఆక్ట్ ఈస్ట్' పాలసీ, ఏజీఏఆర్ డాక్ట్రిన్‌కు బలం. ఇప్పటికే బాజ్ నావల్ ఎయిర్ స్టేషన్ ఉంది, ఇది చైనా ప్రభావానికి ప్రతివ్యూహంగా పనిచేస్తుంది.900 చదరపు కి.మీ. విస్తీర్ణంలో రెండు జాతీయ పార్కులు (క్యాంప్‌బెల్ బే, గలతీ) ఉన్న దీవి, 800కి పైగా వృక్ష జాతులు, నికోబార్ మెగాపోడ్ పక్షి, లెదర్‌బ్యాక్ తాబేళ్లు, మొసళ్లు ఇక్కడ జీవిస్తాయి. ప్రాజెక్టు 15% అడవులను(8.5 లక్షల నుంచి 58 లక్షల వృక్షాలు) నరికితే, కోరల్ రీఫ్‌లు, మెరైన్ ఎకోసిస్టమ్ దెబ్బతింటాయి. డ్రిల్లింగ్, ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని దెబ్బతీస్తాయి, పక్షులు, జంతువుల వలసలు ఆటంకపడతాయి. షాంపెన్ (పీవీజీటీ, 200?300 మంది), నికోబారీస్ తెగలు (1,761 మంది) జీవనోపాధి అడవులపై ఆధారపడి ఉంది. 2004 భూకంపం తర్వాత నికోబారీస్ గ్రామాలు కూలిపోయి, తిరిగి స్థిరపడాలని ఆశలు పెట్టుకున్నారు, కానీ ప్రాజెక్టు భూములు ఆ ప్రాంతాల్లోనే ఉన్నాయి. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ (ఎఫ్ఆర్ఏ) 2006, ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ 2013 ఉల్లంఘన అవుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ (ఎస్ఐఏ)లో తెగలు పాల్గొనలేదు. ట్రైబల్ కౌన్సిల్ రద్దు చేసింది. సీస్మిక్ జోన్‌లో ఉండటం వల్ల భవిష్యత్ విపత్తులకు దీని రూపం మారవచ్చు.ఈ ప్రాజెక్టు భారత్‌కు వాణిజ్య హబ్‌గా, రక్షణ బలంగా మారవచ్చు, సింగపూర్, కొలంబో పోర్టులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. చైనా 'స్ట్రింగ్ ఆఫ్ పెరల్స్'కు ప్రతిస్పందనగా ఇది ఇండో?పసిఫిక్‌లో క్వాడ్ (భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా) లక్ష్యాలకు సహాయపడుతుంది. అయితే, పీవీటీజీల జీవన విధానం, ఏకైక జీవవైవిధ్యం కాపాడాలి. ప్రభుత్వం ట్రైబల్ ఇన్‌పుట్ తీసుకుంటే, గ్రీన్ టెక్నాలజీ (సోలార్, ఎకో?ఫ్రెండ్లీ పోర్ట్) అమలు చేస్తే సమతుల్యత సాధ్యం.



# టీడీపీకి మరో గవర్నర్ పదవి

విజయవాడ, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీకి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మరో బిగ్ ఆఫర్ ఇచ్చినట్లు తెలిసింది. కూటమి గా ఏర్పడిన గత ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ లో జరిగిన ఎన్నికల్లో సూపర్ సక్సెస్ సాధించిన తర్వాత టీడీపీకి బీజేపీ వరస ఆఫర్లు ఇస్తుంది. అందులో భాగంగా కేంద్రంలో రెండు ముఖ్యమైన మంత్రి పదవులు ఇవ్వడమే కాకుండా రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాలుగా ఆర్థిక సాయం అందిస్తుంది. పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు వెనువెంటనే గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది. అప్పులు చేయడానికి అవసరమైన అనుమతులను కూడా వేగంగా ఇస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయడానికి చేయూతగా కేంద్ర ప్రభుత్వం నిలుస్తుంది.దీంతో పాటు తాజాగా మరొక కీలమైన కబురు కేంద్ర బీజేపీ నుంచి వచ్చినట్లు తెలిసింది.

విశాఖలో యోగాడే అద్భుతంగా నిర్వహించిన చంద్రబాబుకు ప్రధాని మోదీ గిఫ్ట్ ల మీద గిఫ్ట్ లు ఇస్తున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అందులో భాగంగానే ఇప్పటికే ఏపీకి రెండు గవర్నర్ పదవులు ఇచ్చాయి. ఒకటి బీజేపీకి చెందిన హరిబాబుకు గవర్నర్ పదవి లభించగా, మరొకటి టీడీపీకి చెందిన అశోక్ గజపతి రాజుకు గవర్నర్ పదవి దక్కింది. సీనియర్ నేతగా ఉన్న అశోక్ గజపతి రాజు గోవా గవర్నర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఇప్పుడు టీడీపీకి మరొక గవర్నర్ పదవి ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖం వ్యక్తం చేసిందన్న సమాచారం అందడంతో ఎవరిని ఎంపిక చేస్తారన్న దానిపై పార్టీలో చర్చ జరుగుతుంది.

చాలా మంది సీనియర్లు... టీడీపీలో చాలా మంది సీనియర్లకు గత ఎన్నికల్లో టిక్కెట్లు లభించలేదు.కొందరు టీడీపీ సీనియర్లు పార్టీలో తొలి నుంచి సేవలు అందించారు. వయసు పెరిగి పోవడంతో వారి సేవలను పార్టీకి కాని, మరొక రూపంలో కానీ వినియోగించుకోవాలని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు యోచిస్తున్నారు. అందులో యనమల రామకృష్ణుడు పేరు వినిపించినప్పటికీ దాని విషయంలో కొన్ని ఇబ్బందులున్నాయి. యనమల కుటుంబానికి ఇప్పటికే చాలా పదవులు ఇచ్చారు. అదే సమయంలో యనమల తనకు రాజ్యసభ పదవి కావాలని కోరుతున్నారు. అందుకే రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకున్న కేఈ కృష్ణమూర్తి పేరును చంద్రబాబు నాయుడు పరిశీలిస్తున్నట్లు సమాచారం. గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన క్షత్రియ సామాజికవర్గానికి చెందిన వారు కావడంతో, రాయలసీమకు చెందిన బీసీ నేత కృష్ణమూర్తిని గవర్నర్ గా పంపాలని చంద్రబాబు దాదాపు డిసైడ్ అయినట్లు చెబుతున్నారు. మరి నిర్ణయం ఎలా ఉంటుందో?

## తీన్మార్ పార్టీకి స్పేస్ ఉందా

హైదరాబాద్, సెప్టెంబర్ 18, **భారతశక్తి ప్రతినిధి)**
ఇప్పట్లో తెలంగాణ రాష్ట్రంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల మినహా చెప్పుకునే స్థాయిలో ఎలక్షన్స్ లేవు. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణ రాష్ట్రంలో కొత్త రాజకీయ పార్టీల ఏర్పాటు అనేది దాదాపు కష్టమనే చెప్పాలి. కానీ తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలకు ముందు ఉన్నట్టుగా వాతావరణం ఉంది. పైగా నాయకులు పోటా పోటీగా రాజకీయ పార్టీలను ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ అయిన కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తారని వార్తలు వచ్చాయి. అయితే ఇంతవరకు ఆ పార్టీ విషయంలో క్లారిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న కొత్త రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేస్తానని కొంతకాలంగా అంటున్నారు. చివరికి ఆ మాట నిలబెట్టుకున్నారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్సీగా గెలిచిన ఆయన కొంతకాలంగా పార్టీ వ్యవహార శైలి పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కుల గణన విషయంలో అధికార పార్టీని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. ఓ సామాజిక వర్గాన్ని తీవ్రంగా విమర్శించారు. ఆయన వ్యవహార శైలి పట్ల ఆగ్రహం గా ఉన్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సస్పెండ్ చేసింది. పార్టీ నుంచి బయటికి వచ్చిన తర్వాత తీన్మార్ మల్లన్న అనేక రకాలుగా తన రాజకీయ క్షేత్రాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. చివరికి రాజకీయ పార్టీని ప్రకటించారు. దానికి తెలంగాణ రాజ్యాధికార పార్టీగా పేరు పెట్టారు. బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా తన పార్టీ ఉంటుందని తీన్మార్ మల్లన్న ప్రకటించారు. భారీగా వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి తాజ్ బంజారా హోటల్లో తన పార్టీ పేరును ప్రకటించారు తీన్మార్ మల్లన్న.తీన్మార్ మల్లన్న రాజకీయ పార్టీ పెట్టడం ఆశ్చర్యం కాకపోయినప్పటికీ.. ఆయన ఎంతవరకు ఈ పార్టీని నడపగలుగుతారు.. ఎంతవరకు నిలబడగలుగుతారు అనేది ఇక్కడ ప్రధాన ప్రశ్న. ఎందుకంటే తీన్మార్ మల్లన్న రాజకీయ ప్రయాణం స్థిరంగా లేదు.

# కోమటిరెడ్డి ఆగని దూకుడు

నల్గొండ, సెప్టెంబర్ 18(**భారతశక్తి ప్రతినిధి**)
మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దూకుడు ఆగేటట్లు కనిపించడం లేదు. ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేస్తన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదు. చూసీ చూడనట్లు, వినీ విననట్లు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకత్వం వ్యవహరిస్తుండటంతో ఆయన మరింతగా పార్టీకి తలనొప్పిగా తయారయ్యారన్నది



పార్టీ నేతల నుంచి వినిపిస్తున్న మాట. మంత్రివర్గంలో స్థానం దక్కే అవకాశం లేదని తెలిసినప్పటి నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీని డ్యామేజీ చేస్తూ పలు రకమైన వ్యాఖ్యలు చేశారు. అయినా సరే పార్టీ క్రమశిక్షణ సంఘం కానీ, పీసీసీ కాని ఏమీ వినపడనట్లు మాత్రమే వ్యవహరిస్తుంది.చిన్నా చితకా నేతలతో పాటు కొందరి ముఖ్యమైన నేతలకు నోటీసులు ఇచ్చే క్రమశిక్షణ సంఘం తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని చెప్పడం విడ్డూరంగా అనిపిస్తుంది. పత్రికల్లో పతాక శీర్షికల్లోనూ, సోషల్ మీడియాలోనూ అవి కనిపిస్తున్నప్పటికీ తమకు తెలియదని క్రమశిక్షణ సంఘం బుకాయిస్తుందని పార్టీ నేతలే చెబుతున్నారు. ఇక మరొకవైపు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ కూడా తమకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలపై ఎవరూ ఫిర్యాదు చేయలేదని, క్రమశిక్షణ సంఘం దృష్టికి వస్తే దానిని పరిశీలించవచ్చని అభిప్రాయపడ్డారు. దీంతో ఎవరికి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పార్టీపైన, ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి పైన వ్యతిరేకంగా చేసే వ్యాఖ్యలను మాత్రం పట్టించుకోవడం లేదన్న అభిప్రాయం అందరిలో వ్యక్తమవుతుంది.తాజాగా కోమటిరెడ్డి మరోసారి ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానించారు. మునుగోడు నియోజకవర్గంలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లడుతూ నిరుద్యోగ యువత ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేయడం సహేతుకమైనదేనని అన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో చెప్పిన దానిని అనుసరించి ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. అంతేకాదు..గ్రూప్ 1 అవకతవకలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానిని కూడా అన్నారు. దీంతో టీజీపీఎస్సీ అవకతవకలు జరగలేదని చెబుతుంటే, ప్రభుత్వంలోని పెద్దలు కూడా పరీక్షలు సజావుగాజరిగాయని చెబుతున్న నేపథ్యంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు మరోసారి కాక పుట్టిస్తున్నాయి. కానీ కాంగ్రెస్ హైకమాండ్ మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఈసారి కూడా ఉండకపోవచ్చు.

భారతశక్తి
శుక్రవారం, సెప్టెంబర్ 19,2025

## అవినాష్‌రెడ్డికి ఉచ్చు..



కడప, సెప్టెంబర్ 18,(**భారతశక్తి ప్రతినిధి**)
వివేకానంద కేసు కొత్త మలుపు తిరుగుతోందా? ఈ కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వస్తుందా? అవినాష్‌రెడ్డికి కష్టాలు పొంచి ఉన్నాయా? సుప్రీంకోర్టు తీర్పుతో సునీత మళ్లీ పిటిషన్ దాఖలు చేసేందుకు రంగం సిద్ధమైంది. కింది కోర్టు టైమ్ బాండ్ విధించి ఈసారి విచారణకు ఆదేశిస్తుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు మళ్లీ మొదటికి వచ్చినట్లు కనిపిస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సునీత రెండు వారాల్లో పూర్తి వివరాలతో సీబీఐ న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయనున్నారు. ఆమె పిటిషన్ దాఖలు చేసిన 8 వారాల్లోపు ట్రయల్ కోర్టు తన నిర్ణయాన్ని వెల్లడించనుంది. సునీత ప్రస్తావించబోయే అంశాలు బట్టి మళ్లీ సీబీఐ దర్యాప్తు కొనసాగించాలా? లేదా అనేది ఆధారపడి ఉంటుంది. ఒకవేళ న్యాయస్థానం సీబీఐ విచారణకు ఆదేశిస్తే అవినాష్‌రెడ్డి ఇబ్బందులు తప్పవని అంటున్నారు. ఈసారి అరెస్టు నుంచి ఆయన్ని ఎవరూ కాపాడలేరని అంటున్నారు. సునీత బాధిత కుటుంబం కావడంతో ఆమెకు అనుకూలంగా తీర్పు రావచ్చని సునీత మద్దతుదారుల మాట. వివేకానంద కేసులో మళ్లీ సీబీఐ దర్యాప్తు అవసరమా? లేదా అన్నదానిపై క్లారిటీ ఇచ్చారు. మంగళవారం సుప్రీంకోర్టులో సీబీఐ వివరణ ఇచ్చింది. న్యాయస్థానం ఆదేశిస్తే విచారణ చేసేందుకు తాము సిద్ధమేనని తెలిపింది. సునీత పిటిషన్‌పై మెరిట్స్ ఆధారంగా విచారించి నిర్ణయాన్ని వెల్లడిస్తామని పేర్కొంది న్యాయస్థానం. ఈ క్రమంలో సునీత తరపు న్యాయవాది సిద్ధార్థలుథ్రా తన వాదనలు వినిపించారు. న్యాయస్థానానికి అందజేశారు. నిందితులకు బెయిల్ రద్దుతోపాటు మళ్లీ దర్యాప్తు కోరుతున్నట్లు అడ్వకేట్ వివరించారు. ఈ క్రమంలో సునీత లాయర్‌కు న్యాయమూర్తి పలు ప్రశ్నలు సంధించారు. మీ అప్లికేషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు ముందుకు సాగదన్నారు. ట్రయల్ పూర్తి కావడానికి దశాబ్దం పడుతుందని వ్యాఖ్యానించారు. ఈ కేసు విచారణ ఆరునెలల్లో ముగిస్తే తాము ఏదో ఒకటి ఆలోచిస్తామన్నారు. చివరకు ఈ కేసు దర్యాప్తు సాగాలా? వద్దా అనే దానిపై నిర్ణయం తీసుకునే అధికారం మళ్లీ సీబీఐ కోర్టుకి అప్పగించింది. పిటిషన్ వేయడానికి రెండువారాలు, దానిపై నిర్ణయం చెప్పడానికి న్యాయస్థానానికి ఎనిమిది వారాలు గడువు ఇచ్చింది సుప్రీంకోర్టు. దీని తర్వాత అవినాష్ రెడ్డితోపాటు పలువురు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై అప్పుడు విచారణ చేస్తామని పేర్కొంది

## అంబేద్కర్... కరెప్షన్ కింగ్



హైదరాబాద్, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
వీడు మామూలోడు కాదు, మాయలోడు. పేరు అంబేద్కర్, వృత్తి ప్రభుత్వ కొలువు, సైడ్ ప్రొఫెషన్ మాత్రం లంచం మింగడం.. విద్యుత్‌శాఖ ఎఆఇ అంబేద్కర్ అవినీతి లీలలు అన్నీ ఇన్నీ కావు.. ఎన్నో.. ఎన్నెన్నో.. నిన్న 11 ప్రాంతాల్లో సోదాలు చేసి అంబేద్కర్‌ను అరెస్టు చేసింది ఏసీబీ. అతడే ఇవాళ న్యూస్‌పేపర్లలో హెడ్‌లైన్ వార్తయ్యాడు. విద్యుత్ శాఖలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ఈ అవినీతి చక్రవర్తి అక్రమాస్తులు 200 కోట్లకు పైమాటే. శేర్లింగంపల్లిలో ఒక ఫ్లాట్, గచ్చిబౌలిలో ఐదు ఫ్లోర్ల బిల్డింగ్, 10 ఎకరాల్లో కెమికల్ కంపెనీ, 6 రెసిడెన్షియల్ ఓపెన్ ప్లాట్లు.. అంబేద్కర్ అక్రమాస్తుల చిట్టా చాలా పెద్దదే ఉంది.
రిమాండ్ రిపోర్టులో అంబేద్కర్ అంతులేని అవినీతి చరిత్రను బైటపెట్టింది ఏసీబీ. గతంలో జిహెచ్‌ఎంసీలో ఏఈగా చేశారు. డిస్కమ్‌లో, పటాన్‌చెరు, కెపిహెచ్‌బీ, గచ్చిబౌలిలో కూడా పనిచేశారు. ఎక్కడ చార్జ్ తీసుకున్న ప్రతీసారీ రీచార్జ్ అయ్యేవాడు. డ్యూటీ ఎక్కితే చాలు పైసావసూలే. మిస్టర్ అంబేద్కర్? కింగ్ ఆఫ్ కరప్షన్ ఎలా అయ్యాడో క్లియర్‌గా చెబుతోంది అతడి రిమాండ్ రిపోర్ట్.
- బినామీ సతీష్ ఇంట్లో రూ. 2.58 కోట్లు సీజ్ చేశారు. ఒకేసారి ఇంత మొత్తంలో డబ్బు దొరకటం ఏసీబీ చరిత్రలోనే ఫస్ట్‌టైమ్.
- ప్రభుత్వ అధికారిగా ఉంటూనే కెమికల్ ఫ్యాక్టరీ పెట్టే స్థాయికి ఎదిగారంటే అంబేద్కర్ చేతివాటం ఎంతో అర్థం చేసుకోవచ్చు.
- సూర్యాపేటలో అంతార్ కెమికల్స్ పేరుతో రెండేళ్ల కిందట ప్రారంభించిన కంపెనీలో ఈ పెద్దమనిషి డైరెక్టర్‌గా ఉన్నారు.
- తాను పక్కనే ఉండి బినామీలతోనే పనులు కానిస్తూ, అక్రమంగా సంపాదించిన పైసల్ని పదింతలు చేసుకునేవాడు. బినామీలకు కాంట్రాక్టు పనులు ఇప్పించినట్టు కూడా అభియోగాలున్నాయి.
- ఐటీ కారిడార్‌లో హైరైజ్ బిల్డింగులు ఎక్కువ. వాటికి విద్యుత్ కనెక్షన్లు కావాలంటే సారువారి చేయి తడపందే పనయ్యేది కాదు.
- కనెక్షన్ ఇచ్చేందుకు లోడ్ సరిపోదని సాకు చెబుతూ వారి వద్ద నుండి కోట్లలో లంచం తీసుకున్నట్టు రిమాండ్ రిపోర్ట్‌లో తేల్చారు. వట్టినాగులపల్లిలో వివాదాస్పద వెంచర్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వొద్దని హైకోర్టు ఆదేశించినా ఖాతరు చేయలేదని ఫిర్యాదులున్నాయి.
ప్రభుత్వ అధికారిగా ఉంటూ ప్రైవేట్ కంపెనీలు పెట్టడం, ఊరూరా బినామీల్ని ఏర్పాటు చేసుకుని, వాళ్ల ద్వారా కథ నడిపించడం.. ఇలా రెచ్చిపోయిన అంబేద్కర్ సారు.. అసలు కంటే కొసరుకే ప్రయారిటీలిచ్చి, వందలకోట్లకు పడగలెత్తాడు. ఆ కథ కాస్తా అడ్డం తిరిగి, ఏసీబీకి చిక్కి ఇప్పుడు ఊచలు లెక్క బెడుతున్నాడు. ఏసీబీ కోర్టులో అంబేద్కర్ ను ప్రవేశపెట్టగా.. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. కాగా.. దర్యాప్తులో మున్ముందు మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు పేర్కొంటున్నారు

# కవితతో భేటీ నేరమేనా

హైదరాబాద్ సెప్టెంబర్ 18, ,(**భారతశక్తి ప్రతినిధి**)
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వ్యవహారం బీఆర్ఎస్ నేతల్లో ఆందోళన కలిగిస్తోందన్న చర్చ జరుగుతోంది. తండ్రి కేసీఆర్కు రాసిన లేఖ లీక్..తర్వాత పరిణామాలతో కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో ఇక సొంతంగా రాజకీయం చేయాలని కవిత భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగానే ఆమె జాగృతి పేరుతో యాక్టివిటీని స్పీడప్ చేసేందుకు ప్లాన్చేసుకుంటున్నారు.త్వరలోనే తెలంగాణ జాగృతిని రాజకీయ పార్టీగా మార్చి..వచ్చే ఎన్నికల నాటికి గ్రౌండ్లోకి దిగాలని కవిత భావిస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్తో పాటు ఇతర పార్టీల నేతలను, తెలంగాణ ఉద్యమంలో పని చేసిన పరువురు ప్రముఖులను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నారట కవిత. అయితే కవిత ఆహ్వానానికి పెద్దగా స్పందన రావడం లేదని తెలుస్తోంది. కవితను ఎవరు ఏ పనిమీద కలిసినా వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోయేందుకే కవితను కలిశారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఏదైనా కార్యక్రమానికి ఇన్వైట్ చేయడానికైనా..లేదా ఏదో అంశం మీద చర్చించడానికి అయినా సరే కవితను కలిస్తే చాలు.. వాళ్లు జాగృతిలో చేరిపోతున్నారనో..లేదంటే త్వరలోనే చేరబోతున్నారనో టాక్ బయలుదేరుతోంది. తాజాగా జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పి.విష్ణువర్ధన్ రెడ్డి విషయమే ఇందుకు నిదర్శనంగా చెబుతున్నారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా కవితను



ఆహ్వానించేందుకు విష్ణువర్ధన్ రెడ్డి ఆమె నివాసానికి వెళ్లి కలిశారు. శరన్నవరాత్రుల కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే విష్ణువర్ధన్ రెడ్డి కవిత నివాసానికి అలా వెళ్లాడో లేదో..ఇలా మీడియాలో సోషల్ మీడియాలో విష్ణువర్ధన్ రెడ్డి తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారని, త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన జాగృతి తరపున పోటీ చేయబోతున్నట్లు ప్రచారం మొదలైంది.ఇది బీఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ అంటూ ఓ సెక్షన్ వార్తను స్ప్రెడ్ చేసేసింది. తాను కవిత నివాసం నుంచి బయటకు రాగానే ఈ విషయం తెలుసుకున్న విష్ణువర్ధన్ రెడ్డి నిజంగానే షాక్ తిన్నారట. అక్కడి నుంచి నేరుగా తెలంగాణ భవన్కు చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి..తాను బీఆర్ఎస్ను వదిలే ప్రసక్తే లేదని, కేటీఆర్ వెంటే తన ప్రయాణం అని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.విష్ణువర్ధన్ రెడ్డికే కాదు.. బీఆర్ఎస్ నాయకులు, ఇతర ముఖ్యుల విషయంలోనూ ఇలానే జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎవరు ఏ పనిమీద కవితను కలవడానికి వెళ్లినా..వెంటనే వాళ్లు తెలంగాణ జాగృతిలో చేరిపోతున్నారనే ప్రచారం జరగడం నేతలకు కోపం తెప్పిస్తోందట. ఈ ప్రచారం చేస్తున్నదెవరు.? కవిత టీమే లీకులిచ్చి మరీ వార్తలు వచ్చేలా చేస్తోందా.?లేదా ఇంకెవరైనా బీఆర్ ఎస్ పార్టీలో కన్ఫ్యూజన్ క్రియేట్ చేయడానికి ఇలా ప్లాన్ చేస్తున్నారా అని ఆరా తీస్తున్నారట లీడర్లు. కవితను అలా కలిశారో లేదో ఇలా.. మీడియాకు, సోషల్ మీడియాలో న్యూస్ రావడం చూసి షాక్ అవుతున్నారట. దీంతో ఇప్పుడు కవిత ఇంటికి కాదు..ఆ దరిదాపుల్లోకి వెళ్లడానికే జంకుతున్నారట బీఆర్ఎస్ నేతలు. కవిత అంశం ఎక్కడైనా చర్చకు వచ్చినా సైలెంట్‌గా ఉండిపోతున్నారే తప్ప ఎందుకొచ్చిన గొడవని ఎవ్వరు పెద్దగా స్పందించడం లేదట.

# సిటీలో కేబుల్ కష్టాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
హైదరాబాద్ నగరంలో నెల రోజులుగా ఇంటర్నెట్, కేబుల్, టెలిఫోన్ సేవలు తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొంటున్నాయి. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుల్స్‌ను అధికారులు కత్తిరించడంతో ఈ సమస్య తలెత్తింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో వేలాడే తీగలను తొలగించాలనే ఉద్దేశంతో తీసుకున్న చర్యలు, ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తున్నాయి. ఈ నిర్ణయం వల్ల సచివాలయం వంటి కీలక సంస్థల నుంచి సామాన్య పౌరుల వరకు అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విద్యుత్ స్తంభాలపై సుమారు 2 వేల కిలోమీటర్ల పొడవైన ఇంటర్నెట్, కేబుల్ టీవీ, మరియు టెలిఫోన్ కేబుల్స్ ఉన్నాయి. ఈ కేబుల్స్ నగర జీవనానికి అత్యవసరమైనవి. అయితే, వేలాడే తీగలు వాహనాలకు ఇబ్బంది కలిగిస్తున్నాయని, ఇటీవల రామాంతాపూర్‌లో జరిగిన ప్రమాదం వంటి సంఘటనలు



జరుగుతున్నాయని హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దీని పరిష్కారంగా, కోర్టు ఆదేశాలతో అధికారులు కేబుల్స్‌ను తొలగిస్తున్నారు. కానీ, ఈ చర్యలు సమస్యను పరిష్కరించడానికి బదులు, సచివాలయం వంటి కీలక ప్రాంతాల్లో సేవల నిలిచిపోవడానికి దారితీశాయి. వర్క్ ఫ్రం హోం ఉద్యోగులు, చిన్న వ్యాపారులు, మరియు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.హైకోర్టు ఆదేశాలను అమలు చేసే క్రమంలో అధికారులు తొందరపాటు నిర్ణయాలు తీసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కేబుల్స్‌ను నిర్వహించే ఆపరేటర్లు లేదా ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లపై చర్యలు తీసుకోవడానికి బదులు, అధికారులు కేబుల్స్‌ను నేరుగా కత్తిరించడం ద్వారా ప్రజలకు సేవలను ఆపేస్తున్నారు. ఇది ప్రజల రోజువారీ జీవనాన్ని దెబ్బతీస్తోంది. టీవీ ప్రసారాలు నిలిచిపోవడం, ఫోన్ సేవలు అందుబాటులో లేకపోవడం, మరియు ఆన్‌లైన్ తరగతులకు అంతరాయం కలగడం వంటి సమస్యలు తలెత్తాయి. ఈ చర్యలు చిన్న వ్యాపారాలను మూతపడే పరిస్థితికి తీసుకొస్తున్నాయి.ఇంటర్నెట్, టెలికమ్యూనికేషన్ సేవలు నీటి, విద్యుత్ వంటి ప్రాథమిక అవసరాలుగా మారాయి. చట్టప్రకారం, బిల్లులు చెల్లించే ప్రజలకు ఈ సేవలు అందించడం సర్వీస్ ప్రొవైడర్ల బాధ్యత. అయితే, అధికారుల నిర్ణయాలు ఈ ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. గతంలో సుప్రీం కోర్టు కూడా ఇంటర్నెట్ సేవలను అంతరాయం కలిగించడం ప్రజల హక్కుల ఉల్లంఘనగా పరిగణించింది. అయినప్పటికీ, హైదరాబాద్‌లో ఈ సమస్యకు పరిష్కారం కనిపించడం లేదు.ఈ సమస్యకు పరిష్కారంగా, అధికారులు కేబుల్ నిర్వాహకులు, సర్వీస్ ప్రొవైడర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. వేలాడే తీగల సమస్యను పరిష్కరించడానికి కేబుల్స్‌ను సరిగ్గా నిర్వహించేలా నిబంధనలు అమలు చేయాలి, కానీ సేవలను నిలిపివేయడం సరైన పరిష్కారం కాదు. సమస్యకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం ద్వారా, ప్రజల ఇబ్బందులను తగ్గించవచ్చు. అలాగే, ఇంటర్నెట్ మరియు కేబుల్ సేవలను పునరుద్ధరించడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి.

## సర్కార్ బడుల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ

హైదరాబాద్, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు రానున్నాయి. ఒకటో తరగతిలో చేరే పిల్లల వయసును ఆరు సంవత్సరాలకు పెంచాలని విద్యా కమిషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసింది. అంతేకాదు.. ప్రభుత్వ బడుల్లో నర్సరీ తరగతులు కూడా మొదలుకానున్నాయి. ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా సర్కారు బడుల్లోనూ చిన్న పిల్లలకు చదువు చెప్పేందుకు కొత్త విధానం రాబోతోంది. ఈ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదిస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.ప్రీ-ప్రైమరీ విద్య: మూడేళ్లు నిండిన పిల్లలను నర్సరీలో, నాలుగేళ్లు నిండిన వారిని ఎల్‌కేజీలో చేర్చుకోవాలి. ఈ నిబంధన అన్ని రకాల పాఠశాలలు, బోర్డులకు వర్తించేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని కమిషన్ కోరింది.ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ: ప్రైవేట్ పాఠశాలల్లో మూడేళ్ల నుంచే పిల్లలను చేర్చుకుంటున్నందున, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి ఇష్టపడటం లేదని కమిషన్ గుర్తించింది. దీని వల్ల అణగారిన వర్గాల పిల్లలు నాణ్యమైన ప్రీ-ప్రైమరీ విద్యకు దూరమవుతున్నారని నివేదికలో పేర్కొంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీలను ప్రారంభించాలని సూచించింది.దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో మాత్రమే ఒకటో తరగతిలో చేరడానికి ఐదేళ్ల నిబంధన ఉందని, మిగిలిన రాష్ట్రాలు ఆరేళ్ల నిబంధనను ఇప్పటికే అమలు చేస్తున్నాయని కమిషన్ నివేదికలో వివరించింది. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా యూకే, అమెరికా, జపాన్ వంటి ప్రముఖ దేశాల్లో కూడా ఆరేళ్ల నిబంధన అమల్లో ఉందని తెలిపింది. సీబీఎస్ఈ, ఐబీ వంటి అంతర్జాతీయ బోర్డులు కూడా ఇదే విధానాన్ని పాటిస్తున్నాయని పేర్కొంది.తెలంగాణ ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరం నుంచే వెయ్యి పాఠశాలల్లో 'ప్రీ-ప్రైమరీ' పేరుతో కేవలం యూకేజీని మాత్రమే ప్రవేశపెట్టింది. ఈ దశలో కమిషన్ పూర్తిస్థాయిలో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులను ప్రారంభించాలని సిఫార్సు చేయడం గమనార్హం. ఈ మార్పులు అమలులోకి వస్తే.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నాణ్యత పెరిగి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడానికి మరింత ఆసక్తి చూపవచ్చు.

# త్రిముఖ పోరులో గెలుపు ఎవరిది

హైదరాబాద్, సెప్టెంబర్ 18, (**భారతశక్తి ప్రతినిధి**)
జూబ్లీహిల్స్ లో తీన్మార్ వార్ లోడింగ్ అవుతోంది. బైపోల్ చుట్టూ క్రమంగా మ్యాటర్ వేడెక్కుతోంది. డిసెంబర్ లోగా ఎన్నిక జరగాల్సి ఉండడంతో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అలర్ట్ అవుతున్నాయి. క్యాడర్ ను రెడీ చేస్తున్నాయి. రివ్యూలతో స్పీడ్ పెంచేస్తున్నాయ్. మాగంటి మరణంతో వస్తున్న ఈ బైపోల్ పొలిటికల్ గా ఉత్కంఠ పెంచుతోంది. గతంలో మునుగోడు బైపోల్ కు ఏమాత్రం తగ్గకుండా పాలిటిక్స్‌లోడ్ అవుతున్నాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీకి ప్రతిష్టాత్మకం. జూబ్లీహిల్స్ బైపోల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ 3 పార్టీలతు చాలా ప్రతిష్ఠాత్మకంగా మారిపోయింది. ప్రజల్లో పట్టు పెరిగిందని నిరూపించుకోవడం కాంగ్రెస్ కు ముఖ్యం. మొన్న కంటోన్మెంట్ పోయింది.. ఇప్పుడు జూబ్లీహిల్స్ కూడా పోతే పార్టీ పరిస్థితి పూర్తిగా దిగజారిపోతుందన్న భయం బీఆర్ఎస్ ది. ఇక్కడ గెలవకపోతే పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన వైబ్రేషన్ కంటిన్యూ చేయడం కష్టమని బీజేపీ అనుకుంటోంది. పైగా వచ్చేది గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్స్. గ్రేటర్ పరిధిలో బీజేపీ క్రమంగా పుంజుకుంటోంది. ఇక్కడ గెలుపు ఆ పార్టీకే కాదు.. మిగితా పార్టీలకూ చాలా కీలకం. అందుకే జూబ్లీహిల్స్ లో పొలిటికల్ గేమ్ షురూ కాబోతోంది. దసరా తర్వాత రిలీజ్. జూబ్లీహిల్స్ బస్తీలన్నీ మార్మోగిపోవాల్సిందంతే. ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ లోనే మకాం వేసేలా స్కెచ్చులు రెడీ అవుతున్నాయ్. సో ఎప్పుడూ లేనంత పొలిటికల్ హీట్ ఖాయమైపోయింది. మరి జూబ్లీహిల్స్ జనం పల్స్ ఎటువైపు? జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు కోసం ఏ పార్టీ వ్యూహం ఎలా ఉంది? ఏ పార్టీకి గెలుపు అవకాశాలు ఎక్కువున్నాయ్? ఇప్పుడు వన్ బై వన్ డీ కోడ్ చేద్దాం. అసలు బలమైన అభ్యర్థుల వేట ముగిసిందా? బస్తీమే సవాల్ అంటారా? ముఖ్యమైన లీడర్లంతా జూబ్లీహిల్స్ ప్రచారంలో దిగాల్సిందేనా? అంటే అవునన్న సమాధానమే వస్తోంది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పొలిటికల్ స్కెచ్ లు ఎలా ఉన్నాయ్? గతంలో కంటోన్మెంట్ బైపోల్ లో బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు గెలిచి సత్తా చాటింది. అక్కడ శ్రీగణేష్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు కూడా సేమ్ సిచ్యువేషన్. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ గెలిచిన స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో బైపోల్ వస్తోంది. మరి అక్కడ కూడా పాగా వేసేలా కథ మార్చాలనుకుంటోంది. నిజానికి బైపోల్స్ లో సాధారణంగా అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎడ్జ్ ఉంటుంది. ఆ అనుకూలతను పార్టీ విజయం దిశగా మలచుకోవాలనుకుంటోంది. డివిజన్ల ఇన్‌ఛార్జిల మీటింగ్‌లో దిశానిర్దేశం. జూబ్లీహిల్స్ బైపోల్ కోసం ముగ్గురు మంత్రులు, అన్ని కార్పొరేషన్ల ఛైర్మన్లను కాంగ్రెస్ రంగంలోకి దింపింది. తుమ్మల, పొన్నం, వివేక్ ముగ్గురు మంత్రులకు ప్రచార వ్యూహాలు, నియోజకవర్గంలో గెలుపు బాధ్యతలు అప్పగించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ బైపోల్ కోసం సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌లు రివ్యూ చేశారు. కీలక ఆదేశాలు జారీ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి ఎవరనే విషయం పార్టీ అధిష్టానం చూసుకుంటుందని, అయితే పార్టీ గెలుపుకోసం పనిచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పోలింగ్ బూత్ ల వారీగా ప్రచార ప్రణాళికలను రెడీ చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలన్నారు. సో కాంగ్రెస్ నుంచి ముగ్గురు నలుగురి పేర్లు వినిపిస్తున్నా నవీన్ యాదవ్ వైపే మొగ్గు చూపుతున్నట్లుగా తెలిసింది. ప్రజల్లో సానుకూలత నిరూపించుకునే టైం. తెలంగాణ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తమ పాలనపై ప్రజల్లో సానుకూలత ఉందని నిరూపించుకోవడానికి జూబ్లీహిల్స్ బైపోల్ గెలుపు చాలా కీలకం. తాము ఈ 20 నెలల్లో చేసిన కార్యక్రమాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్న సంకేతాలు రుజువు చేసుకోవాలంటే ఇక్కడ విక్టరీ ఇంపార్టెంట్ గా మారింది. దీంతో రాబోయే జీహెచ్‌ఎంసీ ఎన్నికలపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేయవచ్చని భావిస్తోంది హస్తం పార్టీ. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఖాతా తెరవలేకపోయింది. దీంతో బైపోల్స్ లో పట్టు సాధించి గ్రేటర్ పోల్స్ లో సత్తా చాటాలనుకుంటోంది. ప్రతి డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ల ఛైర్మన్‌లను నియమించారు. పైగా ముగ్గురు మంత్రులు పొన్నం, తుమ్మల, వివేక్‌లతో సమన్వయం చేసుకోవడం, రెగ్యులర్ గా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సీఎం సూచించారు. ఇన్‌ఛార్జుల నుంచి వివరాలు అడిగిన సీఎం. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించిన ఇన్‌ఛార్జులను సీఎం రేవంత్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రచారంలో ఏమైనా లోపాలుంటే మార్పులు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పేదల్లో చాలా మందికి వైట్ రేషన్ కార్డులు కూడా ఇచ్చేశారు. పెండింగ్ రేషన్ కార్డుల్ని కూడా త్వరలో క్లియర్ చేసేలా చూసుకుంటున్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి. అటు బీఆర్ఎస్ కు జూబ్లీహిల్స్ ఉపఎన్నిక గెలుపు ఇంపార్టెంట్ గా మారింది. నిజానికి సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎవరైనా చనిపోతే వారి కుటుంబ సభ్యుల్నే ఏకగ్రీవం చేసే సంప్రదాయం గతంలో ఉండేది. కానీ కేసీఆర్ వచ్చాక.. అలాంటి సంప్రదాయానికి చెక్ పెట్టారు. గతంలో అభ్యర్థిని పెట్టారు. దీంతో ఇప్పుడు బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే చనిపోయినా.. మిగితా పార్టీలు పోటీ పెడుతున్నాయి. తాజాగా జూబ్లీహిల్స్ లో అభ్యర్థిని బీఆర్ఎస్ ప్రకటించకపోయినా మాగంటి గోపీనాథ్ భార్య పేరునే పరిశీలిస్తున్నారంటున్నారు. మాగంటి కుమార్తెలు నియోజకవర్గంలో ఇప్పటికే అందరినీ కలుస్తున్నారు. ఇప్పటికే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కంటోన్మెట్ ఉప ఎన్నికలో సిట్టింగ్ స్థానాన్ని చేజార్చుకోవడం, లోక్‌సభ ఎన్నికల్లో ఖాతా తెరవకపోవడం బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారింది. మరోవైపు ఇటీవల కవిత సస్పెన్షన్ వ్యవహారం కూడా తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ లో అవినీతి వ్యవహారాలపై ఆమె మాట్లాడడంతో పార్టీ ప్రతిష్ఠ మసకబారుతున్న పరిస్థితి. ఈ క్రమంలోనే వస్తున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచి సిట్టింగ్ స్థానాన్ని కాపాడుకోవడం గులాబీ పార్టీకి చాలా కీలకంగా మారింది. కొన్ని సర్వేల్లో తమకే అనుకూలంగా రిజల్ట్ వస్తోందని ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ ప్రచారాలు చేసుకుంటోంది. జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా బీజేపీ అడుగులు. ఇక బీజేపీ కూడా జూబ్లీహిల్స్ లో గెలవాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 8 ఎంపీ సీట్లు సాధించడం ఆ పార్టీకి కొత్త జోష్ తెచ్చింది. ఈ ఊపును కొనసాగించడం కమలం పార్టీ ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఇటీవలే తెలంగాణ బీజేపీ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన ఎన్ రామచందర్‌రావుకు ఈ ఎన్నికలు తొలి సవాల్ గా మారబోతున్నాయి. పార్టీ అభ్యర్థి విజయంతో విక్టరీ షురూ చేయాలన్న టార్గెట్ తో ఉన్నారు.

# సుమనస్వి, అక్షర తపస్వి ఆచార్య ఎస్వీ రామారావు



హైదరాబాద్,(భారత శక్తి) సెప్టెంబర్ 18 :
పవిత్రమైన కృష్ణమ్మ ఒడిలో విరాజిల్లుతున్న శ్రీరంగనాథుని దివ్య సన్నిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో కీర్తిశేషులు రామచూడమ్మా, కీర్తిశేషులు సూగురు వాసుదేవరావు పుణ్య దంపతుల గర్భశక్తి ముక్తాఫలం గా ఆవిర్భవించిన ఎస్వీ రామారావు నేడు దేశ విఖ్యాత రచయితగా, తెలుగు సాహిత్య విమర్శకుడిగా రూపొందడం (మహబూబునగర్) పాలమూరు జిల్లా చేసుకున్న సుకృతం అనవచ్చు. వనపర్తి ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించి నిజాం కళాశాల నుండి బి.ఏ. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి తెలుగులో ఎం.ఏ. పీ.హెచ్.డి. పట్టాలను పొంది, లెక్చరర్ గా, రీడర్ గా, ప్రొఫెసర్ గా జాతీయ స్థాయిలో తెలుగు సాహిత్య రంగంలో పాలమూరు కీర్తి బావుటాను దిగ్దగంతాలకు ఎగురవేయడం పాలమూరు జిల్లాకే గర్వకారణమైంది. వీరి పర్యవేక్షణ మరియు మార్గదర్శనంలో ఎందరో పరిశోధన చేసి ఎంఫిల్ మరియు పీ.హెచ్.డి. డిగ్రీని పొందారు. ఇంకా వీరి పర్యవేక్షణలో 19 మంది పీ.హెచ్.డి పరిశోధకులు 15 మంది ఎంఫిల్ పరిశోధకులు తమ తమ పరిశోధనా అంశాలలో పరిశోధనలు గావించారు. ఇలా ఎందరినో పరిశోధన చేయడానికి ప్రోత్సహిస్తున్న నిత్య చైతన్య శీలి ధన్యజీవి. బెనారస్, మద్రాస్, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం, కాకతీయ, ఆంధ్ర, నాగార్జున, శ్రీ వెంకటేశ్వర, శ్రీకృష్ణదేవరాయ, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాల నుండి సిద్ధాంత వ్యాసములు రాసిన ఎందరో పరిశోధకులకు పరీక్షకులుగా ఉండి దేశమంతటా కీర్తిని వ్యాపింప జేసిన ఘనత ఆచార్య ఎస్.వి.రామారావు ది.

**ఆచార్య ఎస్వీ రామారావు రచనలు**

తెలుగులో సాహిత్య విమర్శ సిద్ధాంత గ్రంథము (1974), అన్వీక్షణం (1984), సమ వీక్షణం (1992), అభి వీక్షణం (1998), కావ్యామృతం (2004), కృత్యాలోకనం (60 పీఠికలు) (2000), మనోవీక్షణం (ఆకాశవాణి ప్రసంగాలు) (2006), నన్నయ దర్శనం (ఆదిపర్వం అవతారిక వ్యాఖ్యానం) (1998), కర్ణపర్వం (ద్వితీయ శ్వాసం) తిరుమల తిరుపతి దేవస్థానం వారి ప్రచురణ (2005), భీమేశ్వర శతకం (2006), శ్రీ సత్యసాయి అవతారం (దశావతార గాథలు) (2006), పరిశోధనోత్సవం సాహితీ శరణోత్సవ ప్రచురణ (2006), శతాబ్ది కవిత నూరేళ్ళ కవిత్వ ధోరణుల సమాలోచన (2009), సాహితీ కదంబం కథలు కవితలు (2010), నూటాపది వసంతాల శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం (2010), పాలమూరు సాహితీ వైభవం ప్రాచీన యుగం (2010), విశ్వనాథ దర్శనం (2011), విమర్శకవతన్సులు (2011), పాలమూరు ఆధునిక యుగ కవుల చరిత్ర (2012), తెలుగు సాహిత్య చరిత్ర (2012), తెలంగాణ సాహిత్య వై సిస్టం (2013), విమర్శనారామం (2025), ఇవి కాక ఎన్నో పత్రికలకు సినిమా రంగానికి చెందిన సమీక్షలు, వ్యాసాలు రచించారు.

**పురస్కారాలు**

ఆచార్య ఎస్వీ రామారావు అనేక పురస్కారాలను పొందియున్నారు. అవి: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉత్తమ విమర్శ పురస్కారం (1994), సహృదయ సాహితీ పురస్కారం (2001), విశ్వ సాహితీ విమర్శ పురస్కారం (2001), ఎర్రం రెడ్డి రంగనాయకమ్మ ధర్మనిధి పురస్కారం (2006), దాశరథి పురస్కారం (2007), ఉమ్మెత్తల అవార్డు (2007), జివిఎస్ సాహితీ పీఠం పురస్కారం (2007), ఇరువెంటి పురస్కారం (2009), బూర్గుల రామకృష్ణారావు ప్రతిభా పురస్కారం (2011), ధన్వంతరి ఫౌండేషన్ ఉగాది పురస్కారం (2011), దివాకర్ల శతజయంతి పురస్కారం (2011), వానమామలై జయంతి పురస్కారం (2011), బి. ఎన్. శాస్త్రి స్మారక సాహితీ పురస్కారం (2011), కొండేపూడి సుబ్బారావు పురస్కారం (2011), తిరుమల శ్రీనివాసాచార్య ధర్మనిధి పురస్కారం (2012), సర్వ వైదిక సంస్థానం ధర్మనిధి పురస్కారం (2012), సనాతన ధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారం (2013), చౌదూరి కళాపీఠం చౌదూరి విశిష్ట సాహితీ పురస్కారం (2014), మొదలైన పురస్కారాలను అనేక సన్మానాలను పొందారు. వారిని సన్మానించని సంస్థ లేదంటే అతిశయోక్తి కాదు.

**నిర్వహించిన సంపాదకత్వాలు**

1966లో జ్యోతిర్మయి సాహిత్య సాంస్కృతిక సమితిని స్థాపించి తాను అధ్యక్షుడిగా, ప్రముఖ కవి కీర్తిశేషులు చౌదూరి గోపాలరావు కార్యదర్శిగా ఉంటూ జిల్లా రచయితల మహాసభ పాలమూరులో నిర్వహించి పాలమూరు జిల్లాలోని కవుల రచనలకు సంపాదకత్వం వహించి జ్యోతిర్మయి పక్షాన ప్రచురించి వెలుగులోకి తేవడమే కాక అలంపూర్ సంచిక 1970 ఆత్మకూరు సంచిక1974, సుజాత (గడియారం రామకృష్ణ శర్మ షష్టిపూర్తి సంచిక)1979, చౌదూరి ఆరుపదులు (చౌదూరి గోపాల రావు షష్టిపూర్తి సంచిక)1994, మధుర రాగమాలిక (పాలమూరు సంగీత ఉత్సవ సంచిక)1982, పుష్పాంజలి, బూర్గుల శతకం1984, నివేదన1994, బూర్గుల కవితలు1994, బూర్గుల రామకృష్ణారావు పీఠికలు1995, సురవరం ప్రతాపరెడ్డి వ్యాసాలు1988, హైదరాబాద్ నాలుగు శతాబ్దాల సాహిత్య వికాసం1991, వేమూరి చంద్రావతి స్మారక సంచికలు1999, వీఎల్ఎస్ భీమశంకరం సప్తతి అభినందన సంచిక2002, కావ్యత్రయ సమీక్ష2003, నిశ్శబ్ద సంస్కర్త2003, సాహితీ వసునందనం2009, తెలుగు భాషా సాహిత్య వైశిష్యం2009, అక్షర వృక్షాలు2011 మొదలైన ఎన్నో సంచికలు వారి సంపాదకత్వంలో వెలువడినాయి. ఇంతటి సంపాదకత్వ పటిమ గల ఎస్వీ రామారావు నిత్య సాహితీ వ్రతులు. తెలుగు లోకంలో తెలంగాణ జయ కేతనాన్ని ఎగురవేసిన ఆచార్య ఎస్.వి.రామారావు ఇక లేరని విషయము తెలిసి ఎందరో సాహితీవేత్తలు, ఆయన శిష్యులు తమ సంతాపాలను వ్యక్తం చేశారు. వారు లేని లోటు సాహిత్యంలో తీర్చలేనిది. వారికి అక్షర నివాళులు అర్పిస్తూ తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు వారు చిరాయ శస్సులుగా ఉంటారు.



**చౌదూరి నరసింహారావుకవి, రచయిత, విశ్లేషకులు**
**9705100788**

## కెసిఆర్ వదిలిన బాణమే కవిత

### అబద్ధాల పునాదులకు తెలంగాణ జాగృతి నిదర్శనం

### డివైసిసి ప్రధాన కార్యదర్శి అజీమ్

కరీంనగర్, సెప్టెంబర్ 18(భారత శక్తి):
బి ఆర్ ఎస్ పదేండ్ల అధికారంలో ఉండగా ఎంతో మంది గ్రూప్స్ రాసిన విద్యార్థుల జీవితాలు చిద్రంగా మారాయని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ ముక్కలవుతుందని, పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిసి కేసీఆర్ ఏమి చేసేది లేక తన కూతురు కవితను బాణంల వాడుకుంటున్నారని జ్యోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్స్ నిర్వహించి పలితాలు విడుదల చేస్తే, తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచిపేరు వస్తుందోనని తెలిసి, దానిని అడ్డుకొనే కుట్రకు శ్రీకారం చుట్టారని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వంలో ఎంపీగా, ప్రస్తుతం ఎమ్మెల్సీ గా ఉన్న కల్వకుంట్ల కవిత విద్యార్థుల కోసం ఎందుకు పోరాటాలు చేయలేదని దుయ్యబట్టారు...అబద్ధాల పునాదుల మీద బతికే కవిత, శవాల మీద పేలాలు ఏరుకునే విధంగా తయారు అయ్యారని మండిపడ్డారు. అప్పటి ప్రభుత్వం గ్రూపు వన్ పరీక్ష రద్దు చేసినపుడు కరీంనగర్ లోని అశోక్ నగర్ హాస్టల్లో ఒక విద్యార్థి మనోవేదనకు గురై ఆత్మహత్య చేసినపుడు, కవిత ఎక్కడపోయిందని వాపోయారు. అప్పుడు ఎక్కడ పోయింది మహిళా సాధికారత అని ప్రశ్నించారు..

## పని ప్రదేశాల్లో ఫిర్యాదుల కమిటీ తప్పనిసరి

### లైంగిక వేధింపుల నివారణ చట్టంపై అవగాహన

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, సెప్టెంబర్ 18 (భారత శక్తి):
ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కంపెనీలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణకు అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయడం తప్పనిసరని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేయాలన్నారు. గురువారం
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టంపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు.
ఈ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ పది మంది కంటే ఎక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉన్న అన్ని సంస్థలు, కంపెనీలు కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు పూర్తి చేయాలన్నారు. కమిటీ సభ్యుల వివరాలు, ఫోన్ నెంబర్లు, లైంగిక వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్లు ప్రదర్శించాలని ఆదేశించారు. పది మంది కంటే తక్కువ కార్మికులు లేదా ఉద్యోగులు ఉంటే వారిని జిల్లా లేదా మండల నోడల్ యూనిట్లో చేర్చాలన్నారు. ప్రైవేట్ సెక్టార్లకు సంబంధించి సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు అంతర్గత ఫిర్యాదుల కమిటీలను పర్యవేక్షించాలని ఆదేశించారు.
వీటి పర్యవేక్షణకు ప్రతి మండలానికి ఒక నోడల్ అధికారిని నియమించాలని అన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధితురాలు తప్పనిసరిగా తమ సంస్థ లేదా కార్యాలయంలోని ఐసీసీలో ఫిర్యాదు చేయాలని, వివరాలు గోప్యంగా ఉంటాయని అన్నారు. అదే తరుణంలో మహిళలకు మేలు చేసే ఈ చట్టాన్ని దుర్వినియోగం చేయరాదని సూచించారు.
అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ జిల్లా స్థాయి కమిటీకి అనుబంధంగా ఉంటుందని తెలిపారు. ఐసీసీలో పరిష్కారం కాని సమస్యలను జిల్లా కమిటీకి తీసుకురావచ్చని సూచించారు. వేధింపులకు గురైన మహిళ 90 రోజుల్లోగా తన ఫిర్యాదును సమర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే. వెంకటేష్ మాట్లాడుతూ అంతర్గత ఫిర్యాదుల కమిటీ, జిల్లా స్థాయి ఫిర్యాదుల కమిటీ విధులు, బాధ్యతలను వివరించారు. మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంలోని పూర్తి అంశాలపై కార్యక్రమానికి హాజరైన అంతర్గత ఫిర్యాదుల కమిటీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ స్వరూపారాణి, సిడిపిఓ సబిత, లీడ్ బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు, అడిషనల్ డీఎంహెచ్వో సుధా, అడిషనల్ డిఆర్డీవో రవికుమార్, ట్రస్మా చైర్మన్ శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు

## 21 నుంచి బతుకమ్మ సంబరాలు

### 28న అక్కడ గిన్నిస్ రికార్డ్ స్థాయిలో వేడుకలు

హైదరాబాద్ సెప్టెంబర్ 18 (**భారతశక్తి ప్రతినిధి**)బతుకమ్మ సంబురాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 30వ తేదీ వరకు బతుకమ్మ వేడుకలను జరపనుంది. ఈ మేరకు కార్యక్రమాలకు సంబంధించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈనెల 21వ తేదీన వరంగల్ జిల్లా వేయి స్తంభాల గుడిలో వేడుకలను ప్రారంభించి.. 30న హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వద్ద ముగింపు వేడుకలు జరపనున్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. సంస్కృతి, ప్రకృతి, పర్యాటకంతో మమేకమయ్యేలా వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుపుకునేలా ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సంబురాల్లో భాగంగా సాంస్కృతిక కళాసారథుల సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్లకు మంత్రి సూచించారు. హైదరాబాద్‌లో ఎంపిక చేసిన జంక్షన్లు, టూరిజం హోటళ్లు, రైల్వే, బస్ స్టేషన్లు, ఎయిర్ పోర్టులు, యూనివర్శిటీల్లో బతుకమ్మ ప్రతిమలు నెలకొల్పాలని అధికారులకు మంత్రి సూచించారు.
సంబురాల షెడ్యూల్ ఇలా..
–ఈనెల 21న సాయంత్రం వేయి స్తంభాల గుడిలో బతుకమ్మ వేడుకలు ప్రారంభం. అదేరోజు ఉదయం హైదరాబాద్ శివారులో మొక్కలు నాటే కార్యక్రమం.
– 22న హైదరాబాద్ శిల్పారామం. మహబూబ్ నగర్ పిల్లలమర్రి వద్ద బతుకమ్మ వేడుకలు.
– 23న నాగార్జున సాగర్ బుద్ధవనం వద్ద.
– 24న జయశంకర్ జిల్లా కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం ఆవరణంలో, కరీంనగర్ ఐటీ సెంటర్లో.
– 25న భద్రాచలం ఆలయం వద్ద, జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో బతుమకమ్మ వేడుకలు నిర్వహించనున్నారు.
– 25 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ ఉంటుంది.
– 26న నిజామాబాద్ అలీసాగర్ రిజర్వాయర్, అదిలాబాద్, మెదక్ జిల్లాల్లో సంబురాలు జరుగుతాయి. అదేరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ఉదయం సైకిల్ ర్యాలీ ఉంటుంది.
– 27వ తేదీ ఉదయం హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద మహిళల బైక్ ర్యాలీ. సాయంత్రం ఐటీ కారిడార్‌లో బతుకమ్మ కార్నివాల్.
– 28వ తేదీన ఎల్బీ స్టేడియంలో 10వేలకుపైగా మహిళలతో గిన్నీస్ రికార్డ్ సాధించేలా బతుకమ్మ వేడుకలు నిర్వహణ. 50 అడుగుల ఎత్తున బతుకమ్మను అలంకరించనున్నారు.
– 29న పీపుల్స్ ప్లాజాలో బతుకమ్మ పోటీలు. డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో సరస్ ఫెయిర్. అదేవిధంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఆర్‌డబ్ల్యూఏ , హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్ ప్రైజస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు, పోటీలు.
– 30న ట్యాంక్‌బండ్ వద్ద గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్. వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా, జపనీయుల ప్రదర్శన నిర్వహిస్తారు. రాత్రికి సెక్రటేరియట్‌పై 3డీ మ్యాప్ లేజర్ షోతో సంబురాలు ముగుస్తాయి
చూడడానికి రెండు కళ్లు చాలవుఈ సంవత్సరం హైదరాబాద్‌లో ఎల్బీస్టేడియంలో ఈ నెల 28న 50 అడుగుల బతుకమ్మను ఆవిష్కరించనున్నారు. ప్రపంచంలోనే ఇది అతి ఎత్తైన బతుకమ్మగా రూపొందించనున్నారు. ఈ అద్భుతమైన రంగుల రంగుల పుష్పాలతో నిర్మితమై, కళ, ప్రకృతి అనుసంధానాన్ని ప్రదర్శిస్తుంది. ఈ రచన నిర్మాణంలో సాంప్రదాయ రీతులతో సమన్వయం చేసి, అద్భుతమైన దృశ్యాన్ని సృష్టించారు. ఈ 50 అడుగుల బతుకమ్మ కళాత్మక ల్యాండ్‌మార్క్‌గా, సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుంది. దీని డిజైన్ స్థానిక వృక్షజాతులు, బతుకమ్మ సంప్రదాయాల నుండి స్ఫూర్తి పొందింది. ఇది ఈ ఉత్సవానికి ఒక ప్రత్యేక ఆకర్షణను జోడిస్తుంది.



ఎల్బీ స్టేడియంలో జరిగే కార్యక్రమాలు. ఈ భారీ బతుకమ్మ ఆవిష్కరణ హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కళాకారుల సంగీత, నృత్య ప్రదర్శనలు, పూల రచనలపై వర్క్‌షాప్‌లు, బతుకమ్మ చరిత్రను తెలిపే ప్రదర్శనలు ఉంటాయి. మహిళలు అంతా పెద్ద ఎత్తున ఒకచోట చేరి, ఆనందం, సామూహిక భాగస్వామ్యం, సాంస్కృతిక గౌరవాన్ని పెంపొందిస్తుంది.బతుకమ్మ పండుగ విజయవంతం కావడంలో మహిళలు, స్వచ్ఛంద సేవకుల పాత్ర కీలకం. వారు తమ సమయం, నైపుణ్యాలతో కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఉత్సవానికి ఒక ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టిస్తారు. ఈ పండుగ సమాజంలో ఐక్యతను, సామూహిక ఆనందాన్ని తీసుకొస్తుంది. ప్రజలు ఈ సందర్భంలో ఒకచోట చేరి, తమ సంస్కృతిని, వారసత్వాన్ని జరుపుకుంటారు. బతుకమ్మ పండుగ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఉత్సవం వివిధ సంస్కృతులను కలుపుతూ, ప్రకృతి మరియు సమాజం యొక్క సౌందర్యాన్ని జరుపుకుంటుంది.

## అండమాన్ ద్వీపాలలో పరిశుభ్రత కార్యక్రమాలు




హైదరాబాద్, భారత శక్తి ప్రతినిధి, సెప్టెంబర్ 18:
అంతర్జాతీయ తీర పరిశుభ్రత దినోత్సవాన్ని (సెప్టెంబర్ 20, 2025) పురస్కరించుకుని, హైదరాబాద్ లోని భారత జాతీయ సముద్ర సమాచార సేవల కేంద్రం (INCOIS) రెండు ముఖ్యమైన పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తోంది. సముద్ర కాలుష్యం గురించి అవగాహన పెంచడం, సముద్ర పర్యావరణాన్ని పరిరక్షించే అవసరాన్ని తెలియజేయడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యం.
మొదటి పరిశుభ్రత కార్యక్రమం 2025 సెప్టెంబర్ 17న హేవ్‌లాక్ ద్వీపం (స్వరాజ్ ద్వీపం)లో జరుగనుంది. ఇక్కడ %×చీజూ×ూ% శాస్త్రవేత్తలు, స్థానిక స్వచ్ఛంద కార్యకర్తలతో కలిసి లిసముద్రగర్భంలో పేరుకుపోయిన ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను తొలగించి, శుభ్రపరుస్తారు.లి ఈ ప్రయత్నం సముద్ర జీవరాశులు, స్థానిక పర్యావరణ వ్యవస్థలను రక్షించే ప్రయత్నాల్లో అత్యంత కీలకం.



రెండవ తీర పరిశుభ్రత కార్యక్రమాన్ని 2025 సెప్టెంబర్ 20న పోర్ట్ బ్లేయర్‌లో పాండిచ్చేరి విశ్వవిద్యాలయం సహకారంతో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం తీరప్రాంతాలు, సముద్ర తీరం శుభ్రపరచడంపై దృష్టి పెట్టనుంది. ఇందులో INCOIS సిబ్బంది, స్థానిక సంస్థలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొంటారు.
మన సముద్రాలు, తీర ప్రాంతాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవడం ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల లక్ష్యం. కాలుష్యాన్ని తగ్గించడంలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను పోషించాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమాలు చేస్తున్నాయి. ప్రజలు వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఈ ప్రయత్నాల్లో భాగస్వామ్యం కావాలని INCOIS పిలుపునిస్తుంది.
కీలక వివరాలు:
నీటి లోపల పరిశుభ్రత కార్యక్రమం:
తేదీ: 17 సెప్టెంబర్ 2025
ప్రాంతం: హేవ్‌లాక్ ఐలాండ్ (స్వరాజ్ ద్వీప్), అండమాన్ ఐలాండ్స్
తీరప్రాంత పరిశుభ్రత కార్యక్రమం:
తేదీ: 20 సెప్టెంబర్ 2025
ప్రాంతం: పోర్ట్ బ్లెయిర్, అండమాన్ ఐలాండ్స్
ర్వాహకులు: INCOIS, హైదరాబాద్‌బీ పాండిచ్చేరి విశ్వవిద్యాలయం.

## పలు కాలనీలను సందర్శించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

సికింద్రాబాద్ కంటోన్మెంట్.. సెప్టెంబర్ 18 (**భారతశక్తి ప్రతినిధి**)
నిన్న రాత్రి కురిసిన భారీ వర్షానికి కంటోన్మెంట్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పలు కాలనీలను,బస్తీలను ఎమ్మెల్యే శ్రీగణేష్ పరిశీలించి బాధితులకు భరోసా ఇచ్చారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని 150 డివిజన్ అంబేద్కర్ నగర్,వార్డు5 ఏఓసి అపార్ట్మెంట్ రెసిడెన్స్,వాసవి కాలనీ,గృహలక్ష్మి కాలనీ, వార్డు4 లక్ష్మీ నగర్,పికెట్ సుబ్బారావు కాలనీలు వర్షానికి బాగా దెబ్బతిన్నాయి.
కాలం చెల్లిన నాలాల్లో నిన్నటి వర్షానికి మరింత దెబ్బతిన్నాయి,కాలనీలలోని ఇండ్లలోకి,అపార్టు మెంట్ సెల్లార్ లలోకి నీరు చేరి వాహనాలు తెగిపోయాయి, కాలనీ,బస్తీ రోడ్లు గుంతలతో స్వాగతం పలుకుతున్నాయి. ఇసుక,మట్టి రోడ్ల మీద చేరడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ తెలిపారు.



నియోజకవర్గంలో పలు ప్రాంతాలను స్థానిక నాయకులతో కలిసి సందర్శించిన ఎమ్మెల్యే శ్రీగణేష్ తిరుమల గిరి ఎమ్మార్వో బిక్షపతి తో పాటు సిబ్బంది కలిసి దెబ్బతిన్న నాలాలు, రోడ్లను పరిశీలించారు. ఇండ్లలోకి నీరు చేరి ఇబ్బంది పడుతున్న బాధితుల ఇండ్లను కూడా పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారి బాధలను తెలుసుకు న్నారు. పరిస్థితిని సమీక్షించి అధికారులతో మాట్లా డారు. త్వరలోనే పరిస్థితిని బాగు చేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు ఎమ్మెల్యే.

# ఘనంగా నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

కామారెడ్డి జిల్లా, (భారత శక్తి ప్రతినిధి) సెప్టెంబర్18:
భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా, ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలం నుండి ర్యాలీగా ఎల్లారెడ్డి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు.
ఎల్లారెడ్డి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పెద్ద ఎడ్ల నర్సింలు, తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి, ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ చెందిన పలువురు నాయకులు రక్తదానం చేశారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లను పంపిణీ చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐడి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ విమోచన దినోత్సవం ఎందుకు నిర్వహించాలన్న దానిపై ప్రజలకు వివరించనున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఏటా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ నిర్వహిస్తుంది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సెప్టంబరు 17వ తేదీని విలీనం దినంగా నిర్వహించేది. అయితే బీజేపీ మాత్రం విమోచన దినోత్సవంగానే నిర్వహించాలని నిర్ణయించింది. 1948లో హైదరాబాద్ సంస్థానం ఇండియన్ యూనియన్ లో విలీనం అయింది. విలీనం అయిన సెప్టెంబర్ దినోత్సవాన్ని విమోచన దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1947 ఆగస్టు పదిహేనో తేదీన దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం మాత్రం భారత యూనియన్ లో విలీనం కావడానికి పదమూడు నెలల సమయం పట్టింది. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ సంస్థానాన్ని విలీనం చేయడంలో కీలక భూమిక పోషించారని బీజేపీ గుర్తు చేస్తూ ఏటా సెప్టంబరు 17న విమోచన దినోత్సవంగా నిర్వహిస్తుంది, అని అన్నారు. ఈ కార్యక్రమంలో, నీలం చిన్న రాజులు, రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్, బాణాల లక్ష్మారెడ్డి, మర్రి బాలకిషన్, బాపురెడ్డి, బత్తిని దేవేందర్, హైమా రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ లింగారావు, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటి రాజేష్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, మాజీ ఎంపీపీ నక్క



గంగాధర్, మాజీ అధ్యక్షులు కుచులకంటి సతీష్, ఎస్.ఎన్ రెడ్డి, సీనియర్ నాయకులు ప్యాలాల రాములు, శ్రీనివాస్ మహిళా మోర్చా అధ్యక్షురాలు సుజాత, హారిక, రజిత ప్రధాన కార్యదర్శులు కుచులకంటి, శంకర్, శ్రీను, పంతుల మహేందర్, జక్కుల అశోక్ ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్, అల్లం పండరి, సాయిలు, కార్యదర్శి బంజపల్లి శివ, మామిడి రమేష్, జనుముల, పోచయ్య కోశాధికారి గజానంద్ యువ నాయకులు హరికృష్ణ, జంగశివ వివిధ మండలాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆస్తిని బదులాయింపు నిబంధనలనుపాటించాలి



జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 18 (భారత శక్తి) : తల్లి దండ్రులు, వయో వృద్దులు తమ పిల్లలకు, ఆస్తులను బదులాయింపు సమయంలో వారి మౌలికఅవసరాలు, సౌకర్యాలు తీర్చే నిమిత్తము ఆస్తిని కానుకుగా లేక, ఏవిధంగా నైనా ఆస్తిని బదలాయించి నపుడు, మౌలిక అవసరాలు,సౌకర్యాలు తీర్చాలి అనే నిబంధనను రిజిస్ట్రేషన్ డాక్యూ మెంటులో తప్పకపొందపరిచేల తల్లిదండ్రులు వృద్ధులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్,నిర్వహణ సంక్షేమం, ములుగు రెవెన్యూ డివిజనల్ అధికారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ పిల్లలు,ఈ నిబంధనలను (వయోవృద్దుని అవసరాలు, సౌకర్యాలు ) తీర్చుడములోవిఫలం ఐతే ఆ వయోవృద్దుని కోరిక మేరకు ట్రిబ్యునల్ (రెవిన్యూ డివిజనల్ అధికారి ) ఆస్తి బదలాయింపుమోసం , ఒత్తిడి వలన జరిగినట్లుగా భావించి బదలాయింపును తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం - 2007, సెక్షన్ 23 ప్రకారం రద్దు చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు.

# నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి




కరీంనగర్, సెప్టంబర్ 18(భారత శక్తి):సైబర్ క్రైమ్ డిఎస్పి కోత్వాల్ రమేష్ సూచనల మేరకు,కరీంనగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం సైబర్ క్రైమ్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ అనిల్ మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపక బృందానికి వివిధ సైబర్ మోసాలపైవిపులమైన అవగాహన కల్పించారు.APK File ద్వారా జరిగే మోసాలుPhishing Messages, LinksPart-time Job ScamsInvestment FraudsSocial Media FraudsDigital ArrestTrading Frauds ఉంటాయన్నారు.
సైబర్ నేరాలు రోజురోజుకీ పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, తాము మాత్రమే కాకుండా ఇతరులను కూడా అవగాహన పరచాలని సూచించారు. ఈ సదస్సులో 300 కు పైగా విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల విద్యార్థులు, కళాశాల బృందం సంతోషం వ్యక్తం చేయడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలోపోలీసులు సంజీవ్, అరుణ్, మాధవి, రవి, వసీం అక్రమ్ పాల్గొన్నారు. సైబర్మోసాలకు గురైతే వెంటనే 1930 నంబర్కు కాల్ చేయవచ్చని లేదా www.cyber-crime.gov.in వెబ్సైట్లో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా మీ ప్రాంతం లేదా విద్యాసంస్థలో సైబర్ అవగాహన కార్యక్రమం కావాలనుకుంటే సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్, కరీంనగర్ కు నేరుగా సంప్రదించవచ్చని లేదా o91 87126 65866 నంబర్కు కాల్ చేయవచ్చని సూచించారు.

# అల్ఫోర్స్ టైనీ టాట్స్ బతుకమ్మ సంబరాలు



కరీంనగర్, సెప్టెంబర్ 18(భారత శక్తి):
పండుగ వాతావరణం సమాజంలో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో తెలంగాణ కళావైభవాన్ని చాటి చెప్పే బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంబరాలను చైర్మన్ జ్యోతి ప్రజ్వలన చేసి దుర్గ మాత చిత్రపటానికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్తుందని, సమాజంలో ఆనంద ఉత్సవాలకు బీజం వేస్తుందని తెలిపారు. ఈ పండుగకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకత ఉన్నదని, ఈ పండుగ దేశ విదేశాల్లో రెట్టింపు ఉత్సాహంతో నిర్వహించుకోవడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. పండగ పల్లె వాతావరణం కళ్లకు కట్టే విధంగా కళకు నిదర్శనమని అభివర్ణించారు. బతుకమ్మ పండుగ అనగానే అందరికీ గుర్తుకొచ్చేది పల్లె పాటలు, కోలాటాలని తెలిపారు. నేటి కాలంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ బతుకమ్మ ఉత్సవాలు యొక్క వైభవం తరగకపోవడం పండుగ గొప్పతనమని అని చెప్పారు ఇంటి ఆడబిడ్డగా కొలిచే బతుకమ్మను వాడ వాడలా, పల్లెల్లో, పట్టణాల్లో, నగరాల్లో, మహానగరాల్లో మహిళలందరూ సమూహంగా ఏర్పడి దేదిప్యమానంగా బతుకమ్మ దీవెనలు వెల్లివిరిసే విధంగా అమ్మవారి యొక్క ఆశీస్సులు పొందాలని ఆశయంతో బతుకమ్మ ఉత్సవాలను చాలా వైబోపేతంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. వేడుకలలో భాగంగా చిన్నారులు ఆడిన బతుకమ్మ విధానం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ రూపాలలో బతుకమ్మలను తయారు చేసి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన రెండవ భారతీయ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్

**-సునీతా విలియమ్స్ ను పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించిన భారత్**
**-నేడు ఆమె జన్మదినం**

( పెండ్యాల రామ్ కుమార్, మంథని ) **(భారతశక్తి ప్రతినిధి**
కొలంబియా విపత్తులో మరణించిన కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన రెండవ భారతీయ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్, సునీతా లిన్ విలియమ్స్ ను సునీతా పాండ్య అని కూడా పిలుస్తారు.ఆమే యునైటెడ్ స్టేట్స్ నావికాదళ అధికారిణిగా, నాసా వ్యోమగామిగా. అంతర్జాతీయ అంతరిక్ష స్టేషను నిర్వహించిన సాహసయాత్ర 14కు సభ్యురాలిగా చేసింది ఆ తర్వాత, ఆమె సాహసయాత్ర 15లో చేరింది. 1983లో విలియమ్స్ మేరీల్యాండ్లోని అన్నాపోలిస్లోని యు.ఎస్. నావల్ అకాడమీలో ప్రవేశించింది. ఆమె 1987లో నావల్ ఏవియేషన్ ట్రైనింగ్ కమాండ్ వద్ద ఏవియేటర్ శిక్షణ పొంది తరువాత జూలై 1989లో ఆమె యుద్ధ హెలికాప్టర్ శిక్షణను పూర్తిచేసింది. పెర్షియన్ గల్ఫ్ యుద్ధానికి సన్నాహక కార్యక్రమాలలో, ఇరాక్లోని కుర్దిష్ ప్రాంతాలపై నో ఫ్లై జోన్ల స్థాపనలో, అలాగే 1992లో మయామిలో ఆండ్రూ హరికేన్ సమయంలో సహాయక కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నది. ఆమె మరో నాసా వ్యోమగామి బారీ విల్మోర్ తో కలిసి అంతరిక్ష కేంద్రంలోకి 2024 జూన్ 5న కేవలం 10 రోజుల మిషన్లో భాగంగా ఈ రోదసీ యాత్రను చేపట్టారు. జూన్ 14వ తేదీన వీరిద్దరూ భూమికి తిరుగుపయనం కావాల్సి ఉండగా, స్టార్లైనర్ వ్యోమనౌకలో హీలియం లీకేజీ కారణంగా టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎదురయ్యాయి. దీంతో వీరి ప్రయాణం వాయిదా పడింది. ఆ తర్వాత జూన్ 26న ఖరారు చేస్తూ నాసా ప్రకటించింది. మళ్ళీ మరోసారి వాయిదా పడింది. చివరికి సెప్టెంబరు 7న సునీతా విలియమ్స్, బారీ ఇ విల్మోర్ లేకుండానే బోయింగ్ భూమి మీదకు వచ్చేసింది. వారు 9 నెలల నిరీక్షణ తరువాత అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి 2025 మార్చి 19న సురక్షితంగా భూమిపైకి చేరుకున్నారు.జనవరి 2025 నాటికి, సునీతా విలియమ్స్ మొత్తం 62 గంటల 6 నిమిషాల పాటు తొమ్మిది స్పేస్వాక్స్ చేసింది, దీంతో ఆమె మహిళల్లో నంబర్ వన్ స్థానంలో, అత్యంత అనుభవజ్ఞులైన స్పేస్వాకర్ల జాబితాలో నాల్గవ స్థానంలో నిలిచింది.సునీత అమెరికాలోని ఒహాయో రాష్ట్రంలో 19 సెప్టెంబర్ 1965లో జన్మించింది. తండ్రి దీపక్ పాండ్య భారతదేశంలోని గుజరాత్ రాష్ట్రానికి చెందినవాడు. తల్లి బోనీ జలోకర్ స్లోవేకియా దేశస్తురాలు. వీరికి ఉన్న ముగ్గురు సంతానంలో సునీత చివరిది. ఆమె అమెరికాలోని నవల్ అకాడెమిలో ఫిజిక్స్ డిగ్రీ, ఫ్లోరిడా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్ మేనేజ్మెంట్ లో మాస్టర్స్ పూర్తి చేసింది.తండ్రి సూచనతో నౌకాదళంలో బేసిక్ డైవింగ్ ఆఫీసర్ గా చేరింది. నేవల్ ఏవియేటర్ గా హెలికాప్టర్ కంబాట్ సపోర్ట్ స్క్వాడ్రన్3 నేతృత్వంలో యుద్ధ విమానాలు నడపడంలో శిక్షణ తీసుకుంది.విలియమ్స్ టెక్సాస్లో ఫెడరల్ మార్షల్ అయిన మైఖేల్ జె. విలియమ్స్ను వివాహం చేసుకున్నారు. ఇద్దరూ వారి కెరీర్ ప్రారంభంలో హెలికాప్టర్లను నడిపారు. సునీత విలియమ్స్ హిందూ మతాన్ని ఆచరిస్తున్నారు. డిసెంబర్ 2006లో ఆమె భగవద్గీత ప్రతిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి తీసుకెళ్లింది. జూలై 2012లో ఆమె ఓం గుర్తును మరియు ఉపనిషత్తుల ప్రతిని తీసుకుంది.30 సంవత్సరాల వృత్తిలో వివిధ ఎయిర్ క్రాఫ్ట్ లపై 2770 విమాన ( ఫ్లైట్ అవర్స్) గంటల



అనుభవం గడించింది..నాసా ఆమెను వ్యోమగామిగా ఎంపిక చేసింది. 1998లో అంతరిక్ష యానం లో శిక్షణ తీసుకుంది. కల్పన చావ్లా తరువాత అంతరిక్షం లోకి వెళ్ళిన రెండవ మహిళ ఈమె. తొలి పర్యటన డిసెంబరు 2006 నుండి జూన్ 2007 వరకు జరిగింది. రెండోసారి 2012లో నాలుగు నెలల పాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో గడిపింది. అంతరిక్షం లో గడిపిన 322 రోజులలో ఒక రోజు కూడా వ్యాయామం మానలేదు. అంతరిక్ష మొదటి ప్రయాణం లో ఆరు నెలలు సౌర ఫలకాలను అమర్చడం, ప్రయోగాలకు అనువుగా ఆ కేంద్రాన్ని మరమ్మత్తులు చేయడం వంటివి చేసింది. రెండవ సారి ఆర్బిటింగ్ ప్రయోగశాల పై పరిశోధనలు జరిపింది.సునీత సముద్ర గర్భంలోనూ పరిశోధనలు చేపట్టింది. అమెరికాలోని ఫ్లోరిడాకు దగ్గరలో కీలర్గో అనే ప్రాంతంలో 9 రోజుల పాటు జరిగే అన్వేషణలో సముద్ర గర్భంలో మానవ అవాసానికి వీలయ్యే పరిస్థితులను పరిశోధించే "నాసా ఎక్స్ట్రీమ్ ఎన్విరాన్మెంట్ మిషన్ ఆపరేషన్స్" బృందం తో కలిసి పని చేసింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఎనిమిది రోజుల మిషన్ కోసం బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో చేరుకున్నారు. దానిలో తలెత్తిన సమస్యల కారణంగా తొమ్మిది నెలల అక్కడే ఉన్నారు. వ్యోమగాములు సురక్షితంగా తిరిగి రావడానికి నాసా, స్పేస్ఎక్స్ సహకారంతో 2025 మార్చి 15న క్రూ-10 మిషన్ను ప్రారంభించింది. వారు 286 రోజుల అంతరిక్ష ప్రయాణం తర్వాత 2025 మార్చి 18న భూమికి తిరిగి క్షేమంగా వచ్చారు.2008లో భారత ప్రభుత్వం పద్మ భూషణ్ పురస్కారాన్ని ప్రకటించి గౌరవించింది. అంతరిక్షం నుండి భారతదేశం ఎలా ఉంది అనే ఈ ప్రశ్నకు నాడు భారత వ్యోమగామి రాకేష్ శర్మ ప్రముఖ కవి ముహమ్మద్ ఇక్బాల్ రాసిన 'సారే జహాన్ సే అచ్చా' అంటూ సమాధానం చెప్పారు. నాలుగు దశాబ్దాల తర్వాత ఇదే ప్రశ్నకు భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుంచి అద్భుతమైన హిమాలయాలను చూసిన సంగతిని ఆమె గుర్తుచేసుకున్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ మాతృభారతి సమావేశం



కరీంనగర్, సెప్టెంబర్ 18 (భారత శక్తి):
శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మాతృ మూర్తులచే మాతృభారతి సమావేశం గురువారం నిర్వహించారు.దేశాభివృద్ధిలో భాగంగా మహిళలను సర్వతోముఖభివృద్ధి చేయడానికి పర్యావరణం పై, కుటుంబ విలువలు, కలిసి మెలిసి పని చేయడం పౌరుల యొక్క విధులను ఆచరించే విధంగా మాతృ మండలి ఏర్పాట్లో భాగంగా మాతృ భారతి కమిటీని మాతృ మూర్తులచే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మాతృభారతిలో 43 మంది మహిళలు పాల్గొన్నారు. సమాజం లో మార్పు కోసం మేమంతా ప్రయత్నిస్తామన్నారు. ఇందులో భాగంగా కరినగర్ విభాగ్ మాతృ భారతి సంయోజకులు సాంబ శివరావు, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, కాటం రవీందర్ మార్గదర్శం చేశారూ. ఈ కార్యక్రమంలో ప్రధాన చార్యులు సముద్రాల రాజమౌళి, కోల అన్నారెడ్డి, డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ, రాపర్తి శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, కొత్తూరి ముకుందం, గోలి పూర్ణ చందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆది జన్మదిన సందర్భంగా వృద్ధులకు ఆహార ప్యాకెట్ల పంపిణీ

వేములవాడ సెప్టెంబర్18 (భారత శక్తి) : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన సందర్భంగా గురువారం రాజన్న సిరిసిల్ల



పద్మా నగర్ లోని వృద్ధాశ్రమంలో వేములవాడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, యూట్యూబ్ ఫేమ్ సోహెల్ ఖాన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు తినిపించి, సంబరాలు జరుపుకొని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు,ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సోహెల్ ఖాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ పట్టణంతోపాటు నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న మా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిత్యం అహర్నిశలు పనిచేస్తూ, ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తూ, పలు అభివృద్ధి పనులు చేస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఏ ప్రాంతంలోనైనా ప్రజలకు సమస్య ఉన్నదంటే వెంటనే స్పందించి తాను అనారోగ్యంగా ఉన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ తనను నమ్ముకున్న ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.తన రాజకీయ జీవితమంతా ప్రజలకే అంకితం చేసే విధంగా పనులు చేస్తున్నా మా జన నాయకుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేదరి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

## వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్

ఉమ్మడి వరంగల్ బ్యూరో,(భారత శక్తి)సెప్టెంబర్18:
మేదరి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు.
వరంగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ముఖ్యఅతిధిగా పాల్గొని నాన్నపనేని నరేందర్ మాట్లాడు తూ కుల వృత్తుల పై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. అనంతరం ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా వరంగల్ లో రుద్రమదేవి సర్కిల్ ప్రాంతంలో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా వరంగల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మేదరి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కులవృత్తి అయిన వెదురు తో జీవనోపాధి పొందిన కుటుంబాలు నేడు కనుమరుగయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది అన్నారు. దేశం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో వెదురు తో తయారుచేసిన వస్తువుల వాడకం తగ్గిపోయి ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయిందని తద్వారా కులవృత్తిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పూట గడవక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం మాయంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వెదురుతూ తయారుచేసిన వస్తువులనే వాడే విధంగా మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేదరి కులస్తులందరూ తమ హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ అంతరించిపోతున్న



మేదరి కులస్తుల సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వములోనైనా మేదరి కులస్తులందరినీ ఆదుకుని తమ జీవనోపాధి అయిన వెదురును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని, సంఘం సమావేశాలు నిర్వహించుకోవడానికి శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. పావలా వడ్డీ రుణాలు మంజూరు చేసి చేతి వృత్తులు కొనసాగిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచాలని తమ డిమాండ్లలో వ్యక్తపరిచారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు బహిరంగ సమావేశానికి హాజరు కావాలని ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దీ కొండ ఉపేందర్, కోశాధికారి నీలం రవికుమార్, ప్రధాన కార్యదర్శి ప్రతాపగిరి బిక్షపతి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ జిల్లా విలాసాగర్ గ్రామాన్ని దిగ్బంధం చేసిన పోలీసులు...

### తనిఖీలతో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 30 ట్రాక్టర్ల సీజ్

జమ్మికుంట సెప్టెంబర్ 18(భారత శక్తి):
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాన్ని పోలీసులు అష్టదిగ్బంధనం చేశారు. తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలతో ప్రజల్ని భయాందోళన చేశారు. ఏసిపి మాధవి ఆధ్వర్యంలో స్పెషల్ ప్రొటెక్షన్ పోలీసులు, సివిల్ పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. భారీగా మోహరించిన పోలీసులతో ఏమవుతుందోనని గ్రామస్తులు భయాందోళన చెందారు. ఇంటింటా సోదాలు నిర్వహించచన పోలీసులు అనుమానితుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 30 ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎవరిపై అనుమానం వస్తే పోలీసులకు సమాచారం అందజేయాలని ఏ సి పి మాధవి కోరారు.
========================

## మార్వాడీ హటావో కు వ్యతిరేకం

కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 18(భారత శక్తి):
మాజీ యమ్.యల్.ఏ మైనంపల్లి హనుమంత్ రావు మీడియాతో మాట్లాడారు. మనమంతా భారతీయులం. భారతీయులంతా ఎక్కడైనా జీవించవచ్చు. మార్వాడీ హటావో నినాదానికి నేను వ్యతిరేకం. ఇది ఏ రాజకీయ పార్టీకి సంభదం లేదు....అందరికి ఒక్కటే రాజ్యాంగం...అందరికీ ఒక్కటే పాస్ పోర్ట్. విదేశాలలో మన భారతీయులు ఎన్నో ఉన్నత పదవులు నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాదు మినీ ఇండియా. వివిధ రాష్ట్రాలలో మన తెలంగాణ వారు స్థిర నివాస ఏర్పచుకొన్నారు. ఈ భీజం పెరిగి పెద్దదైతే మనమే నష్ట పోతాము.. అభివృద్ధి కుంటు పడుతుంది. కులాల వారిగా మతాల వారిగా విడిపోతే నష్టపోయేది మనమే. నీవు నేను కలిస్తే మనం. మనం మనం కలిస్తే జనం. ఎక్కడో జరిగిన పొరపాటు ఇక్కడ రుద్దడం సరికాదు,,,,తప్పు చేసిన వారు శిక్షార్హులు....అందరు కలసి సమైక్యంగా కలిసి ఉందామని పిలుపునిచ్చారు.
==============================

## బాగ్ లింగంపల్లిలో వర్షం కష్టాలు



హైదరాబాద్ సెప్టెంబర్ 18(భారత శక్తి):
కుండపోత వర్షంతో ముషీరాబాద్ నియోజకవర్గం, రాంనగర్ డివిజన్, బాగ్ లింగంపల్లి లోని బృందావన్ కాలనీ వాసులు నడుము లోటు వర్షపు నీటి ప్రవాహంతో నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని, సంబంధిత జిహెచ్ఎంసి, హైడ్రా, రెవిన్యూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడంతో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ శ్ రామానుజ రెడ్డి బృందావన్ కాలనీ లో పర్యటించి కాలనీ వాసులతో వారి సమస్య గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.
గతం వరం రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పరిసర ప్రాంతాలలోని వర్షపు నీరు బృందావన్ కాలనీ లోని సెంట్ గాబ్రియేల్ ఉన్నత పాఠశాల వీధిలోకి ప్రవహించి ఇండ్లల్లో నడుములోతు వర్షపు నీటిలో నివాసితులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, కాలనీ లో పాఠశాల ఎదురుగా ఉన్న పోచమ్మ దేవస్థానంతో బాటు, తమ ఇండ్లలోని నిత్యావసర సరుకులు సైతం వర్షపు నీటిలో మునిగిపోయాయని, తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపించాలని కాలనీ వాసులు జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కి తమ గోడు వెల్లబోసుకోవడం జరిగింది. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రామానుజ రెడ్డి ఈ సమస్యను పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది.
============================

## రోడ్ల కోసం నిరసన

కొమురం భీం సెప్టెంబర్ 18(భారత శక్తి):
కొమురం భీం పోరాట గడ్డ అయిన ఆసిఫాబాద్ జిల్లా లో చాలా గ్రామాలకు రోడ్డు, వంతెన సౌకర్యాలు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసిఫాబాద్ మండలం వాడిగొంది గ్రామానికి వెళ్లేందుకు వాగును దాటాల్సిన దుస్థితి నెలకొంది. దశాబ్దాలుగా సౌకర్యాలు లేక అనేక కష్టాలు పడుతున్నామని అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. ఆరోగ్యం క్షీణించినా వాగు దాటలేక నాటు వైద్యంపై ఆధారపడుతున్నామని, ప్రభుత్వం స్పందించి రోడ్డు, వంతెన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

============================

## మంథనిలో సిబిఐ అధికారులు

పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 18(భారత శక్తి):
మంథని మండలం గుంజపడుగు గ్రామానికి సిబిఐ అధికారులు వచ్చారు. గట్టు వామన్ రావు నాగమణి దంపతుల హత్య కేసును సీబీఐకి సుప్రీంకోర్టు అప్పగించిన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాలతో సిబిఐ అధికారలు ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టారు. వామన్ రావు తండ్రీ గట్టు కిషన్ రావు ఇంటికి చేరుకున్న సిబిఐ అధికారులు అయనతో మాట్లాడారు. ముగ్గురు సిబిఐ అధికారుల వెంట గోదావరిఖని ఏసిపి మడత రమేష్ వున్నారు.
==================================చీచీచీ

## భారీ వర్షాలతో జన జీవనం ఆస్తవ్యస్తం

ఆదిలాబాద్ సెప్టెంబర్ 18(భారత శక్తి):
అదిలాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాల తో జన జీవనం అస్తవ్యస్తమవుతుంది. వాగులు దాటేందుకు పడరానికష్టాలు పడుతున్నారు .. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం మత్తడిగూడ కు వెళ్లేందుకు వాగును దాటాలంటే సాహసమే చేయాలి.. గ్రామానికి చెందిన ఓ మహిళ మృతి చెందడంతో ఆ గ్రామానికి వెళ్లేందుకు వచ్చిన బంధువులు వాగు దాటడానికి



నానాయాతన పడ్డారు.. మత్తడి గూడ గ్రామంలో కుమ్ర పారుబాయి (45) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె అంత్యక్రియలకు బంధువులు గ్రామానికి వెళ్ళగా భారీ వర్షం కురవడంతో ఆ గ్రామ సమీపంలోని వాగు ఉధృతంగా ప్రవహించడం కారణంగా వర్షంలో గ్రామస్తులు ఒకరినొకరు పట్టుకొని వాగు దాటుతూ ఇబ్బందులు పడుతూ అంత్యక్రియల్లో పాల్గొన్నారు..

# గ్రామంలో ఇరుక్కున్న ఉపాధ్యాయులు

కొమురం భీం ఆసిఫాబాద్కొమురం భీం జిల్లా:సెప్టెంబర్ 18(భారత శక్తి):
వారంతా గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలల్లో విధులు నిర్వహించే ఉపాధ్యాయులు..రోజు వారి లాగే పాఠశాలకు వెళ్ళి డ్యూటీ ముగించుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఆ గ్రామ వాగు ఒక్క సారిగా ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గంటల తరబడి నిరీక్షించిన ప్రవాహం తగ్గకపోవడంతో వాగును దాటలేక రాత్రంతా పాఠశాలలోనే బస చేసిన సంఘటన ఆసిఫాబాద్ మండలం వాడిగొంది(ఎన్), చెల్కగూడ లో చోటు చేసుకుంది... ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఆసిఫాబాద్ మండలంలోని వాడిగొంది(ఎన్),చెల్కగూడ వాగు ఉధృతంగా పొంగి ప్రవహిస్తుండడంతో ఆ గ్రామ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు స్వాతి,సుమలత,నైతం హరిప్రకాశ్, కుర్సెంగా జాలింషా నిన్న సాయంత్రం విధులు ముగిసిన అనంతరం ఆసిఫాబాద్ కు పయనమయ్యారు..ఈ క్రమంలో వాగులో ప్రవాహం ఎక్కువ ఉండటంతో గంటల తరబడి నిరీక్షించి చేసేదేమీ లేక తిరిగి పాఠశాలకు చేరుకున్నారు..గ్రామస్థులు సౌకర్యం కల్పించడంతో పాఠశాలలోనే బస చేశారు..అయితే గురువారం ఉదయం 11గంటల వరకు పాఠశాలలోనే బస



చేసిన అనంతరం వారిని గ్రామస్థులు సురక్షితంగా వాగు దాటించారు.. వాగు ప్రవాహం కాస్త తగ్గడంతో నడుం లోతు నీటి నుంచి స్వాతి, సుమలత ఇద్దరు టీచర్లను గ్రామస్థులు వాగు దాటించారు. ప్రతి రోజు సాహసం చేసి వాగు దాటి వాడిగొంది విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. వారిని గ్రామస్థులు సాహస టీచర్లుగా పిలుస్తున్నారు..

## విజయవాడ ఉత్సవ్ గొల్లపూడి ఎక్స్ -పో లో ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు

విజయవాడ సెప్టెంబర్ 18(భారత శక్తి):
ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు పై విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు మీడియా తో మాట్లాడారు.
ఎడ్యుకేషన్ పెవిలియన్ గురించి విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు అనిల్ సుంకర, అరసవిల్లి అరవింద్ తరుపున ఎక్సెల్లా డైరెక్టర్ గొల్లా శేఖర్, ఎడ్యుకేషన్ కమిటీ సభ్యులు ఎ.వో ఎస్.కె.పి.వి.వి హైస్కూల్ కమిటీ డాక్టర్ వి.నారాయణ రావు, కె.బి.ఎన్ కాలేజీ సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు వివరాలు తెలిపారు.
×విజయవాడలో గత పన్నెండేళ్లుగా ఎగ్జిబిషన్ నిర్వహించటం లేదు. దసరా ఉత్సవాల సందర్భంగా గొల్లపూడి లో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నాము. ఈ ఎగ్జిబిషన్ లో విద్యార్థుల కోసం ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు చేస్తున్నాం. × ఏ దేశంలో ఎలాంటి కోర్సులు అందిస్తున్నారనే సమాచారం విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఎడ్యుకేషన్ పెవిలియన్ ఏర్పాటు చేసాం. ఎడ్యుకేషన్ పెవిలియన్ లో ఎడ్యుకేషన్ స్టాల్స్ వుంటాయి. ఈ ఎడ్యుకేషన్ పెవిలియన్ కి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల యూకే డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ ముఖ్యఅతిథిగా రానున్నారు. ఎడ్యుకేషన్ పెవిలియన్ లో దేశ విదేశాలకు చెందిన ప్రముఖ యూనివర్శిటీలు పాల్గొంటాయి ×పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా ఈ ఎక్స్ పో వుంటుంది.
×విద్యార్థులు , తల్లిదండ్రులకు గొల్లపూడి ఎక్స్ పో లో నిర్వహించే ఎడ్యుకేషనల్ పెవిలియన్ మంచి సదావకాశం. ఈ ఎడ్యుకేషనల్ పెవిలియన్ కి హాజరైతే విద్యార్థులు వారి భవిష్యత్తుకి సంబంధించి మంచి నిర్ణయం తీసుకొనే వీలు ఉంటుంది. ×విజయవాడ ఉత్సవ్ కార్యక్రమానికి విజయవాడ, చుట్టుపక్కల ఉన్న ఇంజనీరింగ్ కాలేజ్ లకు ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు.

## నలంద విద్యా సంస్థలో డిజిపి డాక్టర్ జితేందర్ స్ఫూర్తిదాయక ఉపన్యాసనీ"

హైదరాబాద్ సెప్టెంబర్ 18 **(భారతశక్తి ప్రతినిధి)**
డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్, వెంగళరావు నగర్‌లోని నలంద విద్యాసంస్థల లో నిర్వహించిన విద్యార్థుల తో ముఖాముఖి కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ గారు మాట్లాడుతూ క్రమశిక్షణ, నైతిక నాయకత్వం మరియు ప్రజా సేవ పట్ల నిబద్ధతతో పని చేసే ఉత్తమ పౌర లు గా ఎదగాలన్నారు. జ్ఞానం, విలువలు మరియు ద్వారా మార్గనిర్దేశం చేయబడిన నాయకుల తరాన్ని మన విద్యా సంస్థలు మన దేశానికి అందించాలన్నారు.
విద్యార్థులు, విద్యారంగంలో రాణించడమే కాకుండా, విలువలు మరియు వ్యక్తిత్వంతో ఎదగాలన్నారు. విద్య అనేది జ్ఞానాన్ని సంపాదించడం గురించి మాత్రమే కాదు, స్వీయ-క్రమశిక్షణ, తెలివితేటలు మరియు నైతిక విలువలతో వ్యక్తిత్వాన్ని రూపొందించడం గురించి కూడా. విద్యార్థులు తమ అంతర్గత బలాలను పెంపొందించుకోవాలని మరియు వారి నైతిక సామర్థ్యాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. జీవితంలో సరైన లక్ష్యం ను ఎంపిక చేసుకుని క్రమశిక్షణ తో విద్యా ను అభ్యసించ లన్నారు,



మీలో ప్రతి ఒక్కరూ హనుమంతుడిలాగే మీలో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటారు. హనుమంతుడు తన అపారమైన శక్తిని తనకు గుర్తు చేసే వరకు గ్రహించలేదు. అదేవిధంగా, చాలా సార్లు మీలో దాగి ఉన్న అసాధారణ ప్రతిభ, ధైర్యం మరియు జ్ఞానం గురించి మీకు తెలియకపోవచ్చు. మేధస్సు వలనే అమెరికా లో మన భారతీయ లు జనాభా 2 శాతం కానీ అమెరికా జిడిపి కి 8 శాతం అందిస్తున్నారు.మన పనిని మనమే మూల్యాంకన చేసుకోవాలని, దేశ వ్యాప్తంగా పోలీసులు పని తీరు పట్ల నిర్వహించిన నివేదిక లో తెలంగాణ పోలీసుల దేశంలో మొదటి స్థానములో నిలిచింది.

## భద్రాద్రి జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

### పాల్గొన్న టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

కొత్తగూడెం సెప్టెంబర్ 18(భారత శక్తి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విస్తృతంగా పర్యటించారు. కలెక్టరేట్లో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. 1948 సెప్టెంబర్ 17న నిరంకుశ పాలన నుండి ప్రజా పాలనకు అంకురార్పణ జరిగిందని గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు.
అనంతరం ములకలపల్లిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ను, ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ, తెల్లం. వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు,ఐటీడీఏ పీవో రాహుల్ తో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కలిసి సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి, వారి ఆరోగ్య సంరక్షణపై సమీక్షించారు.
విద్యార్థుల కోసం డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచినట్లు తెలిపారు. 'స్వస్థ నారీ, సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు హెల్త్ కార్డులు ఇస్తారని, ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

# అవన్నీ పూకార్లే రాజ్ గోపాల్ రెడ్డి

నల్గొండ ఎప్టెంబర్ 18 **(భారతశక్తి ప్రతినిధి)**
తనపై మీడియాలో, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు వార్తలను పుకార్లను ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కొన్ని చానల్లో సోషల్ మీడియాలో నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బ తినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్ ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను. నాకు మంత్రి పదవి రానందుకు రేవంత్ రెడ్డి గారి పైన, ప్రభుత్వం పైన నేను అనని మాటలను అన్నట్టు తప్పుడు కథనాలను సృష్టించి అబద్దాలను ప్రచారం చేస్తున్నారు.
నా పైన వచ్చే తప్పుడు వార్తలను అబద్దాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.
కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఒకసారి ఎంపీగా ఒకసారి ఎమ్మెల్సీగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నాకు కాంగ్రెస్ పార్టీ అన్న సోనియా గాంధీ, అన్న రాహుల్ గాంధీ గారు అన్నా ఎంతో అభిమానమని అన్నారు. మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం . నేను రాజీనామా చేస్తున్నానని, పార్టీ



మారుతున్నానని, పార్టీ పెడుతున్నానని తప్పుడు వార్తలు రాస్తున్నారు. కొందరు గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికి సోషల్ మీడియా ద్వారా అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారు . దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి. కాంగ్రెస్ పార్టీ శ్రేయస్సు దృష్ట్యా, కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కొన్ని సందర్భాలలో అంతర్గతంగా బహిర్గతంగా ఈ విధంగా చేస్తే బాగుంటుంది అని కొన్ని వేదికల్లో చెప్పడం జరిగింది. ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ విషయంలో కొంతమంది అనుకూలంగా మార్చుకున్నారని అనుమానాలు ఉన్నాయి. భూ నిర్వాసితుల విషయంలో కూడా తగిన పరిహారం ఇచ్చి న్యాయం చేస్తే బాగుంటుంది అని నా అభిప్రాయం చెప్పాను. ఈరోజు కూడా నేను గుంటూరు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలవడానికి వెళ_న్నాడని పుకార్లు సృష్టిస్తున్నారు. నేను గుంటూరు వెళ తున్నాను అంటే మా నియోజకవర్గంలో నుంచి కూడా కొంతమంది నాయకులు నాతో వస్తా అన్నారు. నేను మా నాయకులు కలిసి గుంటూరులో ప్రవేట్ కార్యక్రమంలో పాల్గొన్న తర్వాత అటు నుండి విజయవాడ వెళ్లి అమ్మవారి దర్శనం చేసుకొని వద్దామని వెళ్తున్నాం. దానికి నేను జగన్ ని కలవడానికి వెళ్తున్నానని దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.నా రాజకీయం గురించి నా భవిష్యత్తు గురించి నేను మీడియా సమావేశం పెట్టి చెబుతాను తప్ప అప్పటివరకు ఈ దుష్ప్రచారాలను నమ్మకండని తెలంగాణ సమాజాన్ని కోరుతున్నని అన్నారు. ..

# కిషోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలి

సిద్దిపేట సెప్టెంబర్ 18(భారత శక్తి):14 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు వయసు గల కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చెయ్యాలని కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.గురువారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పాఠశాల ఇంటర్మీడియట్, లేబర్, ఇండస్ట్రీస్, మెడికల్ మరియు హెల్త్, శిశు సంక్షేమ శాఖ మరియు సంబందిత ఇతర శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు. జిల్లాలో కిషోర బాలికల సంఘాల ఏర్పాటు ప్రక్రియ గురించి దిశా నిర్దేషం చేశారు. కిషోర బాలికల సంఘాల ఏర్పాటుతో ఎన్నో సామాజిక రుగ్మతలను రూపు మాపవచ్చని పేర్కొన్నారు. 14 నుంచి 18 సంవత్సరాల మధ్య వయసు జీవితంలో అత్యంత కీలక దశ అని, ఈ దశలో సరైన మార్గదర్శకం ఇస్తే కౌమార బాలికలు సమాజానికి దారి దీపము అవుతారని అన్నారు. బాల్యవివాహాలు, చదువు మానేయడం, రక్తహీనత, పోషకఆహార లోపం, వేధింపులు వంటి ఎన్నో సవాళ్లు కౌమార దశలో బాలికలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతి బాలికకు అవకాశాలు కల్పించడమే నిజమైన సాధికారత అని స్పష్టం చేశారు. డిఆర్డిఓ, డిడబ్లుఓ లు ఈ సంఘాల ఏర్పాటులో భాగస్వాములు కావాలని, ఇలాంటి సంఘాల ద్వారా బాలికల సమస్యలను గుర్తించి అవగాహన కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. కిశోర బాలికల భద్రత, పోషకాహారం, ఆరోగ్యం, నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పనలో ఈ సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.
పట్టణ, గ్రామీణ, అటవీ ప్రాంతాల బాలికల సమస్యలు వేర్వేరుగా ఉంటాయని, వాటి స్వభావానుసారం నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సమాజంలో వ్యాపిస్తున్న అనేక రుగ్మతలకు రూపుమాపగలిగే శక్తి కిశోర బాలికలలో ఉందని, వీరిచే సంఘాలు ఏర్పాటు చేసి వీటిని బలోపేతం చేస్తే బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని అన్నారు.

# భలే దొరికిపోతారు.. ఆడియో లేకుండా వీడియో లీక్: పాక్ టీమ్‌పై నెట్టింట ట్రోలింగ్



యూఏఈ–పాక్ మ్యాచ్‌కూ ఆండీనే రిఫరీగా వ్యవహరించడంతో పాక్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది.

ఒక పొరపాటును కప్పిపుచ్చడానికి మరొకటి చేయడం పాకిస్థాన్ ) క్రికెట్ జట్టుకు అలవాటుగా మారింది. ఆసియా కప్‌లో ఆ టీమ్ మేనేజ్‌మెంట్ చేస్తున్న విన్యాసాలు విమర్శలపాలు కావడమే కాకుండా.. నెట్టింట ట్రోలింగ్‌కు గురవుతున్నాయి. యూఏఈతో మ్యాచ్‌కు ముందు 'బాయ్‌కాట్' చేస్తామంటూ ప్రగల్భాలు పలికిన పాక్ చివరికి తలొగ్గింది. రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్ క్షమాపణలు చెప్పడంతోనే ఇలా చేసినట్లు ప్రకటించింది. ఆ వాదనకు బలం చేకూర్చుకునేందుకు తన అనుకూల సోషల్ మీడియాలో ఆండీ క్షమాపణలు చెప్పినట్లుగా ఉన్న వీడియోను లీక్ చేయించింది. అయితే, ఇక్కడే పాక్ టీమ్ దొరికిపోయింది. నెట్టింట ట్రోలింగ్ మొదలైంది. పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా, ప్రధాన కోచ్ మైక్ హెసెన్‌తోపాటు పీసీబీ మేనేజర్ ఆ వీడియోలో ఉన్నారు. వారితో ఆండీ పైక్రాఫ్ట్ మాట్లాడటం కనిపించింది. ఎక్కడా అతడు క్షమాపణలు చెబుతున్నాడనిపించలేదు. ఆ రోజు జరిగిన ఘటనను వివరించినట్లుగా ఉంది. కానీ, ఆండీ తమకు సారీ చెప్పినట్లు పాక్ పేర్కొంది. ఇప్పుడిదే ట్రోలింగ్‌కు కారణమైంది. ఇలాంటి విషయాల్లో పాక్ త్వరగా దొరికిపోతుందని క్రికెట్ ఫ్యాన్స్ ఎద్దేవా చేయడం ప్రారంభించారు. యూఏఈ–పాక్ మ్యాచ్‌కూ ఆండీనే రిఫరీగా వ్యవహరించడంతో పాక్‌కు పెద్ద షాక్ తగిలినట్లైంది. రిచర్డ్‌సన్‌ను పాక్ మ్యాచులకు రిఫరీగా నియమిస్తారనే ప్రచారం సాగింది. పాక్ ప్రచారం చేస్తున్న వీడియోకు వచ్చిన కామెంట్లు..

"వీడియోకు ఆడియో లేకుండా విడుదల చేశారు. ఇప్పుడు దానిని ప్రూఫ్‌గా పరిగణించాలి. సూపర్.. ఇలాంటివన్నీ పాక్ క్రికెట్‌లోనే సాధ్యం"

" ఆత్మతృప్తికి పాకిస్థాన్ ఎలాంటి మార్గాలనైనా అన్వేషిస్తుంది. అందుకు ఇదొక చక్కటి ఉదాహరణ. కనీసం ఆడియో ఉన్న వీడియోను లీక్ చేయాలన్న బుద్ధి లేకుండా పోయింది"

"అవును.. అతడు నిజంగానే క్షమాపణలు చెప్పాడని మనం అనుకోవాలి. పాక్ క్రికెట్‌కు కాస్తైనా సిగ్గు ఉండాలి. ఇలాంటి ప్లాన్ చేసుకొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి కదా"

# ఆట ముంగిట డ్రామా

దుబాయ్: పాకిస్థాన్, యూఏఈ మధ్య బుధవారం ఆసియా కప్ మ్యాచ్ ముంగిట నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. కరచాలన వివాదానికి బాధ్యుడిగా పేర్కొంటూ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను తప్పించాలన్న తమ డిమాండ్‌కు ఐసీసీ అంగీకరించకపోవడంతో ఈ పాక్ డిమాండ్ చేయగా.. ఐసీసీ అందుకు అంగీకరించలేదు. పైక్రాఫ్ట్‌ను తప్పించకపోతే ఆసియా కప్‌ను బహిష్కరిస్తామంటూ ఒక దశలో హెచ్చరించిన పాక్.. బుధవారం యూఏఈతో మ్యాచ్ ముంగిట బెట్టు చేసింది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం 6.30కి



మ్యాచ్ ఆరంభం కావాల్సి ఉండగా.. 4.30కి ఇరు జట్ల ఆటగాళ్లు స్టేడియంలో ఉండాలి.

యూఏఈ జట్టు సమయానికే వచ్చింది కానీ.. గంట తర్వాత కూడా పాక్ ఆటగాళ్లు అక్కడ లేరు. దీంతో మ్యాచ్ జరుగుతుందా లేదా అన్న సందేహాలు నెలకొన్నాయి. కానీ ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) అధ్యక్షుడు కూడా అయిన పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ జోక్యంతో సాయంత్రం 5.45కు ఆటగాళ్లు హోటల్ నుంచి స్టేడియానికి బయల్దేరారు. పాక్ కెప్టెన్, టీమ్ మేనేజర్‌లకు పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పాడని.. ఈ వ్యవహారంపై విచారణ జరుపుతామని ఐసీసీ హామీ ఇచ్చిందని పీసీబీ పేర్కొంది. పైక్రాఫ్ట్‌తో క్షమాపణ చెప్పాకే తమ ఆటగాళ్లు స్టేడియానికి బయల్దేరినట్లుగా పీసీబీ సంకేతాలు ఇచ్చింది. ఈ నాటకీయ పరిణామాల మధ్య పాక్–యూఏఈ మ్యాచ్ నిర్ణీత సమయం కంటే గంట ఆలస్యంగా మొదలైంది. అయితే తమ కెప్టెన్, మేనేజర్‌లకు పైక్రాఫ్ట్ క్షమాపణ చెప్పినట్లు పీసీబీ ప్రకటన విడుదల చేసింది కానీ.. పైక్రాఫ్ట్ నుంచి కానీ, ఐసీసీ నుంచి కానీ ఈ మేరకు అధికారిక సమాచారం ఏదీ బయటికి రాలేదు. పైక్రాఫ్ట్ సమాచార లోపానికి మాత్రమే క్షమాపణ చెప్పాడని ఐసీసీ వర్గాలు తెలిపాయి.

మ్యాచ్‌ను బహిష్కరించడానికి పాక్ సిద్ధమైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. చివరికి పైక్రాఫ్ట్ తమ జట్టుకు క్షమాపణ చెప్పినట్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రకటన విడుదల చేయడంతో ఆటగాళ్లు మైదానానికి కదిలారు. మ్యాచ్ నిర్ణీత సమయం కంటే గంట ఆలస్యంగా ఆరంభమైంది.

గత ఆదివారం ఆసియా కప్ మ్యాచ్ సందర్భంగా భారత ఆటగాళ్లు తమ క్రికెటర్లతో కరచాలనం చేయకపోవడాన్ని తీవ్రంగా పరిగణించిన పాకిస్థాన్.. యూఏఈతో మ్యాచ్ ముంగిట కాస్త బెట్టు చేసి, తర్వాత వెనక్కి తగ్గింది. పహల్గాం దాడి అనంతర పరిణామాల నేపథ్యంలో పాక్‌తో పోరులో టాస్ సందర్భంగా టీమ్‌ఇండియా కెప్టెన్ సూర్యకుమార్.. ప్రత్యర్థి కెప్టెన్ సల్మాన్ అఘాతో కరచాలనం చేయలేదు. మ్యాచ్ గెలిచిన అనంతరం కూడా భారత ఆటగాళ్లు.. కరచాలనాల కోసం ఎదురు చూస్తున్న పాక్ జట్టు దగ్గరికి రాలేదు. దీన్ని పాక్ ఆటగాళ్లు అవమానంగా భావించారు. మ్యాచ్ అనంతర కార్యక్రమానికి, విలేకరుల సమావేశానికి అఘా దూరంగా ఉన్నాడు. టాస్ సందర్భంగా కరచాలనం అవసరం లేదని చెప్పింది మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్టేనని పేర్కొంటూ అతణ్ని విధుల నుంచి తప్పించాలని

# మేం అందుకే ఆసియా కప్ నుంచి వైదొలగలేదు: పీసీబీ చీఫ్ 'మేకపోతు గాంభీర్యం'

'కరచాలనం' ఘటన జరిగి ఉండకూడదని అభిప్రాయపడ్డాడు. మేం ఇప్పటికే కోడ్ అతిక్రమణపై విచారణ జరపాలని ఐసీసీని కోరాం.

ఆసియా కప్ నుంచి వైదొలిగితే ఆర్థికంగా పాకిస్థాన్ క్రికెట్ జట్టుకు తీవ్ర నష్టం. తమకు వచ్చే ఆ కాస్తంత ఆదాయం కూడా రాదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో కొనసాగుతోంది. కానీ, పైకి మాత్రం ఐసీసీ రిఫరీ క్షమాపణలు చెప్పడంతోనే ఆడుతున్నా మని ప్రకటన విడుదల చేసింది. యూఏ ఈపై విజయం సాధించిన ఆ జట్టు సూపర్ –4కి చేరుకుంది. ఈ సందర్భంగా టోర్నీలో కొనసాగడానికిగల కారణాలను పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వి వెల్లడించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు కూడా ఆయనే."సెప్టెంబర్ 14 నుంచి ఇలాంటి పరిస్థితులు వచ్చాయి. మ్యాచ్ రిఫరీ పాత్రపై మేం అభ్యంతరం వ్యక్తం చేశాం. అయితే, యూఏఈతో పోరుకు కాసేపటి ముందు మ్యాచ్ ఆయన మా టీమ్ కోచ్, కెప్టెన్, మేనేజర్‌తో మాట్లాడారు. 'కరచాలనం' ఘటన జరిగి ఉండకూడదని అభిప్రాయ పడ్డాడు. మేం ఇప్పటికే కోడ్ అతిక్రమణపై విచారణ జరపాలని ఐసీసీని కోరాం. క్రీడలు, రాజకీయాలు ఎప్పటికీ ఒకటి కాదని నమ్ముతున్నాం. ఇది ఆట. అలాగే ఉండనివ్వండి. మిగతా వాటి నుంచి ప్రత్యేకంగా ఉండాలి. ఒకవేళ మేం ఆసియా కప్‌ను బహిష్కరించాలని అనుకుంటే పెద్ద నిర్ణయమే అవుతుంది. అయితే, ప్రధానమంత్రితోపాటు ప్రభుత్వ అధికారులు, ఇంకా చాలా మంది మద్దతు మాకు ఉంది. కానీ, మేం అలా చేయడం లేదు. సమస్యను పరిష్కరించడంపైనే దృష్టి పెట్టాం" అని నఖ్వి వ్యాఖ్యానించారు.



మరోసారి భారత్ – పాక్ పోరు..గ్రూప్ స్టేజ్‌లో ఇదివరకే ఒకసారి భారత్ – పాకిస్థాన్ తలపడిన సంగతి తెలిసిందే. అందులో టీమ్‌ఇండియా విజయం సాధించింది. మరోసారి ఇరు జట్లూ ఢీకొనడం ఖాయం. సూపర్ –4లో అడుగు పెట్టిన భారత్, పాక్ సెప్టెంబర్ 21న తలపడతాయి. టీమ్‌ఇండియా ఇంకా గ్రూప్ స్టేజ్‌లో తన చివరి మ్యాచ్‌ను ఒమన్‌తో ఆడాల్సి ఉంది. శుక్రవారం ఈ మ్యాచ్ జరుగుతుంది. ఇందులో గెలిచినా, ఓడినా గ్రూప్ స్టేజ్‌లో భారత్‌దే అగ్రస్థానం అవుతుంది. నెట్‌రన్‌రేట్ భారీగా ఉండటమే దీనికి కారణం. రెండో గ్రూప్ నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ సూపర్–4 బెర్తుల కోసం పోటీపడుతున్నాయి. ఇవాళ జరిగే శ్రీలంక–అఫ్గాన్ మ్యాచ్‌తో తేలిపోనుంది.

# స్మృతి మెరుపు సెంచరీ

## ఆస్ట్రేలియా మహిళలతో రెండో వన్డే ....

## 102 పరుగుల తేడాతో భారత్ ఘనవిజయం



ముల్లన్‌పూర్: ఆస్ట్రేలియా మహిళలతో వన్డే సిరీస్‌లో భారత జట్టు బలంగా పుంజుకుంది. తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ బుధవారం రెండో వన్డేలో 102 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1–1తో సమంగా నిలిచింది. స్మృతి మంధాన (117బీ 91 బంతుల్లో 14x4, 4x6) చెలరేగడంతో మొదట భారత్ మెరుగైన స్కోరు సాధించింది. 49.5 ఓవర్లలో 292 పరుగులకు ఆలౌటైంది. దీప్తి శర్మ (40బీ 53 బంతుల్లో 2x4) రాణించింది. ఛేదనలో ఆస్ట్రేలియా తడబడింది. క్రాంతి గౌడ్ (3/28), దీప్తి శర్మ (2/24) ధాటికి 40.5 ఓవర్లలో 190 పరుగులకే ఆలౌటైంది. అనాబెల్ (45బీ 42 బంతుల్లో 4x4) టాప్ స్కోరర్. రేణుక సింగ్, స్నేహ్ రాణా, అరుంధతి రెడ్డి, రాధా యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. పరుగుల పరంగా ఆస్ట్రేలియా మహిళల జట్టుకు వన్డేల్లో ఇదే అతి పెద్ద ఓటమి. స్మృతికి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. చివరిదైన మూడో వన్డేఈ నెల 20న దిల్లీలో జరుగుతుంది.

దంచేసిన మంధాన: భారత్ ఇన్నింగ్స్‌లో ఓపెనర్ స్మృతి మంధాన ఆటే హైలైట్. భారత్ టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగగా.. స్మృతి చక్కని బ్యాటింగ్‌తో అలరించింది. ప్రతీక రావల్ (25)తో కలిసి తొలి వికెట్‌కు 70 పరుగుల జోడించి శుభారంభాన్నిచ్చిన ఆమె.. హర్లీన్ డియోల్ (10)తో రెండో వికెట్‌కు 49, కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (17)తో మూడో వికెట్‌కు 33 పరుగుల జోడించింది. ఆ తర్వాత దీప్తి శర్మతో నాలుగో వికెట్‌కు 40 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి వెనుదిరిగింది. స్మృతి 77 బంతుల్లోనే శతకం సాధించడం విశేషం. ఓ భారత మహిళ సాధించిన రెండో అత్యంత వేగవంతమైన సెంచరీ ఇది. ఎదుర్కొన్న తొలి 41 బంతుల్లో 37 పరుగులు చేసిన ఆమె.. మరో 36 బంతుల్లోనే శతకాన్ని అందుకుంది. స్మృతి ఔటయ్యేటప్పటికి భారత్ స్కోరు 192. ఆ తర్వాత దీప్తి (40బీ 53 బంతుల్లో 2x4), రిచా ఘోష్ (29బీ 33 బంతుల్లో 3x4), స్నేహ్ రాణా (24) రాణించడంతో భారత్ గట్టి లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది. ఛేదనలో ఆస్ట్రేలియా తేలిపోయింది. 12 పరుగులకే ఓపెనర్లు జార్జియా వోల్ (0), అలీసా హీలీ (9)లను కోల్పోయిన ఆ జట్టు పరుగుల కోసం చెమటోడ్చింది. పెర్రీ (44), అనాబెల్ నిలబడ్డా.. సాధించాల్సిన రన్‌రేట్ పెరుగుతూ పోయింది. ఆసీస్ 24.2 ఓవర్లలో 108/3తో నిలిచింది. ఈ బ్యాటర్లిద్దరూ కొద్ది తేడాలో నిష్క్రమించడంతో ఆసీస్‌కు ఎలాంటి ఆశా లేకుండా పోయింది. మిగతా బ్యాటర్ల నుంచి భారత బౌలర్లకు పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు. సంక్షిప్త స్కోర్లు... భారత్: 49.5 ఓవర్లలో 292 (స్మృతి మంధాన 117, దీప్తి శర్మ 40, రిచా ఘోష్ 29, ప్రతీక రావల్ 25, స్నేహ్ రాణా 24బీ డార్సీ బ్రౌన్ 3/42, గార్డ్‌నర్ 2/39)బీ ఆస్ట్రేలియా: 40.5 ఓవర్లలో 190 (అనాబెల్ 45, ఎలిస్ పెర్రీ 44బీ క్రాంతి గౌడ్ 3/28, దీప్తి శర్మ 2/24)

శతకాల్లో రికార్డుసూపర్ ఫామ్‌ను కొనసాగించిన స్మృతి వన్డేల్లో 12వ శతకాన్ని ఖాతాలో వేసుకుంది. మహిళల వన్డేల్లో ఓపెనర్‌గా అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్‌గా ఆమె.. సుజీ బేట్స్ (న్యూజిలాండ్), టామీ బ్యూమాంట్‌ల పేరిట ఉన్న రికార్డును సమం చేసింది. బేట్స్ 130 ఇన్నింగ్స్‌ల్లో, బీమౌంట్ 113 ఇన్నింగ్స్‌ల్లో 12 సెంచరీలు చేస్తే.. స్మృతి 106 ఇన్నింగ్స్‌ల్లోనే ఆ ఘనత సాధించింది.

# ప్రపంచ నం.1గా వరుణ్



%దుబాయ్: టీ20 ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లదే ఆధిపత్యం. బ్యాటర్, ఆల్‌రౌండర్ జాబితాలో ఇప్పటికే మనోళ్లు అగ్రస్థానంలో ఉండగా.. బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మేటి స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తొలిసారి ప్రపంచ నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బుధవారం ఐసీసీ ప్రకటించిన బౌలర్ల ర్యాంకింగ్స్‌లో మూడు స్థానాలు మెరుగైన వరుణ్ 733 పాయింట్లతో అగ్రస్థానం సొంతం చేసుకున్నాడు. జాకబ్ డఫీ (717– న్యూజిలాండ్) రెండు, అకీల్ హొస్సేన్ (707– వెస్టిండీస్) మూడో స్థానాలు సాధించారు.

రవి బిష్ణోయ్ 8వ, అక్షర్ పటేల్ 12వ, అర్ష్‌దీప్‌సింగ్ 14వ, కుల్దీప్ యాదవ్ 23వ స్థానాల్లో ఉన్నారు. టీ20 ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం దక్కించుకున్న భారత మూడో బౌలర్ వరుణ్. జస్‌ప్రీత్ బుమ్రా, రవి బిష్ణోయ్ ముందే ఈ ఘనత సాధించారు. బ్యాటర్లలో అభిషేక్‌శర్మ నంబర్‌వన్ ర్యాంకును నిలబెట్టుకున్నాడు. తిలక్‌వర్మ 4వ, సూర్యకుమార్ యాదవ్ 7వ, యశస్వి జైస్వాల్ 13వ, రుతురాజ్ గైక్వాడ్ 29, శుభ్‌మన్ గిల్ 39, సంజు శాంసన్ 40వ స్థానాల్లో నిలిచారు. ఆల్‌రౌండర్లలో హార్దిక్ పాండ్య నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. అక్షర్ పటేల్ 12, అభిషేక్‌శర్మ 14వ స్థానాల్లో ఉన్నారు.

# టైటాన్స్ హ్యాట్రిక్ ఓటమి

జైపూర్: ప్రొ కబడ్డీ లీగ్ 12వ సీజన్‌ను పేలవంగా ఆరంభించాక, కాస్త పుంజుకున్నట్లే కనిపించిన తెలుగు టైటాన్స్.. మళ్లీ తడబడుతోంది. ఆ జట్టు వరుసగా మూడో ఓటమిని ఖాతాలో వేసుకుంది. బుధవారం టైటాన్స్ 29–33తో దబంగ్ దిల్లీ చేతిలో పరాజయం పాలైంది. విరామ సమయానికి 14–9తో దిల్లీ స్పష్టమైన ఆధిక్యంలో నిలిచింది. రెండో అర్ధంలో టైటాన్స్ పుంజుకుని 19–21తో దిల్లీ ఆధిక్యాన్ని తగ్గించింది. 27–28, 28–30 చివర్లోనూ ప్రత్యర్థిని అందుకోవడానికి గట్టిగా ప్రయత్నించింది. కానీ ఒత్తిడిలో నిలిచిన దిల్లీ.. మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. 8 మ్యాచ్‌ల్లో టైటాన్స్‌కిది అయిదో ఓటమి. దిల్లీ ఆటగాడు నీరజ్ నర్వాల్ 9 పాయింట్లతో మ్యాచ్‌లో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. మరో మ్యాచ్‌లో హరియాణా స్టీలర్స్ 43–32 పట్నా పైరేట్స్‌పై విజయం సాధించింది. శివమ్ పటారే 15 పాయింట్లతో హరియాణాను గెలిపించాడు.



## ‘కల్కి 2’ సడెన్ షాక్..
# ప్రాజెక్ట్ నుంచి దీపికా ఔట్



ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ‘కల్కి 2898 ఏడీ’ గతేడాది విడుదలైన ఈ చిత్రం భారతీయ సినిమాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుంది. దీనికి సీక్వెల్ ఉన్నట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఈ మూవీ టీమ్ సడెన్ షాక్ ఇచ్చింది. దీని సీక్వెల్‌లో దీపికా పదుకొణె (నటించడం లేదని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని తెలుపుతూ నిర్మాణ సంస్థ పోస్ట్ పెట్టింది.

“జాగ్రత్తగా ఆలోచించిన తర్వాత మేం ఒక నిర్ణయానికి వచ్చాం. ‘కల్కి’ సీక్వెల్‌లో దీపిక భాగం కాదని అధికారికంగా తెలియజేస్తున్నాం. తొలి భాగం కోసం ఆమెతో సుదీర్ఘ ప్రయాణం చేసినప్పటికీ రెండో పార్ట్‌లో 2) భాగస్వామి కాలేకపోయింది. గొప్ప టీమ్‌తో కల్కి సీక్వెల్ మీ ముందుకు వస్తుంది. భవిష్యత్తులో దీపిక మంచి సినిమాలతో అలరించాలని కోరుకుంటున్నాం” అని వైజయంతీ మూవీస్ పోస్ట్ పెట్టింది . నిర్మాణ సంస్థ ప్రకటనతో అభిమానులు షాక్ అవుతున్నారు. గత కొన్ని రోజులుగా దీపికా పేరు నిత్యం సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్న విషయం తెలిసిందే. ఇటీవల ఆమె ఓ భారీ ప్రాజెక్ట్ నుంచి వైదొలగినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఈ భారీ అప్‌కమింగ్ సినిమా నుంచి ఆమె వైదొలగడం చర్చనీయాంశంగా మారింది.

సైన్స్ ఫిక్షన్ మూవీగా ‘కల్కి 2898 ఏడీ’ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ప్రభాస్ ) భైరవ పాత్రలో కనిపించగా దీపికా పదుకొణె సుమతి పాత్రలో అద్భుతమైన నటనతో సినిమాకే హైలైట్‌గా నిలిచారు. ఇప్పుడు దీని సీక్వెల్‌లో ఆమె స్థానంలో ఎవరు నటిస్తారన్నదే హాట్ టాపిక్‌గా మారింది.

# కుటుంబంలో గొడవలు...
# అందుకే సైలెంట్‌గా ఉన్నా

ఇంట్లో ఎవరు హిట్ అందుకున్నా.. అది అందరి విజయంగా భావించి ఆనందిస్తానని నటి మంచు లక్ష్మి అన్నారు. తన తండ్రి మోహన్‌బాబు తో కలిసి ఆమె నటించిన యాక్షన్ చిత్రం ‘దక్ష’ ). సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రచారంలో ఆమె బిజీగా ఉన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమ కుటుంబంలో జరిగిన గొడవలపై మాట్లాడారు.



‘‘మిరాయ్’ విజయాన్ని నేను ) కూడా ఎంజాయ్ చేస్తున్నాను. కుటుంబంలో ఎవరికి సక్సెస్ వచ్చినా మా అందరిదిగా భావించి ఆనం దిస్తా. ఒకరి కష్టం వృథా కావాలని ఎప్పుడూ కోరు కోను. జీవిత పాఠాలు నేర్చుకోవాలి అనుకుం టాను.. కానీ, కష్టానికి ప్రతి ఫలం రాకుండా ఉండాలని ఎప్పుడూ కోరు కోను. ఎందు కంటే ఈ రంగంలో ఎన్ని ఇబ్బందులు ఉంటా యో నాకు తెలుసు.

ఒక ఆర్టిస్ట్‌గా వాళ్లకు సలహాలు ఇస్తాను. ‘మిరాయ్’ సక్సెస్‌ను ఎంజాయ్ చేయమని మొన్న కలిసి నప్పుడు కూడా మనోజ్‌కు ) చెప్పాను”

“ఒక కుటుంబంలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు అందరూ నలిగిపో తారు. అలా జరగదు అని చెప్పడం అబద్ధం. కానీ, మేము ఉండేది అద్దాల మేడలో.. ఏం చెప్పినా తల, తోక కట్ చేసి వాళ్లకు నచ్చినట్లు రాసుకునే రోజులివి. అలాం టప్పుడు సైలెంట్‌గా ఉండడమే ఉత్తమం అని నాకు అనిపిం చింది.

అందుకే మౌనంగా ఉన్నాను. గతంలో ఏది ఒప్పు, ఏది తప్పు అని ఆలోచించేదాన్ని. ఇప్పుడు అలా ఆలోచించడం లేదు. దీని వల్ల నేను ఆనందంగా ఉంటానా, బాధపడ తానా అని ఆలోచిస్తున్నాను. జీవితంలో ఏదైనా మనకు ఒక పాఠం నేర్పడానికే వస్తుంది. ఏది జరిగినా మౌనంగా ఆలోచిస్తే ప్రశాంతత లభిస్తుంది” అని మంచు లక్ష్మి చెప్పారు.

# మోదీ జీవిత కథతో .. మా వందే

భారత ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం 75వ పుట్టినరోజును చేసుకొన్నారు. అగ్ర కథానాయకులు రజనీకాంత్, చిరంజీవి, మహేశ్‌బాబు, దర్శకులు ఎస్.ఎస్.రాజమౌళితోపాటు పలువురు సినీ ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా నరేంద్ర మోదీకి పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. మీ నాయకత్వం స్ఫూర్తిదాయకం అంటూ కొనియాడారు. ఈ సందర్భంగానే నరేంద్ర మోదీ జీవిత కథతో ‘మా వందే’ అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు ప్రకటించింది సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ సంస్థ. మోదీ పాత్రను మలయాళ నటుడు ఉన్ని ముకుందన్ పోషించనున్నారు. క్రాంతికుమార్ సీహెచ్ దర్శకుడు. వీర్‌రెడ్డి.ఎం నిర్మాత. ఎన్నో పోరాటాలకన్నా తల్లి సంకల్ప బలం గొప్పదనే సందేశంతో, యథార్థ సంఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్టు తెలిపాయి సినీ వర్గాలు. చిత్ర నిర్మాత మాట్లాడుతూ “మోదీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని సంఘటనలు, విశేషాల్ని ఎంతో సహజంగా సినిమాలో చూపించబోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్నత సాంకేతిక విలువలతో పలు భారతీయ భాషలతోపాటు, ఆంగ్లంలోనూ చిత్రాన్ని నిర్మిస్తున్నాం. ప్రపంచ నాయకుడిగా మోదీ ఎదుగుదల వెనక ఆయన మాతృమూర్తి హీరాబెన్ ఇచ్చిన ప్రేరణ, తల్లితో మోదీకి ఉన్న అనుబంధం ప్రేక్షకులకు భావోద్వేగాల్ని పంచనుంది. సందేశంతోపాటు, మచ్చలేని నాయకుడిగా దేశసేవకే అంకితమైన ప్రధాని మోదీ జీవిత విశేషాలు ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటాయి” అన్నారు. యుద్ధాలకి అతీతంగా ఎదిగి, విప్లవంగా మారిన ఓ వ్యక్తి కథ అంటూ కథానాయకుడు ఉన్ని ముకుందన్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ సినిమాకి ఛాయాగ్రహణం: కె.కె.సెంథిల్‌కుమార్, సంగీతం: రవి బస్రూర్, కూర్పు: శ్రీకర్ ప్రసాద్, ప్రొడక్షన్ డిజైన్: సాబుసిరిల్.



నమో నమో ఆర్త బాంధవుడాప్రధానమంత్రి నరేంద్రమోదీ 75వ పుట్టిన రోజు వేళ ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి.. మోదీపై ఓ ప్రత్యేక గీతాన్ని రూపొందించారు. ఈ పాటను నిర్మాణ సంస్థ టీ-సిరీస్ ‘మోదీజీ75’ పేరుతో బుధవారం సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది. ‘మేరు నగం లాంటి మేటి నేతా.. నిన్ను చూసి మురిసె దేశ మాతా. ధర్మయోగి నీవే.. కర్మయోగి నీవే.. నమో నమో నమో ఆర్త బాంధవుడా! నీకు సాటి నీవెగా నరేంద్రుడా” అంటూ సాగుతున్న ఈ పాటలో మోదీ హయాంలో దేశ అభివృద్ధికి సంబంధించిన పలు విజువల్స్‌తో వీడియోను రూపొందించారు. దీనికి కీరవాణి స్వరాలు సమకూర్చడంతో పాటు షగున్ సోధి, ఐరా ఉడుపితో స్వయంగా ఆలపించడం విశేషం. నదాన్ సాహిత్యం అందించారు.

# సమస్యతో పోలిస్తే అన్నీ చిన్నవే: సమంత



అనారోగ్యానికి మించిన సమస్య మరోకటి ఉండదని నటి సమంత ) అన్నారు. ఎలాంటి విషయాలనైనా అభిమానులతో పంచుకునే ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో వ్యక్తిగత అంశాల గురించి మాట్లాడారు. తన జీవితంలో ఎన్నో దాటుకొని ఈ స్థాయికి వచ్చినట్లు చెప్పారు.

“ఆరోగ్య సమస్య రానంత వరకూ మనం చిన్న చిన్న వాటిని కూడా ఇబ్బందులుగా భావిస్తాం. వంద సమస్యలున్నట్లు అనిపిస్తుంటుంది. కానీ, ఒక్కసారి అనారోగ్యానికి గురైతే దాని ముందే ఏదీ పెద్దదిగా అనిపించదు. అప్పుడు దృష్టంతా ఆరోగ్యంపైనే పెడతాం. ప్రస్తుతం నేను నిద్ర, ఆహారం, మానసిక ప్రశాంతతపైనే ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నా. గతంతో పోలిస్తే వీటి విషయంలో కఠినంగా ఉంటున్నా. అందుకే నేను ప్రశాంత జీవితాన్ని గడుపుతున్నాను” అని సమంత) చెప్పారు. ఇటీవల కూడా ఇదే విషయంపై మాట్లాడారు. కెరీర్ పరంగాను మార్పులు చేసుకున్నట్లు వెల్లడించారు. ఎన్ని సినిమాలు చేశామనేది కాదని.. ఎంత మంచి చిత్రాలు తీశామనేది ముఖ్యమన్నారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇకపై ఒకేసారి ఐదు సినిమాలు చేయనన్నారు.

ప్రస్తుతం సమంత ‘రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్’)లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే ) దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, సమంతతో పాటు అలీ ఫజల్ కీలకపాత్రలో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.

# ఇది విజయవంతమైన సెప్టెంబర్: అనిల్ రావిపూడి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ , అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ‘కిష్కింధపురి’ ). ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా పాజిటివ్ టాక్ సొంతం చేసుకుంది. తాజాగా ఆడియన్స్‌కు ధన్యవాదాలు చెబుతూ టీమ్ హైదరాబాద్‌లో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ ఈవెంట్‌కు దర్శకుడు అనిల్ రావిపూడి ), బాబీ, అనుదీప్, వశిష్ఠలతో పాటు హీరో సాయి దుర్గా తేజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సెప్టెంబర్‌లో థియేటర్‌లు కళకళలాడుతున్నాయని అనిల్ రావిపూడి పేర్కొన్నారు. ఇది సక్సెస్‌ఫుల్ సెప్టెంబర్ అన్నారు. వరుస సినిమాలతో పండగ వాతావరణం నెలకొందని.. ఇదే కొనసాగాలని కోరుకున్నారు.“హారర్ సినిమాలు ఎలా ఉన్నా అందరూ ఆదరణ సొంతం చేసుకుంటాయని అందరూ అనుకుంటారు. కానీ, వాటిలో కంటెంట్ ఉంటేనే ప్రేక్షకులు ఆదరిస్తారు. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వాళ్ల నాన్న ఎంత పెద్ద నిర్మాతో అందరికీ తెలిసిందే. అయినా సాయి మాత్రం ఏ సినీ నేపథ్యం లేనట్లు కష్టపడుతుంటాడు. అనిల్ రావిపూడి- చిరంజీవి కాంబినేషన్‌లో రానున్న సినిమాలో కొన్ని సన్నివేశాలు చూశాను. చాలా బాగున్నాయి. కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుంది. ఈ సినిమాతో విజయాన్ని సొంతం చేసుకున్న నిర్మాత సాహు గారపాటి.. సంక్రాంతికి చిరంజీవి చిత్రంతో మరోసారి మంచి ఫలితాలు



చూస్తారు” అని బాబీ నమ్మకంగా చెప్పారు.“తెలుగు సినిమాలకు థియేటర్‌లలో జనాలు రావడం లేదని ఈ మధ్య కామెంట్స్ వినిపించాయి. కానీ, సెప్టెంబర్‌ను మాత్రం ఆడియన్స్ సెలబ్రేట్ చేసుకున్నారు. సాయి దుర్గాతేజ్ అంటే నాకు చాలా ఇష్టం.

# ప్రభాస్ చిత్రంలో అభిషేక్ బచ్చన్?

హిందీ కథానాయకుడు అభిషేక్ బచ్చన్ తెలుగు తెరకు పరిచయం అవుతున్నారా? ప్రభాస్ సినిమాలో ఆయన నటించనున్నారా? అంటే ఔననే అంటున్నాయి హిందీ చిత్ర పరిశ్రమ వర్గాలు. చిత్రబృందం అభిషేక్‌ని సంప్రదించడంతోనే ఈ ప్రచారం మొదలైందో ఏమో కానీ... హిందీ మీడియాలో ఇప్పుడు దీనిపై చర్చ జరుగుతోంది. ప్రభాస్ కథానాయకుడిగా... హను రాఘవపూడి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ‘ఫౌజీ’ అనే పేరు ప్రచారంలో ఉంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఓ



కీలక పాత్ర కోసం అభిషేక్ బచ్చన్‌ని సంప్రదించారని, ఆయన వెంటనే అంగీకారం తెలిపారని హిందీ పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై చిత్రబృందం నుంచి స్పష్టత రావల్సి ఉంది. అమితాబ్ బచ్చన్ తెలుగులో పలు చిత్రాలు చేశారు. ఇటీవల ప్రభాస్‌తో కలిసి ‘కల్కి 2898 ఎ.డి’ చిత్రంలో నటించిన విషయం తెలిసిందే. ప్రభాస్‌కీ, అమితాబ్ బచ్చన్‌కీ మంచి అనుబంధం ఉంది. ‘ఫౌజీ’లో నటిస్తే మాత్రం అభిషేక్ బచ్చన్‌కి ఇదే తొలి తెలుగు చిత్రం అవుతుంది.



# అయ్యన్నపాత్రుడికి కోపం వచ్చిందట

* నీట మునిగిన ప్రాంతాల పరిశీలన..
* కార్యక్రమంలో పాల్గొన్న హైడ్రా కమిషనర్..
* శాశ్వత పరిష్కారం చూపాలంటూ ఆదేశం..

హైదరాబాద్, సెప్టెంబరు 18(భారతశక్తి) : నగరంలో నీట మునిగిన ప్రాంతాలను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం పరిశీలించారు. అమీర్పేటలోని గాయత్రి కాలనీ, మాధాపూర్లోని అమర్ సొసైటీ, బాగ్లింగంపల్లి లోని శ్రీరాంనగర్లలో పర్యటించారు. అమీర్పేట వద్ద కాలువల్లో పూడిక తీయడంతో సాఫీగా వరద సాగుతోందని ఇదే మాదిరి నగరంలోని అన్ని చోట్ల నీటి మునకకు మూలాలను తెలుసుకుని సమస్య పరిష్కరించాలని ఆయన సూచించారు. పై నుంచి భారీ మొత్తంలో వస్తున్న వరద నీరు మైత్రి వనం వెనుక ఉన్న గాయత్రినగర్ను ముంచెత్తుతోందని.. ఇక్కడ కూడా కాలువలలో సిల్ట్ తొలగించి వరద ముప్పు సమస్యతను తొలగించాలని అక్కడి నివాసితులు కమిషనర్ను కోరారు. పై నుంచి నాలాల్లో పూడిక తీసుకుని వస్తున్నామని.. ఇక్కడ కూడా పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారు.

**దుర్గం చెరువులో నీటిమట్టం తగ్గించాలి :**

దుర్గం చెరువులో నీటి మట్టం పెరగడంతో పై భాగంలో ఉన్న అమర్ సొసైటీతో పాటు అనేక కాలనీలుకు వరదనీరు పోటెత్తుతోందని స్థానికులు కమిషనర్ కు తెలిపారు. చెరువు నీటి మట్టం తగ్గిస్తే కొంతవరకు సమస్య పరిష్కారమౌతుందని సూచించారు. ఈ విషయమై ఇరిగేషన్, జీ హెచ్ ఎంసీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. క్లౌడ్ బరస్ట్ తో అనూహ్యంగా గంట వ్యవధిలోనే 15 సెంటీమీటర్లకు పైగా వర్షం పడడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని.. ఆ పరిస్థితులను తట్టుకునే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కమిషనర్ సూచించారు.

* **శ్రీరాంనగర్ సమస్యకు రెండు రోజుల్లో పరిష్కారం :**

బాగ్లింగంపల్లిలోని శ్రీరాంనగర్లో వరద నీరు పోయేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని హైడ్రా కమిషనర్ సూచించారు. ఇందుకు గాను శ్రీరాంనగర్ నుంచి హుస్సేన్సాగర్ వరద కాలువలో కలిసేలా ప్రత్యేక నాలాను నిర్మించాలన్నారు. నేరుగా హుస్సేన్ సాగర్ వరద కాలువలోకలపకుండా.. కొంతదూరం కొనసాగించి నాలాను కలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెండు రోజుల్లో ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఉన్న నాలాను బంద్ చేసి.. అక్కడ ప్రభుత్వ స్థలాన్ని కొంతమంది కబ్జా చేస్తున్నారని.. ఆ నాలాను పునరుద్ధరిస్తే వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు కమిషనర్కు తెలిపారు. శ్రీరాంనగర్లో వందలాది గృహాలకు దారి లేకుండా పోయిందని నడుం లోతు నీటిలో ఇళ్లకు ఎలా వెళ్లేదని స్థానికులు కమిషనర్ ముందు వాపోయారు. మోటార్లు పెట్టి తోడుతున్నా సమస్య పరిష్కారం కావడంలేదని.. ఇక్కడ ఉన్న ఖాళీ స్థలంలోంచి నాలాను తీసుకెళ్లి హుస్సేన్సాగర్ వరద కాలువలోకలిపాలని కోరారు.



# పోషక్ అబియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 18 (భారత శక్తి): చిన్నారుల పేరెంట్స్ కు , బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు పౌష్టికాహారం విలువ తెలిసేలా పోషక్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం పోతాయిపల్లి గ్రామంలో గల అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న పోషక్ అబియాన్ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రంలో స్టోర్ రూమ్ ను, వంటగదిని, చిన్నారులు తింటున్న ఆహారాన్ని పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఆహారంలో ఉప్పు, నూనె, చక్కెరలు తగ్గించి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శరీరానికి కలిగే లబ్ధిని చిన్నారుల పేరెంట్స్ కు, బాలింతలకు, గర్భిణీలకు, కౌమార బాలికలకు తెలియజేయాలని, ప్రతిరోజు పాలు, గుడ్లు, ఆకుకూరలు తీసుకోవడం వలన కలిగే ఉపయోగాలను వివరించాలని, తల్లిపాలు బిడ్డలకు ఎంత శ్రేష్టమో తెలియజేయాలని సూచించారు. కిచెన్ గార్డెన్ ను పరిశీలించి అంగన్వాడికి అవసరమైన కూరగాయలను, ఆకుకూరలను పండించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి ప్రమీలకు సూచించారు. ఇంకా పెయింటింగ్ వేయని అంగన్వాడి కేంద్రాలలో త్వరగా పెయింటింగ్ వేసేలా పర్యవేక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సురేందర్, సిడిపిఓ, అడిషనల్ సిడిపిఓ, ఎంపీడీవో, తాసిల్దార్ వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 18 (భారత శక్తి): వరద బాధిత రైతులకు లబ్ది కలిగేలా పొలాలలో వేసిన ఇసుక మేటల తొలగింపు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ లింగంపేట మండలం బురిగిద్ద గ్రామంలో ఇటీవల సంభవించిన అధిక వర్షాల సమయంలో వచ్చిన వరదలతో ఇసుక మేట వేసిన రైతు సభావత్ లక్ష్మి వారి పొలంలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఇసుకమేటల తొలగింపు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతుతో మాట్లాడి అధైర్య పడవద్దని మీ పొలంలో ఇసుక మేటల తొలగింపునకు ఈజీఎస్ ద్వారా ఉపాధి హామీ కూలీలకు 1 లక్ష 21 వేల రూపాయల కూలీ డబ్బులను చెల్లించి ఈ పొలంలో ఉన్న 1200 క్యూబిక్ మీటర్ల ఇసుకను పూర్తిస్థాయిలో తొలగిస్తామని తెలిపారు. అధిక వర్షాలతో సంభవించిన వరదల వలన పంట పొలాల్లో వేసిన ఇసుక మేటల వలన నష్టపోయిన బాధిత రైతులకు అత్యధికంగా లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా లింగంపేట మండలంలోని 41 గ్రామాలలో సుమారు 287 ఎకరాలలో ఇసుక మేట వేయడం జరిగిందని వెంటనే ఎంత ఇసుక మేట వేసిందో కొలిచి పూర్తిస్థాయిలో ఇసుకను తొలగించి మళ్లీ పంటలు వేసుకునేలా పొలాలను సిద్ధం చేయాలని, తొలగించిన ఇసుకను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి, ఇతర ప్రభుత్వ నిర్మాణాలకు ఉపయోగించాలని ఎంపీడీవో నరేష్ ను ఆదేశించారు. ఇసుక మేటల తలగింపు కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని డిఆర్డిఓ సురేందర్ కు సూచించారు. మళ్లీ ఇలాంటి భారీ వర్షాలు కురిస్తే పొలాలలో ఇసుక మేటలు వేయకుండా చేపట్టవలసిన పనులను పరిశీలించవలసిందిగా అధికారులకు సూచించారు. పంట నష్టం వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ సిఇ శ్రీనివాస్ తో ఫోన్లో మాట్లాడి అధిక వర్షాలతో తెగిపోయిన ఊరకుంట చెరువు, సోమ్లా నాయక్ చెరువు, కొండెంగల చెరువు, మల్లారం పెద్ద చెరువులతో పాటు జిల్లా వ్యాప్తంగా దెబ్బ తిన్న అన్ని చెరువుల మరమత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలని, ప్రతిరోజు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి, రెవెన్యూ తదితర శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో పౌర సదుపాయాల పెంపుపై ప్రత్యేక దృష్టి

: మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

* బంజారాహిల్స్ డివిజన్ లో రూ.2 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (భారత శక్తి) : గ్రేటర్ హైదరాబాద్ నగరంలో పౌర సదుపాయాల పెంపుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. బంజారాహిల్స్ డివిజన్ లో ఎన్ బీ టీ నగర్, ఎమ్మెల్యే కాలనీ, ఎన్ బీ నగర్, మహేశ్వర్ కాంప్లెక్స్ లో రూ.2 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి గురువారం శంకుస్థాపన చేశారు. రూ.13 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు, రూ.10 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న మురుగునీటి లైన్ పునర్నిర్మాణం , రూ.25 లక్షలతో ఎమ్మెల్యే కాలనీలో చేపట్టనున్న జీహెచ్ఎంసీ పార్క్లో యోగా సెంటర్ షెడ్ నిర్మాణం, రూ.29 లక్షలతో ఎన్ బి నగర్ రోడ్ నంబర్ 12 వద్ద చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు, రూ.42 లక్షలతో మహేశ్వరి టవర్స్, రోడ్ నంబర్ 1 & 12 వద్ద చేపట్టనున్న వాటర్ లైన్ అభివృద్ధి పనులు వీటిలో ఉన్నాయి. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. పౌర సదుపాయాలను మరింత అభివృద్ధి చేస్తూనే నగరంలో త్రాగునీటి సరఫరాలో క్షేత్ర స్థాయి అడ్డంకులు, సీవరేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యోగ పార్క్ కమ్యూనిటీ ప్రజల ఆరోగ్యాని పెంపొందించుకు ఉపకరిస్తుందని మేయర్ తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని నాశనం చేసింది కెసిఆర్ కుటుంబమే

* గ్యాంగ్ స్టర్ నయీం ఆస్తుల లెక్క ఏమైంది?
* మీడియా సమావేశంలో మండిపడ్డ కాంతం



కరీంనగర్, సెప్టెంబర్ 18 (భారత శక్తి): మాజీ సీఎం కెసిఆర్ కూతురు కవిత నాటి ఇరిగేషన్ మాజీ మంత్రి హరీష్ రావు ద్వారా కాళేశ్వరంలో అవినీతి జరిగింది, దోచుకున్నది వాస్తవమేననీ ఒప్పుకుందని, కేసీఆర్, కేటీఆర్ లక్ష కోట్లు కాళేశ్వరం సొమ్ము కాజేశారని కమీషన్ ముందు మాజీ మంత్రి హరీష్ రావు ఒప్పుకున్నారాని, ఆ కుటుంబంపై బయటపెట్టిన విషయాలపై ప్రభుత్వం విచారణ చేస్తుందనీ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం స్పష్టం చేశారు. కేసీఆర్ పాలనలో అన్ని శాఖల్లో అవినీతి, దోపిడీ జరిగిందనీ ఆరోపించారు. హైదరాబాదులో చుట్టూ 30వేల ఎకరాల భూమి, రాష్ట్ర వ్యాప్తంగా 5లక్షల ఎకరాల ప్రభుత్వ భూమి ఆంధ్ర బడా బాబులకు బినామీల పేరుపై రాసిచ్చారనీ చెప్పారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంతం కెసిఆర్ కుటుంబం చేసిన అవినీతి అక్రమాలే తెలంగాణ రాష్ట్రాన్ని నాశనం చేశారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నయీం ను కేసీఆర్ ఎన్కౌంటర్ చేయించిన తరువాత అతని దగ్గర ఉన్న 2 వేల ఎకరాల భూమి ఏమైందనీ, 2 వేల కోట్ల రూపాయలు ఎక్కడికి పోయాయో లెక్క చెప్పలేదనీ విరుచుకుపడ్డారు. వెంటనే విచారణ జరిపించాలని మేము రాష్ట్ర ముఖ్యమంత్రి నీ కోరుతామన్నారు. నయీం ఆస్తులను కేసీఆర్ ఖాజానాలో జమ చేశారనీ, స్వాధీనం చేసుకున్న సొమ్ము జాడ లేకుండా పోయిందనీ, ఆనాడు కేసీఆర్, కేటీఆర్ ఎందుకు ప్రజలకు పత్రికా ముఖంగా చెప్పలేదనీ ప్రశ్నించారు.

కొత్త సచివాలయం నిర్మాణంలో భాగంగా పాత సచివాలయం కూల్చినప్పుడు మీడియాను ఎందుకు అనుమతించలేదనీ దుయ్యబట్టారు. బీహార్, ఉత్తర ప్రదేశ్ ప్రాంతాల నుండి కూలీలను తీసుకు వచ్చి తవ్వకాలు జరిపినప్పుడు నవాబుల కాలంలో సమత బ్లాక్ వెనుక ఉన్న స్వర్గంలో దాచిపెట్టిన వజ్రాలు, బంగారం నాణాలు బయట పడ్డాయనీ, వాటినీ పోలీస్ అధికారి రాధాకిషన్ రావు , డాక్టర్ వెంకన్న సమక్షంలో వాటిని పకడ్బందీగా అసెంబ్లీ దగ్గర్లో సిసిఎస్ లోనీ ఒక రూమ్ నెంబర్ లో ఆ నాణేలను పరీక్ష చేయించారనీ ప్రభుత్వ ఖజానాకు కాకుండా కెసిఆర్ ఫాం హౌస్ తో పాటు ఇతర రాష్ట్రాలకు తరలించారనీ ఆరోపించారు. ఈ తవ్వకాలు జరిపిన వారిని సాక్షాలు లేకుండా చేసి వాటిని దాచిపెట్టారన్న సంగతి కేటీఆర్ కు తెలుసన్నది వాస్తవం అన్నారు. ఈ బంగారం పంపకం కుటుంబంలో తేడా రావడంతోనే కవిత బయటికి వచ్చి వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చారని చెప్పారు. ఉత్తర ప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు ఎన్నికల ఖర్చులకోసం కెసిఆర్ పంపిన సొమ్ము తెలంగాణ ప్రజలది కాదా? ఆ హక్కు కెసిఆర్ కు ఎవరు ఇచ్చారని ప్రశ్నించారు. త్వరలోనే కేసీఆర్ కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రజలు తరిమేస్తారనీ జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో నాయకులు ఎర్ర శ్రీనివాస్, క్యాదాషి ప్రభాకర్, సముద్రాల అజయ్, గజ్జెల ఆనందరావు, నీరుకుళ్ళ అనిల్, గడ్డం నాగరాజు, గుంటుకు రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు

# మేదరి కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఉమ్మడి వరంగల్ బ్యూరో,సెప్టెంబర్ 18 (భారత శక్తి): మేధరి కులస్థులను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ముఖ్యఅతిధిగా పాల్గొని నాన్నపనేని నరేందర్ మాట్లాడు తూ కుల వృత్తుల పై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. అనంతరం ప్రపంచ వెదురు దినోత్సవ సందర్భంగా వరంగల్ లో రుద్రమదేవి సర్కిల్ ప్రాంతంలో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేయగా వరంగల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన మేదరి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ కులవృత్తి అయిన వెదురు తో జీవనోపాధి పొందిన కుటుంబాలు నేడు కనుమరుగయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది అన్నారు. దేశం దినదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో వెదురు తో తయారుచేసిన వస్తువుల వాడకం తగ్గిపోయి ప్లాస్టిక్ వాడకం పెరిగిపోయిందని తద్వారా కులవృత్తిపై ఆధారపడ్డ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో పూట గడవక దిక్కుతోచని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం మాయంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వెదురుతూ తయారుచేసిన వస్తువులనే వాడే విధంగా మార్గదర్శకాలను రూపొందించాలని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో మేదరి కులస్తులందరూ తమ హక్కుల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసినప్పటికీ అంతరించిపోతున్న మేదరి కులస్తుల సమస్యను పట్టించుకోలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వములోనైనా మేదరి కులస్తులందరినీ ఆదుకుని తమ జీవనోపాధి అయిన వెదురును ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేయాలని, సంఘం సమావేశాలు నిర్వహించుకోవడానికి శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. పావలా వడ్డీ రుణాలు మంజూరు చేసి చేతి వృత్తులు కొనసాగిస్తున్న కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి పరచాలని తమ డిమాండ్లలో వ్యక్తపరిచారు. ఈ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు బహిరంగ సమావేశానికి హాజరు కావాలని ఈ సందర్భంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడు ప్రతాపగిరి గోవర్ధన్ కోరారు.

# జీఎస్టీ 2.0... ప్రజలకు ఇది పండుగ బోనస్: సీఎం చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 18 (భారత శక్తి) :** వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన సంస్కరణలను స్వాగతిస్తూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ గురువారం కీలక తీర్మానం చేసింది. 'జీఎస్టీ 2.0' సంస్కరణలకు మద్దతుగా తీర్మానం చేసిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఈ తీర్మానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ఈ సంస్కరణలు దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక 'గేమ్ ఛేంజర్'గా నిలుస్తాయని అభివర్ణించారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ప్రజలకు దసరా, దీపావళి పండుగలను ముందుగానే తీసుకువచ్చిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... గతంలో దేశంలో పన్నుల వ్యవస్థ అత్యంత సంక్లిష్టంగా ఉండేదని గుర్తుచేశారు. సీఎస్టీ, వ్యాట్ వంటి 17 రకాల పన్నులు, 13 రకాల సెస్సులు, సర్ ఛార్జీలతో ప్రజలు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని అన్నారు. 'ఒక దేశం ఒకే పన్ను' అనే నినాదంతో ప్రధాని మోదీ తెచ్చిన జీఎస్టీ, ఇప్పుడు రెండు శ్లాబులతో మరింత సరళతరంగా మారిందని ప్రశంసించారు. ప్రభుత్వానికి ఆదాయం పెరిగితేనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చేయగలమని, సంపద సృష్టించని వారికి సంక్షేమం చేసే అధికారం లేదని స్పష్టం చేశారు. నూతన సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాలను ముఖ్యమంత్రి సభకు వివరంగా తెలిపారు. దాదాపు 99 శాతం వస్తువులు 5 శాతం పన్ను పరిధిలోకి రావడం వల్ల పేద, మధ్యతరగతి వర్గాలపై భారం గణనీయంగా తగ్గుతుందని అన్నారు. సబ్బులు, టూత్‌పేస్టులు, షాంపూలు, నెయ్యి వంటి నిత్యావసరాలు చౌకగా లభిస్తాయని చెప్పారు. అదేవిధంగా ఏసీలు, ఫ్రిజ్‌ల వంటి ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు కూడా తగ్గుముఖం పడతాయని తెలిపారు. నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్, స్టీల్ వంటి వస్తువులు 5 శాతం శ్లాబులోకి రావడం వల్ల ఇళ్ల నిర్మాణం పుంజుకుంటుందని, సామాన్యుడి సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవిత, ఆరోగ్య బీమా పాలసీలపై జీఎస్టీని సున్నా శాతానికి తగ్గించడం చారిత్రాత్మకమని చంద్రబాబు అన్నారు. దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా ఏపీకి ఏటా రూ.750 కోట్ల వరకు ఆదా అవుతుందని వివరించారు. వ్యవసాయ రంగంలో ఉపయోగించే అగ్రిటెక్ యంత్రాలపై పన్ను తగ్గించడం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ సంస్కరణల ఫలితంగా దేశంలో పన్ను చెల్లింపుదారుల సంఖ్య 1.51 కోట్లకు, జీఎస్టీ వసూళ్లు రూ.22 లక్షల కోట్లకు పెరిగాయని గుర్తుచేశారు. ఈ ప్రయోజనాలు రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ, చిట్టచివరి వ్యక్తికీ చేరేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, దీనిపై రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## విధుల్లో కంట్రోలర్ గాఢ నిద్ర..
## గాల్లోనే 18 నిమిషాలు చక్కర్లు కొట్టిన విమానం!

**పారిస్, సెప్టెంబర్ 18 :** పారిస్‌లోని ఓర్లీ విమానాశ్రయం నుంచి కార్సికాలోని అజాక్సియోకు బయలుదేరిన ఎయిర్ కార్సికా విమానానికి ఒక విచిత్రమైన అనుభవం ఎదురైంది. విమానం ల్యాండ్ కావాల్సిన సమయానికి... అజాక్సియో విమానాశ్రయంలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ విధుల్లో ఉండగానే నిద్రపోయారు. దీనితో పైలట్‌కు ల్యాండింగ్‌కు సంబంధించిన సూచనలు అందలేదు. రన్‌వేపై లైట్లు వెలగకపోవడంతో అనుమానం వచ్చిన పైలట్, విమానాన్ని దించకుండా గాల్లోనే తిప్పడం మొదలుపెట్టారు. దాదాపు 18 నిమిషాల పాటు విమానం మధ్యధరా సముద్రంపైనే చక్కర్లు కొడుతూ ఉంది. మరోవైపు, విమానాశ్రయంలోని అగ్నిమాపక సిబ్బంది కంట్రోల్ టవర్‌ను సంప్రదించడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. వారికి ఎటువంటి స్పందన రాకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. చివరకు విమానాశ్రయ సిబ్బంది, పోలీసులు కలిసి టవర్‌పైకి వెళ్లి నిద్రిస్తున్న కంట్రోలర్‌ను మేల్కొలిపారు. ఆ తరువాత ఆయన రన్‌వే లైట్లను వెలిగించి విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేయించారు. ఈ ఘటనపై ఫ్రాన్స్ సివిల్ ఏవియేషన్ అథారిటీ స్పందిస్తూ, విమానం రావాలసిన సమయం కంటే గంట ఆలస్యమైందని, ఆ సమయంలో టవర్‌లో ఆ ఉద్యోగి ఒక్కరే విధుల్లో ఉన్నారని, ఈ క్రమంలోనే ఆయన నిద్రలోకి జారుకున్నారని వివరించింది. విమానాన్ని బాస్టియా నగరానికి మళ్లించాలని భావిస్తున్న సమయంలో సమస్య పరిష్కారం కావడంతో అధికారులు, ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

## బతుకమ్మ, దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు..

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (భారత శక్తి) :** బతుకమ్మ, దసరా పండగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసింది. పండగ కోసం సొంతూళ్లకు వెళ్లేవారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,754 ప్రత్యేక బస్సులను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసులు సెప్టెంబర్ 20 నుంచి అక్టోబర్ 2 వరకు అందుబాటులో ఉంటాయని తెలిపింది. ఈ నెల 30న సద్దుల బతుకమ్మ, అక్టోబర్ 2న దసరా పండగ ఉండటంతో సెప్టెంబర్ 27 నుంచే ప్రయాణికుల రద్దీ అధికంగా ఉంటుందని ఆర్టీసీ అంచనా వేస్తోంది. దీనికి అనుగుణంగా బస్సులను సిద్ధం చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్‌తో పాటు కేపీహెచ్‌బీ, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఆరాంఘర్ వంటి రద్దీ ప్రాంతాల నుంచి ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నారు. తెలంగాణలోని అన్ని జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రలకు కూడా ఈ సర్వీసులు అందుబాటులో ఉంటాయి. ప్రయాణికుల సౌకర్యార్థం 377 ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్ సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. "గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 617 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశాం. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో షామియానాలు, తాగునీరు, కుర్చీలు వంటి సౌకర్యాలతో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నాం. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచేందుకు పర్యవేక్షక అధికారులను నియమించాం" అని ఆయన వివరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, తిరుగు ప్రయాణంలో ఖాళీగా వచ్చే ప్రత్యేక బస్సులకు అయ్యే డీజిల్ ఖర్చుల మేరకు మాత్రమే ఛార్జీలను సవరిస్తున్నట్లు సజ్జనర్ స్పష్టం చేశారు. ఈ సవరించిన ఛార్జీలు సెప్టెంబర్ 20, 27 నుంచి 30 వరకు, అలాగే అక్టోబర్ 1, 5, 6 తేదీల్లో నడిచే స్పెషల్ బస్సులకు మాత్రమే వర్తిస్తాయని, రెగ్యులర్ సర్వీసుల ఛార్జీలలో ఎలాంటి మార్పు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. ప్రయాణికులు భద్రత లేని ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించవద్దని, ఆర్టీసీ బస్సుల్లో సురక్షితంగా ప్రయాణించాలని ఆయన సూచించారు. ముందస్తు రిజర్వేషన్ల కోసం అధికారిక వెబ్‌సైట్ https://tgsrtcbus.in ను సందర్శించాలని, ఇతర వివరాల కోసం 04069440000, 040 23450033 నంబర్లలో సంప్రదించాలని ఆర్టీసీ యాజమాన్యం కోరింది.

## రేవంత్ రెడ్డితో
## బ్రిటన్ హైకమిషనర్ భేటీ..

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (భారత శక్తి) :** తెలంగాణ విద్యార్థులకు ఉన్నత విద్యను మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక ముఖ్యమైన ముందడుగు వేసింది. యూకే ప్రభుత్వం అందించే 'చెవెనింగ్ స్కాలర్‌షిప్స్'ను రాష్ట్రంలోని ప్రతిభావంతులైన విద్యార్థులకు అందజేయడానికి బ్రిటన్ అంగీకరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జరిగిన సమావేశంలో భారత బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ ఈ హామీ ఇచ్చారు. గురువారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. కో ఫండింగ్ ప్రాతిపదికన ఈ స్కాలర్‌షిప్స్‌లను అందించడానికి ఆమె సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో విద్య, అభివృద్ధి, పెట్టుబడులకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ప్రభుత్వం తీసుకురానున్న నూతన విద్యా విధానం ముసాయిదాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రిటీష్ హైకమిషనర్‌కు వివరించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రొఫెసర్ల నైపుణ్యాలను మెరుగుపరిచడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. దీనికి లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించారు. అనంతరం, రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్టులో బ్రిటీష్ కంపెనీలు భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. దీంతోపాటు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ (జీసీసీ), ఫార్మా, నాలెడ్జ్, అకాడమీ వంటి కీలక రంగాల్లో పెట్టుబడులు పెట్టేదానికి ముందుకు రావాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రతిపాదనలన్నింటికి బ్రిటీష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ సమావేశంతో తెలంగాణ బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని భావిస్తున్నారు.

## తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు భారీ భద్రతా ఏర్పాట్లు

**తిరుమల, సెప్టెంబర్ 18 (భారత శక్తి):** తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు తిరుపతి జిల్లా యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు వెల్లడించారు. సెప్టెంబరు 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరగనున్న ఈ ఉత్సవాల నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలను ఆయన మీడియా సమావేశంలో వివరించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈసారి బ్రహ్మోత్సవాల కోసం తిరుమల, తిరుపతిలో కలిపి మొత్తం 4,000 మంది పోలీసు సిబ్బందిని మోహరిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. వీరిలో 3,000 మంది తిరుమల కొండపై విధుల్లో ఉండగా, మరో 1,000 మంది తిరుపతి నగరంలో భద్రతను పర్యవేక్షిస్తారని చెప్పారు. పోలీసులతో పాటు టీటీడీకి చెందిన 1,500 మంది విజిలెన్స్ సిబ్బంది కూడా నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తారని టీటీడీ ముఖ్య భద్రతా అధికారి మురళీకృష్ణ తెలిపారు. కేవలం సిబ్బందిని మాత్రమే కాకుండా, ఆధునిక టెక్నాలజీని కూడా భద్రత కోసం వినియోగిస్తున్నామని, తిరుమల, తిరుపతి వ్యాప్తంగా వ్యూహాత్మక ప్రాంతాల్లో మొత్తం 4,000 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తామని వివరించారు. బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన గరుడ సేవ రోజున భక్తుల రద్దీ అసాధారణంగా ఉంటుందని, ఆ రోజు భద్రతా కారణాల దృష్ట్యా తిరుమల ఘాట్ రోడ్లపై ద్విచక్ర వాహనాల రాకపోకలను పూర్తిగా నిషేధిస్తున్నట్లు ఎస్పీ ప్రకటించారు. భక్తులు వ్యక్తిగత వాహనాలకు బదులుగా ఆర్టీసీ బస్సులను ఆశ్రయించడం శ్రేయస్కరమని సూచించారు. దూర ప్రాంతాల నుంచి వాహనాల్లో వచ్చేవారి సౌకర్యార్థం తిరుపతి నగరంలో ఐదు ప్రధాన ప్రాంతాల్లో విశాలమైన పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఆక్టోపస్, ఎన్‌డీఆర్ఎఫ్ వంటి ప్రత్యేక బృందాలను కూడా అందుబాటులో ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. దర్శనం కోసం క్యూలైన్లలో వేచి ఉండే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు, తాగునీరు వంటి సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. భక్తులు కూడా పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## నేపాల్ నూతన ప్రధానికి మోదీ ఫోన్

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. ఈ సంభాషణ ఎంతో ఆత్మీయంగా, భరోసా ఇచ్చేదిగా జరిగిందని ప్రధాని మోదీ తెలిపారు. ఇటీవల నేపాల్‌లో జరిగిన నిరసనలు, సంభవించిన ప్రాణనష్టం పట్ల ప్రధాని మోదీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో నేపాల్‌కు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. నేపాల్‌లో శాంతి, స్థిరత్వాన్ని పునరుద్ధరించేందుకు సుశీల కర్కి చేస్తున్న ప్రయత్నాలకు భారత్ పూర్తి అండదండలు అందిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సంభాషణ వివరాలను ప్రధాని మోదీ స్వయంగా 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. "నేపాల్ తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని సుశీల కర్కితో ఆత్మీయంగా మాట్లాడాను. ఇటీవల జరిగిన ప్రాణనష్టంపై నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశాను. శాంతి, స్థిరత్వాన్ని నెలకొల్పే ఆమె ప్రయత్నాలకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మరోసారి హామీ ఇచ్చాను" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అదేవిధంగా, శుక్రవారం జరగనున్న నేపాల్ జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సుశీల కర్కికి, నేపాల్ ప్రజలకు ప్రధాని మోదీ ముందుగానే శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదే

* జిహెచ్‌ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్
* ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేస్తున్న స్వీప్ కార్యకలాపాలు
* ఓటరుగా నమోదు, ఓటింగ్ శాతం పెంచేలా జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం




హైదరాబాద్, సెప్టెంబర్ 18,:భారత శక్తి : ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదేనని జిహెచ్‌ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్ అన్నారు. జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల త్వరలో జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మార్గదర్శనంలో జూబ్లీ హిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో స్వీప్ కార్యకలాపాలు ఊపందుకున్నాయి. యువతను ఓటరుగా నమోదు చేయించడంతో పాటు ఓటింగ్ శాతాన్ని మరింత పెంచేలా స్వీప్ కార్యక్రమాలను విస్తృతం చేశారు. ఈ క్రమంలో గురువారం ఎర్రగడ్డలోని డాన్ బాస్కో డిగ్రీ కళాశాలలో స్వీప్ అవగాహన కార్యక్రమంలో డా. వివేకానంద్ మాట్లాడారు. ఎన్నికలలో ప్రజల చురుకైన భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం బలపడుతుందని చెప్పారు. నియోజకవర్గంలో జులై 1, 2025 నాటికి 18 ఏండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో ఎన్నికల్లో పాల్గొంటే రాజకీయ వ్యవస్థలో స్వచ్ఛత, పారదర్శకత పెరుగుతుందనీ జిహెచ్‌ఎంసి వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్, స్వీప్ సహాయ నోడల్ అధికారి డా. వివేకానంద్ చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాజశేఖర్, సి.ఓ వెంకటయ్య, శోభారాణి, రిసోర్స్ పర్సన్‌లు రామలక్ష్మి, మహమ్మద్ గౌస్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు. కాలేజీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విలాస విహారానికి రూ.7 కోట్లు

**మియామీ, సెప్టెంబర్ 18** : ప్రపంచంలో విలాసవంతమైన క్రూజ్‌లను నడిపే సంస్థ 'రీజెంట్ సెవెన్ సీస్'. ఇది తాజాగా తన అత్యంత ఖరీదైన క్రూజ్‌లో ప్రయాణానికి సంబంధించిన వివరాలను విడుదల చేసింది. 2027లో ప్రారంభమయ్యే ఈ "వరల్డ్ ఆఫ్ స్ప్లెండర్" క్రూజ్.. ఆరు ఖండాల్లోని 40 దేశాలు, 71 పోర్టుల మీదుగా మొత్తం 140 రోజులు కొనసాగుతుంది. ఈ క్రూజ్‌లో ప్రారంభ టికెట్ ధరే రూ.80లక్షలు. ఇక రీజెంట్ సూట్ (అత్యంత విలాసవంతమైన సూట్) ధరను రూ.7.3 కోట్లుగా ప్రకటించారు. 4,000 చదరపు అడుగులు ఉన్న ఈ సూట్‌లో దిగిన వారికి ప్రతి పోర్టులో పర్యటించడానికి ఓ ప్రైవేటు కారు, డ్రైవరును ఏర్పాటుచేస్తారు. అమెరికాలోని మియామీలో మొదలై, తిరిగి న్యూయార్క్‌లో ముగుస్తుంది. లాస్ ఏంజెలిస్, సిడ్నీ, సింగపూర్, మలీబు, ముంబయి నగరాల్లో రాత్రి బస కల్పిస్తారు. ఇందులో 744 మంది పర్యాటకులు ప్రయాణిస్తారు. 548 మంది సిబ్బంది ఉంటారు.

## మాస్టర్ జీ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు

ఉమ్మడి వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 18 (భారత శక్తి) మాస్టర్ జీ డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నామని కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సాహిత్య అన్నారు. గురువారం హనుమకొండ, హంటర్ రోడ్డు లో గల కళాశాలలో జరిగిన ఈ వేడుకలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ కళాశాల చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి అచ్యుత్ రాజ్ ఆదేశాల మేరకు ఈ బతుకమ్మ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, హిందూ సాంప్రదాయం ప్రకారంగా ఈ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇట్టి వేడుకలు మన తెలంగాణలో జరుగుచున్నవి చూసి విదేశాలలో కూడా ఈ బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పోలారం అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# హరితహారం కాదది.. అవినీతి ప్రసహసనం..

- ఎన్నెన్నో అవకతవకలు.. అంతులేని అవినీతి..
- రాష్ట్రాన్ని పచ్చదనం వైపు తీసుకెళ్లాలన్నది లక్ష్యం..
- కొంతమంది జేబులు నింపడానికి మాత్రమే అన్నది నిజం..
- సెలెబ్రెటీలను, వెండితెర నటీనటులను ముందుంచి ఆడిన నాటకం..
- నాటని మొక్కలను చూపించి బిల్లులు స్వాహా చేసిన వైనం..
- ప్రకృతితో వికృత క్రీడలు ఆడిన సోకాల్డ్ నాయకులు..
- గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల దోపిడి..
- ఇప్పటి ప్రభుత్వం విచారణ జరపడానికి ఎందుకు శంకిస్తోంది..?
- ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన అవినీతిపరులను ఎందుకు ఉపేక్షిస్తున్నారు..?
- జరిగిన దోపిడీని వెలికితీసే పనిలో నిమగ్నమైన " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..



(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (భారత శక్తి) :** తెలంగాణ హరితహారంలో జరిగిన అవకతవకలు, అవినీతి వ్యవహారాలూ చూస్తుంటే మతిపోక తప్పదు.. గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీ.ఆర్.ఎస్. చేపట్టిన హరితహారం పథకం ముఖ్యమైన లక్ష్యం రాష్ట్రాన్ని పచ్చదనం వైపు తీసుకెళ్లడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం. చాలా అద్భుతమైన ఆలోచన అయితే ఈ మహత్తర కార్యక్రమంలో కూడా అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.ఇందులో కొన్ని ముఖ్యమైన అవకతవకలు చూస్తే ముక్కు మీద వేలేసుకోవాల్సిందే.. హరితహారం పథకంలో భాగంగా పలుచోట్ల నాటిన మొక్కల సంఖ్యలో భారీ తేడాలు ఉన్నాయి.. వాస్తవంగా నాటిన మొక్కల సంఖ్య కంటే పత్రికల్లో, రికార్డుల్లో లక్షల సంఖ్యలో అధికంగా చూపించడం జరిగింది.. ఇది వాస్తవం.. 80శాతం కవరేజీ ఉందని చెప్పుకున్నారు.. కానీ వాస్తవానికి 30 నుంచి 40 శాతం మాత్రమే మొక్కలు నాటినట్లు సమాచారం ఉంది..



ఇక మొక్కల కొనుగోలు, సరఫరా లెక్కల్లో అవినీతితో కూడిన లోపాలు ఎన్నెన్నో ఉన్నాయి.. మొక్కల కొనుగోలు, రవాణా, నర్సరీ ఖర్చుల్లో లక్షల రూపాయలు అధిక బిల్లులు చూపించడం జరిగింది.. మరీ దారుణం ఏమిటంటే నర్సరీల నుంచి తక్కువ నాణ్యత గల మొక్కలను అధిక ధరలకు కొనుగోలు చేసినట్లు వాస్తవ పరిస్థితులు కనిపిస్తున్నాయి.. రికార్డులు కూడా తారుమారు చేసినట్లు తెలుస్తోంది..

ఏదైతే ఒక మంచి లక్ష్యంతో మొదలు పెట్టారో కార్యాచరణలో మాత్రం నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపించింది.. అందులో ముఖ్యంగా మొక్కల సంరక్షణ అన్నది లేనేలేదు.. ఇక మొక్కుబడిగా నాటిన మొక్కలకు నీరు, సంరక్షణ లేకపోవడం వల్ల ఎక్కువ శాతం చనిపోవడం జరిగింది.. కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించాక, వారి డబ్బులు వారికి రాగానే మొక్కలను పర్యవేక్షించడం వదిలేశారు..

ఈ క్రమంలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం పాలయ్యాయి.. ఇక పంచాయతీలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ విభాగాలకు కేటాయించిన నిధులు సరైన విధంగా వినియోగం కాకపోవడం ఒక దుర్మార్గమైన చర్య.. నకిలీ బిల్లులు, నకిలీ రశీదులు సృష్టించి వాటిని చూపించి కోట్లలో నిధులు మింగేశారు..

దీని ఫలితంగా పథకం ప్రారంభ ఉద్దేశం మేరకు పచ్చదనం పెరగకపోవడం జరిగింది.. ఈ హరితహారం ప్రాజెక్టుపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిపోయింది.. పర్యావరణాన్ని రక్షించాలనే లక్ష్యం నిర్వీర్యమైపోయింది.. హరితహారం పథకం మంచి లక్ష్యం కోసం రూపొందించబడినా, సరైన పర్యవేక్షణ లేకపోవడం, అవినీతి కారణంగా దీని ప్రభావం తగ్గిపోయింది. నిజంగా రాష్ట్రం పచ్చగా మారాలంటే, అవకతవకలు అరికట్టి, పారదర్శకత, జవాబుదారీతనం పెంచడం తప్పనిసరి.

రాష్ట్రాన్ని పచ్చదనంతో నింపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన హరితహారం పథకం గొప్ప లక్ష్యాలను చేరుకోవాల్సింది పోయి, అవినీతి నాయకుల జేబులు నింపడానికి పనికివచ్చింది అని వాపోతున్నారు మేధావులు.. ఈ మహత్తర కార్యక్రమంలో అవకతవకలు, అవినీతి పెద్దగా చోటుచేసుకున్నాయని వారు నెత్తి నోరు కొట్టుకుని మొత్తుకున్నా ఎవరూ పట్టించుకోకపోవడం దురదృష్టం.. ప్రభుత్వం రికార్డుల్లో లక్షలాది మొక్కలు నాటినట్లు చూపుతున్నప్పటికీ, భూస్థాయిలో పరిశీలిస్తే అవి కనిపించడం లేదు. ఈ వ్యవహారంపై ప్రస్తుత ప్రభుత్వం తగిన విచారణ జరిపించి.. అవినీతికి పాల్పడినవారు ఎవరైనా, ఎంతటివారైనా, ఖచ్చితంగా శిక్షించాలని, కాజేసిన ప్రజాధనాన్ని వెంటనే కక్కించాలని, లేని పక్షంలో హరితహారం పథకం అవినీతిపై పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..

ప్రకృతిని కూడా అవినీతి సంపాదన కోసం వాడుకున్న సోకాల్డ్ లీడర్స్ భారతం పట్టాలి.. ప్రకృతిని పరిరక్షించాలి.. హరిత తెలంగాణ దిశగా అడుగులు పడాలి.. ప్రజా ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ విషయంలో కలుగజేసుకుని వాస్తవాలను వెలికితీసి ప్రజలముందు ఉంచాలని డిమాండ్ చేస్తున్నాం..



# పార్కులను కాపాడిన హైడ్రా

- **రూ. 16 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా**
- **1600 గజాల పార్కు స్థలానికి కబ్జాల నుంచి విముక్తి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 (భారత శక్తి):** భారత శక్తి : పార్కులు, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను హైడ్రా బుధవారం కాపాడింది. దాదాపు 1600 గజాల వరకూ ఉన్న ఈ భూమి విలువ రూ. 16 కోట్లకు పైగా ఉంటుందని అంచనా.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాలానగర్ మండలం, మూసాపేట సర్కిల్ పరిధిలోని సనత్‌నగర్ కోపరేటివ్ సొసైటీకి చెందిన లే ఔట్లో వెయ్యి గజాల పార్కు స్థలాన్ని కాపాడింది. 1967లో 172 ప్లాట్లతో ఈ లే ఔట్‌ను వేశారు. ఇందులో 1200 గజాల స్థలాన్ని పార్కులకోసం కేటాయించారు. ఈ పార్కు ఆక్రమణలకు గురౌతున్నట్టు మోతినగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వాళ్లు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు జీహెచ్ ఎంసీ, డీటీసీపీ, రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా.. పార్కు స్థలంగా గుర్తించి వెంటనే ఆక్రమణలను తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది.





- **మదీనాగూడలో 600ల గజాల స్థలం**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని మదీనగూడ విలేజ్‌లో పార్కుతో పాటు ప్రజావసరాలకు ఉద్దుశించిన 600ల గజాల స్థలాన్ని హైడ్రా కాపాడింది. శ్రీ అభయాంజనేయ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు మేరకు రెవెన్యూ, జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో హైడ్రా పరిశీలించింది. పార్కుతో పాటు ప్రజావసరాలకు దాదాపు 600ల గజాల స్థలాన్ని కేటాయించగా.. అందులో గోశాల పేరుతో కొంత భాగం, పిండి గిర్నీ కోసం మరి కాస్త కబ్జా చేశారు. గోశాలలో ఉన్న ఆవులను ఇస్కాన్ టెంపుల్ వారికి అప్పగించి అక్కడి ఆక్రమణలను హైడ్రా తొలగించింది.




## చిత్తశుద్ధి ఉంటే నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్, సెప్టెంబర్ 18 (భారత శక్తి): తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ సోదరుల ఆకాంక్ష రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాల కల్పన,ప్రభుత్వ జాబ్ క్యాలెండర్,గ్రూప్1 లో జరిగిన అవకతవకల ప్రభుత్వ వైఫల్యం కారణంగా గత సంవత్సరం కాలంగా నష్టపోతున్న విద్యార్థి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన అశోక్ ని పోలీసులు వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కు తరలించారు..ఈ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గురువారం వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ కి వెళ్లి అశోక్ ను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి డాక్టర్లని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,



ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థి నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మధుయాష్కీ గౌడ్ గారికి మంత్రులు, పలువురి ప్రముఖుల పరామర్శ

**ఎల్బీనగర్, సెప్టెంబర్ 18 (భారత శక్తి) :** భారత శక్తి.. స్వల్ప అస్వస్థతతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ని ఈరోజు బంజారా హిల్స్ లోని వారి నివాసంలో పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి , శాసన సభ చీఫ్ విప్ బీర్ల ఐలయ్య గారు, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి , మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గారు, మైనంపల్లి హనుమంత్ రావు గారు, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, మైనంపల్లి రోహిత్, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారు, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శరద గారు, వైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత గారు, కల్లు గీత పారిశ్రామిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తదితర ప్రముఖులు పరామర్శించారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.